ఆంధ్ర సచిత్ర వారపత్రిక

21-7-1989
విడిప్రతి వెల రు. 4-00

సంపుటము 81 స్థాపితం 1908 బొంబాయి 1914 మద్రాసు సంచిక 48

వ్యవస్థాపకులు దేశోద్ధారక కాశీనాధుని నాగేశ్వరరావుపంతులుగారు

(1938-1972 సంపాదకులు) శివలెంక శంభుప్రసాద్

ఆంధ్రపత్రిక ప్రెస్, గాంధీనగరం, విజయవాడ 3, ఫోన్‌లు 75667, 61247, 61248, 75569

పత్రికల మీద ప్రభుత్వ కక్ష

నేడు సామాన్య ప్రజలకి అందుబాటులో వుండి ఎంతో విజ్ఞానం, వినోదాల్ని ప్రపంచ జ్ఞానాన్ని పెంచుతున్నవి పత్రికలు మనదేశంలో అక్షరాస్యుల సంఖ్య చాలా తక్కువ వారిలో పత్రికలు కొని చదివేవారి సంఖ్య మరీ తక్కువ చదివి పడేసేదానికి కొనడం ఎందుకని, పక్కింటి వాళ్ళవో, ఎదురింటివాళ్ళవో తీసుకుంటే చాలదూ? అనుకునేవారి సంఖ్యే ఎక్కువ వుండటం దురదృష్టం ఆ కొని చదివే తక్కువ పాఠకులపై మళ్ళీ భారం ఈ రోజు పత్రికలు కొనాలంటే భయం, మానేయాలంటే బెంగ ధర పెంచవలసి వచ్చింది సహకరించమని మీరు పాఠకుల్ని

వీక్లీ పోస్ట్

బహుమతి పొందిన లేఖ

కోరనవసరంలేదు ఎడిటర్‌జీ! మీరు మాత్రం ఏం చేస్తారు? రేడియో, దూరదర్శన్‌లలా తమకి భజన చేయటం లేదనే కక్షతో మన (వి)నాయకులు 'న్యూస్‌ప్రింట్' కాగితం ధర విపరీతంగా పెంచేసి సామాన్య ప్రజలకి అందుబాటులో లేకుండా చెయ్యాలని కుట్ర పన్నారు వాళ్ల కుట్రలను అర్థం చేసుకోలేని వెర్రివాళ్లు కాదు పాఠకులు నిష్పక్షపాతంగా వార్తలందించే పత్రికలను ఎప్పటికీ దూరం చేసుకోము చేసుకోలేము మీ కొప్పటికీ మీ అభిమాన పాఠకుల సహకారం వుండి తీరుతుంది

మోటమర్రి కళ్యాణి (బెండమూర్లంక)


వజ్ర సంకల్పం

పేరునుబట్టే తెలుస్తోంది ఈ 'వజ్ర సంకల్పం' సీరియల్ విలువైన వజ్ర పరిజ్ఞానాన్ని అందించగలిగే విశిష్ట రచన అని' శాతవాహనగారు ఇదివరకే సాహిత్యాభిమానులమైన మాకు సుపరిచితులు

శ్రీధరాచార్య జోషి (అయిజ)

(74 వ పేజీ చూడండి)

పదండి లోపలికి!



ముఖచిత్రం:
తెర వెనుక మేనక
ఇలా వుంటుంది
మీనాక్షి శేషాద్రి
(ఫొటో . జగ్ మోహన్)

పై వారం :
సెక్స్ సమస్యలుప్రత్యేక వ్యాసం

ఈ వారం ప్రత్యేకం:-

కథలు:-

సీరియల్ నవలలు:-

వ్యాసాలు, శీర్షికలు:-

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్

ఆంధ్ర సచిత్ర వార పత్రిక

ఎడిటోరియల్ అడ్వయిజర్· శివలెంక రాధాకృష్ణ   ఎడిటర్: వీరాజీ

విజయవాడ

ముద్రాపకుడు, ప్రచురణకర్త : శివలెంక నాగేశ్వరరావు


శ్రీ శుక్లనామ సం.
ఆషాఢ బ.తదియ

ధర్మాసనం ముందు "విశ్వామిత్ర"

నాటి భారత రాజ్యాంగ నిర్మాతలకి నలభై అయిదు సంవత్సరాల తరువాత నేడు రకరకాల "ధర్మ సంకట స్థితి" ఉత్పన్నమవుతుంది అని వూహించటం కష్టం కేంద్రంలో ఒక పార్టీ, రాష్ట్రంలో లేదా రాష్ట్రాలలో మరొక పార్టీ పరిపాలనకు వస్తాయన్న అంచనాయే వారు కట్టలేకపోయారు - అయితే యిప్పటికి అయిదు డజన్ల సార్లకు మించి సవరింపబడ్డ మన రాజ్యాంగ పవిత్ర గ్రంథంలో సవరణల ద్వారా మార్పులు చేర్పులకి అవకాశం ఎలాగూ వుండనే వుంది అనుకోండి అది వేరే సంగతి! కొంతకాలంక్రితం రాష్ట్ర శాసన సభ కొందరికి జైలు శిక్ష విధించి పంపింది. కాని సుప్రీంకోర్టు దాన్ని ఒక్క కలం పోటుతో త్రోసేసి వారిని విడుదల చేయించింది అది ఒక రాజ్యాంగ సంక్షోభం - ఒక ధర్మ సంకట స్థితి అని రాష్ట్ర శాసన సభాపతులు చాలా ఆందోళన వెలిబుచ్చారు అంతకన్నా క్లిష్టమైన, చిత్రమైన రాజ్యాంగ ధర్మ మీమాంస యిప్పుడు హైకోర్టు 'ఫుల్ బెంచ్' ముందు ఆగస్టు 7వ తేదీనాడు విచారణకు రానున్నది. ఇది 'విశ్వామిత్ర సృష్టి' ఒక ముఖ్యమంత్రికి తగునా? తగదా? అన్నది అలనాటి పురాణ పురుషుడు విశ్వామిత్రుడు సృష్టికి ప్రతి సృష్టి చేశాడంటారు ఇప్పుడు కూడా అటువంటి ప్రయత్నాలు సాగగలవనటంలో "సగటు మనిషి"కి సందేహం లేదు కాని రాజ్యాంగం - న్యాయశాస్త్రం - ప్రవర్తనా నియమావళివంటి అనేకానేక ఆదేశిక సూత్రాలకు లోబడి ప్రజా ప్రతినిధులు పరిపాలనని కొనసాగించవలసిన దేశం కదా యిది! అయితే "దురుద్దేశం" అని కాని "సదుద్దేశం" అనికాని మేం యిక్కడ చెప్పబోము గాని ఒక రాజకీయ ఉద్దేశంతో నే యిప్పుడు శ్రీ ఎన్. టి. ఆర్. ఈ విశ్వామిత్ర చిత్రం తియ్యడం - దానిమీద ప్రత్యర్థులు కేసులు వేయడం వగైరా జరుగుతున్నాయి అని వేరేచెప్పక్కరలేదు అయితే యిది ఒకందుకు మంచిదే! తీగ లాగితే డొంకంతా కదిలిందన్న సామెత చందాన హైకోర్టు యీ అంశంమీద క్షుణ్ణంగా రాజ్యాంగయుతంగా, న్యాయశాస్త్రపరంగా పరిశీలనకు పూనుకున్నది. ఇది ఒక ప్రజాస్వామ్య దేశంలో "లిఖిత రాజ్యాంగం", "ఖచిత ప్రవర్తనా నియమావళి" వున్న దేశంలో జరుగవలసిందే! ముఖ్యమంత్రిగాని మరొక మంత్రిగాని పబ్లిక్ సర్వెంట్ అవునా? కాదా? అన్న అంశం కూడా యిప్పుడు తర్జన భర్జనలకు లోనుకానవసరం లేకుండా– యిండియన్ పీనల్ కోడ్ క్రింద మంత్రులు కూడా పబ్లిక్ "సర్వెంట్సే" అన్నమాట ఖరారైంది. అయితే పబ్లిక్ సర్వెంట్ కూడా ప్రాథమిక హక్కులున్న పౌరుడే కనుక అతని "హక్కుల"ను హరించే ఆంక్షలు ఏమైనా మంత్రులమీద విధించవచ్చునా? అన్న మీమాంసమీద కూడా హైకోర్టు వివరణ యిచ్చింది. రాష్ట్ర మంత్రులు శ్రీయుతులు సుబ్బయ్య, బషీరుద్దీన్ బాబాఖాన్‌లు తాము మంత్రులుగా వుంటూ తమ పూర్వ వృత్తి వ్యాపారాలను కొనసాగించుకోవచ్చునా!" అంటూ "రిట్"లు వేయడం - వినాయకుడి బొడ్డులో వేలు పెట్టడమే అయింది మంత్రులు వైద్యం, వ్యాపారం, భవన నిర్మాణంవంటి లాభ వృత్తులు చేసుకోరాదని హైకోర్టు ఆదేశించటంతో ముఖ్యమంత్రి సినిమా "నిర్మాణం" నటన వగైరాలమీద దాఖలైన కేసులు యిప్పుడు అత్యంత ఆసక్తిదాయకాలైనాయి! చాలాకాలంగా నలుగుతున్న వింత ప్రశ్నలు గ్రుడ్డు ముందా? పిల్ల ముందా? లేదా చెట్టు ముందా? విత్తు ముందా? లాంటిదే "సినిమా కళా? వ్యాపారమా?" అన్నది కూడా ఇప్పుడు యీ 'మీమాంస' ధర్మాసనం ముందుకు పరోక్షంగా వెళ్లినట్లే అయింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు" ఫుల్ బెంచ్ "శ్రీ ఎన్ టి ఆర్ మీద దాఖలైన - కోవారెంటో రిట్ పిటిషన్ సహా - మరికొన్ని "రిట్"లను స్వీకరించి, యీ "ధర్మ సూక్ష్మ" విచారణ విషయంలో తమకు సహకరించమని అట్టార్నీ జనరల్‌కి కూడా అభ్యర్థనని పంపించటంతో - మున్ముందు ముఖ్య మంత్రులు, మంత్రులు - వారిని ఎన్నుకున్న ప్రజలకీ కూడా - అతి క్లిష్టమైన చిక్కు ప్రశ్న "సినిమా కళారాధనా? వ్యాపారమా?" అన్నది తేలిపోవచ్చు ముఖ్య మంత్రులు "వేషాలు" వేయడం "ధర్మమా?" అధర్మమా? అన్నదీ తేలిపోతుంది అదే మంచిది!

తెలుగుజాతి నిరంతర సేవలో మాసిన 81వ సంవత్సరం

'నాజూకు కవి' సినారెతో... ఒక 'ఇంటర్వ్యూ'



"మాటకున్న విలువ మాటకుందా?
తూటాకున్న విలువ పాటకుందా?
బాకులకున్న విలువ రేకులకుందా?
కాకాలకున్న విలువ కోకిలకుందా?"

అని చేదు నిజం పలికిన కవి- సింగిరెడ్డి నారాయణరెడ్డి! అంటే సి. నారాయణరెడ్డి ఉరఫ్ సినారె!! భళారే- సినీ కవి మాత్రమే కాదు!

ఆయన అచ్చమైన ఆశాజీవి. సౌహార్దమే ఆయనకి ఏకైక ధనువు. ఇనుని కంటె ఉజ్జ్వలం ఆయన కవిత.

"ఇంటి పేరు చైతన్యం. నా వాదం సామ్యవాదం. ఇతివృత్తం మానవత్వం. కవిత నా చిరునామా" అని పలికిన సినారె "స్టయిల్ యీజ్ ది మాన్" అన్న మాటకి నిలువుటద్దం.

ఉపన్యాసంలో- ప్రవర్తనలో - కవిత్వంలో- విమర్శలో నాజూకుదనం సినారె ఆస్తి. నాటి 'నాగార్జునసాగరము' నుంచి ఈనాటి 'కవిత నా చిరునామా' వరకూ వాడిపోని కలం ఆయనది అందుకే అంటారు "రాస్తూ రాస్తూ పోతాను పవుః వాడే వరకు" అని 'కళాప్రపూర్ణ', 'పద్మశ్రీ'లతో పాటు 'విశ్వంభర' కావ్యానికి మూడు అవార్డులు లభించాయి 'సోవియెట్‌లాండ్ అవార్డు' వాటిలో ఒకటి అధికార భాషా సంఘ అధ్యక్షులుగా, సార్వత్రిక విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులుగా, ఉస్మానియా తెలుగు శాఖ అధ్యక్షులుగా తమ దక్షతను నిరూపించుకొని తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులుగా పదవి నలంకరించిన సినారె గారితో ఈ సంభాషణ

చిననాటి కవిత 'నక్క' మీద

* మీ మొదటి కవిత ఏది? ఎందులో ప్రచురింపబడింది? ఆ కవితకు ప్రేరణ ఏది?

నేను 8 వ తరగతి చదువుతున్న రోజుల్లోనే తెలుగు వాచకంలోని పద్యాలు చదువుతున్నప్పుడు వాటి నడకలకు సమాంతరంగా సరికొత్త పదాలు అవే నడకల్లో దొర్లుతూ వుండేవి. అలా ఎన్నెన్నో పద్యాలు అలపిస్తూ ఉండేవాణ్ని. అప్పటి వాచకంలోని నక్కను గురించిన ఒక పాఠం నన్ను ఆకట్టుకొందేమో. ఆ వచన కథనునేను సీస పద్యాల్లో రాసినట్టు గుర్తు. అప్పటికి న్నాకు యతిప్రాసల గొడవ తెలియదు. గణాలంటే ఏమిటో బొత్తిగా తెలీదు. అసలే ఉర్దూ మీడియం చదువు. అందులో తెలుగుకున్న విలువ ఏపాటిది? మొదటి పంక్తి మాత్రం ఇంకా గుర్తుంది-

'ఒకనాడు ఒకనక్క ఒక అడవిలో నుండి
పొట్ట కోసరమెటో పోవు చుండె!'

తరవాతతెలిసింది ఈ పద్య పాదంలో గణాలు, యతి నియమాలు సరిగ్గా ఉన్నాయని అయితే ఇలాంటి పద్యాలెన్నో గాలిలో కలిసిపోయాయి హైద్రాబాదులో ఇంటర్మీడియేట్ విద్యార్థిగా ఉన్నపుడు పద్యాలతో పాటు చాలా గేయాలు రాసే వాణ్ని ఆ రోజుల్లో తెలుగు పత్రికలు చాలా కొద్ది జువ్వాది గౌతమరావుగారి సంపాదకత్వంలో వెలువడుతున్న జనశక్తి'లో అనుకొంటాను నా మొదటి కవిత వెలువడింది శీర్షిక జ్ఞాపకం లేదు అచ్చయిన ఆ కవితను చూసి ఎంతో పొంగిపోయాను

మొదటి కవిత పేరు లేకుండా పడ్డది

రచయితగా నా పేరు లేనందుకు క్రుంగిపోయాను ఇంతకు నా మొదటి అచ్చయిన కవిత అజ్ఞాతకర్తృకంగా వెలువడింది

* ఉద్యమాల వల్ల కవిపుడతాడా? కవుల వల్ల ఉద్యమాలు పుడతాయా?

మీరడిగిన ప్రశ్నకు సూటిగా జవాబు చెబితే ఒక పంక్తి చాలు- ఉద్యమాల వల్ల కవులు పుట్టిన దాఖలాలే కనిపిస్తున్నాయి.

* అసలు కవిత్వం వల్ల సమాజం చైతన్యవంతం అవుతుందా? సమాజం మారుతుందంటారా?

కవిత్వం వల్ల ఒక మహోద్యమం పుట్టకపోవచ్చు. ఒక సాయుధ విప్లవం చెలరేగకపోవచ్చు. కానీ బలమైన కవిత్వం వ్యక్తిగతంగా మనిషిని మార్చగలుగుతుంది. సాముదాయకంగా సమాజంలో సంచలనాత్మక చైతన్యం సృష్టించగలుగుతుంది. కొందరు వ్యక్తులు ఒక కవిత్వం వల్ల మంచి వైపు మారితే సమాజంలో ఒక పార్శ్వం మారినట్టే గదా!

* పత్రికల వల్ల సాహిత్యాభివృద్ధి బాగా జరుగుతోందా?

ఇటీవల పత్రికల వల్ల- దిన, వార, మాస పత్రికలు- ఆధునిక సాహిత్యానికి అపారమైన మేలు జరుగుతున్నది ముఖ్యంగా కవిత్వానికి,

పత్రికలు.. సాహిత్యం

సాహిత్య విమర్శకు అర్థవంతమైన వేదికలుగా తయారవుతున్నాయి ఇంకా గట్టిగా చెప్పాలంటే యువకవుల కొత్త గొంతులకు, యువ విమర్శకుల పదును కలాలకు పత్రికలు ఎంతో ప్రేరణ కలిగిస్తున్నాయి

* సాహిత్యానికి ఆనందం, కీర్తి ప్రయోజనాలు కావంటారా?

మీరు అడిగిన ప్రశ్న ప్రాచీన అలంకారికుని "కావ్యం యశసే అర్థకృతే" అనే శ్లోకాన్ని గుర్తుకు తెస్తున్నది ప్రాచీనులూ అన్నారు కావ్యానికి (సాహిత్యానికి) కీర్తి, డబ్బు, లోకజ్ఞత, అమంగళక్షతి, ఆనందం ప్రయోజనాలని ఇప్పుడు మాత్రం కాదని ఎవరంటారు? అయితే ఆధునికులు కలుపుకున్నది సామాజిక ప్రగతి

* మీరు సినీ రంగంలోకి ప్రవేశించినప్పటి ముచ్చట్లు వివరించగలరా?

"ఉత్తమ కవిత రాయనిదే నిద్రపోను"

ఆధునిక కవులలో డా. సి. నా. రె. అందుకున్నన్ని అవార్డులు రివార్డులు మరొకరు అందుకొనలేదు అంటే అతిశయోక్తి కాదు. కవిగా, పండితునిగానేగాక, అధ్యాపకునిగానేగాక, తెలుగు భాషా సంఘం అధ్యక్షునిగా, ఓపెన్ యూనివర్సిటీ కులపతిగా, అటుపిమ్మట- తెలుగు విశ్వ విద్యాలయం వైస్‌ఛాన్సలర్‌గా అత్యున్నతమైన గద్దెలను అలంకరించిన 'కవి' డా. సి. నా. రె- కలానికి "రెండువైపులా వాడి" వున్నది. నారాయణరెడ్డిగారితో యీ ముచ్చట్లు యిక్కడ సాహితీలోకం హర్షించేవిధంగా వేస్తున్నాము

-ఎడిటర్

శ్రీ ఎన్. టి. రామారావు గారి ఆహ్వానం పైన 1960 లో నేను సినీరంగంలో పాటల రచయితగా ప్రవేశించాను వారు

"గులేబకావళి కథ" పిలిచింది!

నిర్మించిన 'గులేబకావళి కథ'లో పాటలన్నీ నేను రాసినవే. ఆ చిత్రం 1961 లో విడుదలైంది. నా ప్రవేశం ఎలా జరిగిందని మీరడిగారు. హైద్రాబాద్ సారధి స్టూడియోస్‌లో "కలసి ఉంటే కలదు సుఖం" చిత్రం షూటింగ్‌లో పాల్గొంటూ ఉండగా, అంతకు ముందు వారితో ఉన్న కొద్ది పరిచయంతో ఒక మిత్రుడ్ని షూటింగ్ చూపడానికి తీసికెళ్ళాను. ఆ సందర్భంగా ఆమాటా, ఈమాటా అయిపోయిం తర్వాత అప్పటికే నేను మిత్రులు గుమ్మడి వెంకటేశ్వరరావు గారికి అంకితమిచ్చిన "విశ్వనాథనాయుడు" కావ్యాన్ని చదివాను, అని శ్రీ రామారావు అన్నారు. వారు అంతటితో ఆగకుండా మీరు సినిమాల్లో పాటలు రాయడానికి అభ్యంతరం ఉందా అని అడిగారు. అలాంటి 'మడి' నాకు లేదని, రాజమార్గంలో ప్రవేశిస్తే నాకు సమ్మతమేనని అన్నాను. ఆయన సహజ దరహాసంతో అన్నారు 'ఆ అవకాశం మాకే దక్కుతుందేమో' అని అదీ పూర్వరంగం

నిలకడ: నడక, పరుగు

*** సినిమా పాటల్లో సాహిత్యం గురించి- ముఖ్యంగా నాటి సినిమా పాటలకీ నేటి సినిమా పాటలకీ గల తేడా వివరించండి.**

చాలా మంచి ప్రశ్న వేశారు. మీకు తెలుసనుకుంటాను సినిమా పాటలలోని కవితా మూల్యాలను గురించి ఇదివరకే ఎం ఫిల్, పిహెచ్.డి థీసిస్సులు వెలువడ్డాయని. ఆ విషయం నేను ధృవీకరించడమెందుకు? తేడా చెప్పమంటారా? నిలకడకీ, నడకకీ పరుగుకీ ఉన్నంత తేడా వుంది చిత్రీకరణ దృష్ట్యా చూస్తే మొదటి రోజుల్లో పాటలు నిలబడేవి మధ్య కాలంలో నడవడం ప్రారంభించాయి. రాను రాను ఉరకడం, ఊగడం, ఊపడం దశలో ఉన్నాయి. ఇక వస్తు దృష్టితో చూస్తే మొదటి రోజుల్లోని పాటల్లో కవిత్వం పాలు తక్కువ. బాణీకి రాస్తే సరిపోయేది. మధ్యకాలంలో కవిత్వాంశ మంచి పాళ్లలో కుదిరింది. ఇటీవల పాటల్లో అధికాంశం డిస్కో, బ్రేక్ బాణీల్లో ఉన్నాయి. కాబట్టి వాటిల్లో కవిత్వం పొదగాలన్నా, టపీమని- తెరిచిన సోడా మూతలా ఎగిరిపోయే ప్రమాదం ఉన్నది. చాలా కొద్ది పాటల్లో తప్ప, ఇటీవలి పాటల్లో కవిత్వం గుణం తగ్గింది ఒకే ధ్వని పుట్టించే మాటల దొర్లింపు ఎక్కువైంది.

*** మీరు శ్రీశ్రీని ముత్తాత అన్నారు- మూడు తరాల కవి అని. పద్య, గేయ, వచన కవిత్వాలలో ఆరితేరిన మిమ్మల్ని కూడా అలాగే అనాలనిపిస్తోంది. మీరే మంటారు?**

శ్రీశ్రీని నేను ముత్తాత ఎందుకన్నానో అప్పుడప్పుడూ వివరిస్తూ వచ్చాను. అభ్యుదయ కవిత్వానికి శ్రీశ్రీ యుగకర్త, దిగంబరతరానికి అధివాస్తవిక కవిగా ప్రేరణకర్త, విప్లవ కవిత్వానికి నిస్సందేహంగా దోహదకర్త ఈ మూడు గుణాలను దృష్టిలో పెట్టుకొని చమత్కారంగా ముత్తాత అన్నాను. నా గురించి కూడా అలా అంటారా? అమ్మో, అందుకు నా వయసు చాలదే!

*** ఈతరం కవులపై మీ అభిప్రాయం...?**

ఈతరం కవులంటే ఏమిటి? ఈ పదేళ్ళలో కవిత్వం రాస్తున్న వాళ్ళని అనుకుంటాను. ఒకరికి మించి ఒకరు కొత్తగా రాయాలని ప్రయత్నిస్తున్నారు. కొన్ని పంక్తుల్లో ఉపన్యాస గుణం, అనిర్దిష్టత ఉన్నా మొత్తానికి నిన్నటి తరం కవులు ఉలిక్కిపడేట్టు రాస్తున్నారు

*** ఆధునిక కవులకి ప్రాచీన సాహిత్య అధ్యయనం అక్కర లేదని కొందరి అభిప్రాయం. మీరేమంటారు?**

కత్తిసాము చేసే వాడికీ శిక్షణ ఉంటుంది. పరుగు పందెంలో పాల్గొనే వాడికీ అభ్యాసం ఉంటుంది. మరి ఏ నేపథ్యం లేకుండా కవి మాత్రం ఎలా రాస్తాడు? ఆధునిక సాహిత్య అధ్యయనంతో ప్రభావితులై రాశారని అనుకొన్నా, ఆ ఆధునిక సాహిత్యం మీద ప్రాచీన సాహిత్య ప్రభావం లేదని ఎవరంటారు. నా దృష్టిలో ఏతరం కవైనా తన ముందున్న సాహిత్యాన్ని చదవాలి. కడివెడు పాలలో కడివెడు మీగడ పుట్టదు దోసెడో, పిడికెడో. ప్రాచీన సాహిత్యాన్ని చదివితే అంతే. గతాన్ని కొందరు బూదికుప్ప అంటారు. అది చూపు మందగించిన మాట. ఆ బూదికుప్పను ఊదితే బతికున్న నిప్పు రవ్వలు కనిపిస్తాయి చురుకు కంటికి. మనకు కావలసింది ఎగిరిపోయిన బూది కాదు. మిగిలిపోయిన నిప్పు రవ్వలు. అవి చాలవా ఓ దావాగ్నిని పుట్టించడానికి.


-ఇంటర్వ్యూ ముగించి ఆ 'పల్కులదొర' నుంచి సెలవు తీసుకొని వస్తూంటే ఆయన రాసిన 'సౌదామినీలు'లో ఒకటి తళుక్కున గుర్తు కొచ్చింది-

> **"ఊపి రాడడం లేదు**
> **ఉక్కపోస్తూంది ఏసీ గదిలో**
> **కారణం తెలిసిపోయింది**
> **కవిత రాయలేదు ఇవాళ."**

-ఇంటర్వ్యూ: ద్వా.నా.శాస్త్రి

పెద్దతనం

సంగిరెడ్డి త్రివిక్రమరావు



"వసూ! టిఫిన్ రెడీ చేసెయ్, టైంలేదు" – బాత్‌రూంలో నుండి ఒళ్ళు తోముకుంటూనే కేక వేసాడు శేఖరం

ఆఁ ఆఁ అంటూ సమాధాన మిచ్చి ఆ ఏర్పాటులో ఉంది వసంత శేఖరం గదిలోకి వచ్చి ఒళ్ళు తుడుచుకొంటున్నాడు

వసంత టిఫిన్ తెస్తూ, పోనీ చెప్పకపోయారా? బాత్ రూంకే తెచ్చేద్దును టిఫిన్ సబ్బు చేతుల్తోనే తినేద్దురుగా అంది నవ్వుతూ

శేఖరం గబగబా బట్టలు మార్చుకొంటూ సరసాల కిప్పుడు సమయంలేదు జోకులు మానేసి, ఆ బేగుసర్దు' అంటూ, అంతలోనే గుర్తొచ్చి, చూడూ షర్టు వరండాలో వదిలేసాను జేబులో డబ్బుంది తెయ్యి ఫైవ్‌హండ్రడ్ అన్నాడు

ఐదొందలా? తమరెంత తీసికెడుతున్నారూ?' అని అడిగింది వసంత

జగన్నాధానికో రెండొందలిచ్చాను మళ్ళీ ఇచ్చేస్తాడు' అన్నాడు శేఖరం

బాగుంది అన్నట్టు తలపంకించింది వసంత శేఖరేమీ దుబారా మనిషికాడు అయినా అపాటి అసంతృప్తి ప్రకటించడం ఎందుకైనా మంచిదని ఆమె అభిప్రాయం

శేఖరం ఆఫీసు పనిమీద రాజమండ్రి వెళ్తున్నాడు బండికి ఇంకా అరగంటే టైముంది అనుకోని ప్రయాణం అవటంవల్ల ఎంత తెముల్చుకున్నా టైముచాల లేదు అందుకే ఉరుకులూ పరుగులూ అన్నట్టు కాగితాలూ అవీ సర్దుకుంటూ కంగారు పడిపోతున్నాడు

"ఈయనగారి కంతా కంగారే పైగా అన్నింట్లోనూ కావాల్సినంత అలక్ష్యం లేకపోతే జీతం డబ్బులున్న షర్టును వరండాలో వదిలేయడమేమిటి? వసంత విసుక్కుంటూ వరండాలోకి వెళ్ళింది

హేంగర్ ఉన్నా షర్టుని సోఫా మీద వదిలేశాడు శేఖరం షర్టు తీసి డబ్బు లెఖ్ఖించింది వంద కాగితాలు ఐదున్నాయి అంతలో బయటనుండి బాబు ఏడ్పు విన్పించింది బిగ్గరగా అదిరిపడి చూసింది గుమ్మంలోకి అనంతయ్యగారు ఏడుస్తున్న కుర్రాణ్ణి చేతుల్లో అడ్డంగా పట్టుకొని లోపలికి వస్తున్నారు చేతిలోని డబ్బు షర్టులోనె ఉంచేసి, దాన్నక్కడే పడేసి,

ఏమయ్యిందండీ?' అంటూ అనంతయ్యగారి కెదురెళ్ళింది వసంత

"గట్టుపైనుండి జారి క్రింద పడ్డాడమ్మా అంటూ బాబుని వసంతకు అందించాడాయన

కొడుకుని అక్కడే సోఫాలో కూర్చొబెడుతూ వాడు నోరింత చేసుకు ఏడుస్తుంటే, "ఇదిగో ఇక్కడ తగిలినట్టుంది" అంటూ వాడితల నిమురుతూ అగ్గగ్గ లాడింది వసంత

'పెద్ద దెబ్బేమీ కాదమ్మా ఏదైనా అమృతాంజనం లాంటిది రాస్తే సరిపోతుంది ఊరడిస్తూ అన్నాడు అనంతయ్య

కనీసం గదిలోంచి బయటికి రాకుండానే వీధి కిది మామూలే, ఇంకీవిడ పెద్ద రాద్ధాంతం చేస్తుందె?" అనుకొంటూ తన పనిలో తనున్నాడు శేఖరం

బాబు ఇంటికప్పు ఎగిరి పోయేలా ఏడుస్తున్నాడు

అనంతయ్యగారితో ఒకసారి పట్టుకోండి ఆయింట్‌మెంట్ తెస్తాను అంటూ వసంత ఇంట్లోకి నడిచింది గదిలోనుండి వెళ్తూ బాబు పడిపోయాడండీ, వినపళ్ళేదా?' అంటూ పరుగులాంటి నడకతో లోపలికి వెళ్ళింది అక్కడే అంట్లు తోముతున్న పనిమనిషిని ఒక కసురు కసరడంతో అది ఎగిరిపడి చేతులు కడిగేసుకొని వరండాలో కెళ్ళింది చంటాడు అనంతయ్య గారిని ఎగర గొట్టేస్తున్నాడు అప్పటికే వాడి అరుపులు వినిపించి పక్కింటి రమణమ్మ కూడా పరుగెత్తు-కొచ్చింది వసంత మేనమామ సుబ్రమణ్యం కూడా వచ్చాడు అప్పుడే

శేఖరం అన్నీ సర్దుకుని ఒకసారి కొడుకుని పరామర్శించి, వసంతతో మరినేవస్తాను చిన్నదెబ్బే ఫరేంపర్వాలేదు కావలిస్తే సాయంత్రం డాక్టరుకి చూపించు, అంటూ, అనంతయ్య గారితోనూ, సుబ్రమణ్యం తోనూ చెప్పి శేఖరం బయలు దేరాడు వెళ్ళేముందు తాను రావటానికి ఒకటి రెండు రోజులు ఆలస్యం కావచ్చుని వసంతకు చెప్పి వెళ్లాడు

వసంత కొడుకుని భుజాన వేసుకొని ఊరడించ సాగింది సుబ్రమణ్యం కూడా బాబు ఏడుపు మాన్పేందుకు ఏవో కోతి చేష్టలు చేస్తూ అవస్థ పడుతున్నాడు రోజుకోసారన్నా బాబు పడిపోవటం గురించీ, శేఖరం అలక్ష్యం గురించీ చెప్పుకొంటోంది వసంత రమణమ్మతో మొత్తానికి అందరూ కలసి వాడిని కొంచెం నిమ్మళింప జేసే సరికి ఓ పదినిముషాలకు పైనే పట్టింది

మరి నే వెళ్తానమ్మా అంటూ అనంతయ్య చెప్పి వెళ్ళిపోయాడు మళ్ళీ వస్తానని రమణమ్మ కూడా వెళ్ళిపోయింది

కొంతసేపుండి సుబ్రమణ్యం కూడా వెళ్ళిపోయినాక – గుర్తొచ్చింది వసంతకు, వరండాలో డబ్బు వదిలేసిన సంగతి వెంటనే కంగారుగా వరండాలోకి వెళ్ళింది సోపాలో షర్టు అలానే పడిఉంది ఆత్రుతగా చూస్తే జేబులోని డబ్బు అలానే ఉండటంతో 'హమ్మయ్య' అనుకొంది 'ఇంకానయం' అనుకొంటూ యదాలాపనగా కాగితాలు లెఖ్ఖించింది ఒకనోటు తక్కువ! నాలుగు వందలే ఉన్నాయి! గుండె ఝల్లుమంది మళ్ళీలెఖ్ఖించింది తిరిగి తిరిగి లెఖ్ఖించింది వందతక్కువ! చుట్టూ కలియ చూసింది వరండా అంతా వెదకింది సోపామీదా, కుర్చీల ఇరుకునా, కుట్టు మిషన్‌పైనా – శేఖరం షర్టుని దులిపి దులిపి, వెదకినా లాభం లేక పోయింది

షర్టులో ఐదువందలు ఉన్నాయని చెప్పాడు శేఖరం తను వాటిని లెఖ్ఖించింది అప్పుడు సరిపోయాయి కదా! అంతలో బాబుకి దెబ్బతగలడంతో ఆ కంగారులో డబ్బు ఆ షర్టులోనే ఉంచేయటం తనకు ఇంకాగుర్తుంది మరి ఇంతలోనే ఏమైపోతుంది? ఎవరో తీసేసి

ఉండాలి!

వసంతను ఆలోచనలు ముసురు కొన్నాయి పదాపరకా? వందరూపాయలు! తను బాబుకు దెబ్బ తగిలిన గొడవలో ఉండి చేతిలో డబ్బు అజాగ్రత్తగా షర్పులో ఉంచేసింది ఎవరికంట పడిందో ఒక కాయితం మాయం చేసేసారు ఎవరై ఉంటారు?

ఆ సమయంలో ఇంట్లో ఉన్న వారందరినీ ఒకసారి జ్ఞాపకం చేసుకొంది వసంత సుబ్రమణ్యం పనిమనిషి రాజమ్మ, అనంతయ్యగారు, పక్కింటి రమణమ్మ – వాళ్ళేఉన్నారు వాళ్ళు తప్ప వేరెవరూ ఇంట్లోకి రాలేదు ఇంతవరకూ

వీళ్ళలో ఎవరో ఒకరు తీసి ఉంటారు

ఆయాచితంగా చేతిలోని డబ్బు వంద రూపాయలు పోవటంతో వసంతలో ఉక్రోషం పెరిగింది ఆమె ఉద్దేశ్యంలో సుబ్రమణ్యం అలాంటివాడు కాదు శేఖరానికి అతనిమీద ఏమంత సదభిప్రాయము లేక పోయినా వసంతకు అలాంటి అనుమానాలేవీ లేవు పక్కింటి రమణమ్మ విషయానికొస్తే, ఆవిడకు కావలసినంత ఉంది దొంగతనం చేయాల్సిన కర్మ ఆవిడకేముంది? రాజమ్మ ఇంట్లో పనిమనిషిగా చేరి సంవత్సరం పైగా అవుతున్నది ఎప్పుడూ అది ఇలాంటి పనులు చేయలేదు అయినా ఆ సమయంలో అది కూడా అక్కడే ఉన్నది కనుక దానిని అనుమానించక తప్పదు

ఇక అనంతయ్యగారు అయన గుర్తుకు రావటంతో వసంత కొంత ఇరుకున పడాల్సి వచ్చింది ఆముసలాయన అప్పుడప్పుడూ తమ ఇంటికి వచ్చి పేపరు చదివి పోతుంటాడు శేఖరం ఇంట్లో ఉన్నప్పుడు ఆయనగాని వస్తే తనతో పాటు ఆయనా టీ తీసుకొనే దాకా శేఖరం వదిలేవాడు కాదు ఆసందు మొదట్లో ఉన్న ఒక చిన్న పాత ఇంటిలో అనంతయ్య అద్దెకుంటున్నాడు అతనితోపాటు బార్య కామాక్షమ్మా, వారి చిన్న కొడుకూ ఉంటున్నారు అతనికి ఇంకా ఇద్దరు మగసంతానం ఉండేవారట గానీ పెళ్ళిళ్ళయ్యాక వారు వేరే కాపరాలకు పోయారట నెలవారి పెన్షన్ ద్వారానూ, పిల్లలకు ప్రయివేట్లు చెప్తూనూ కాలం గడుపు తూంటాడాయన ఈ మధ్య నొకసారి జబ్బుపడి మరీ కోలుకున్నాడు అప్పుడప్పుడూ వచ్చి శేఖరం దగ్గరనుండి పదీ పరకా అప్పుగా తీసికెళ్ళటమే గాని ఏ నాడూ బదులు తీర్చినట్టు కనబడలేదు శేఖరం దృష్టిలో ఆయనెంత పెద్దమనిషైనా– వసంతకు మాత్రం అనంతయ్య పట్ల ఏదో అసంతృప్తి ఉండేది ఆ కారణంగానే పనిమనిషితో పాటు, ఆయన్ని కూడా అనుమానించ సాగింది వసంత

శేఖరం ఊరినుండి తిరిగి వచ్చినాక ఈ విషయం అతనికి చెప్పినా– పని మనిషి – అలాంటిది కాదంటాడు ఇక అనంతయ్య ఊసెత్తితే అసలే నమ్మడు పైగా అతని దృష్టి ముందు సుబ్రమణ్యం మీదికిపోతుంది మీ మావయ్య కాస్త చేతి వాటం ఉన్న మనిషే అని అప్పుడప్పుడూ తనతో అంటూ ఉండటం పాతవిషయమే

దీనివల్ల వసంతకు ఏం చెయ్యాలో పాలుపోలేదు శేఖరం వెళ్ళి రెండు రోజులు గడిచినా ఇంకారాలేదు ఎంత కూడదనుకున్నా పోయిన డబ్బు గురించి ఆలోచించ కుండా ఉండలేకపోతున్నది వసంత పనిమనిషిగాని, అనంతయ్యగాని తీసి ఉండాలి అది వారిద్దరిలో ఎవరో తేల్చుకోవటం అంతుబట్టక గోళ్ళు కొరుక్కో సాగింది

ఆ మరునాడు రమణమ్మ తమ ఇంటి కొచ్చినప్పుడు ఇక ఉండలేక వసంత తన బాధంతా ఆమె ముందు వెళ్ళ గ్రక్కింది రమణమ్మ కళ్ళు ఇంతింత చేసి నోరు కూడా చాపేసింది విడ్డూరంగా అంతటి నేరం ఆరోజు జరగటం, ఆ సమయంలో తాను అక్కడే ఉండటం తన పూర్వ జన్మ దుష్కృతం అన్నట్టు వాపోయింది తన ఇంటిలో టి వి గురించీ, మొగుడుగారి బ్యాంకు హోదా గురించి కొంత బోదించి తన అత్మ గౌరవాన్ని వ్యాఖ్యానిస్తూ బాధపడింది దానితో, ఆవిడగారిపై తన కసలు అనుమానమే లేదనీ ఏదైనా సలహా నిమిత్తం అలా చెప్పటం జరిగిందనీ వసంత క్షమాపణలు చెప్పుకోవాల్సి వచ్చింది

అందువల్ల రమణమ్మ కొంత స్మిమిత పడి, దీర్ఘంగా ఆలోచించి, పనిమనిషికి అంత ధైర్య ముండదనీ, అనంతయ్యే ఆపని చేసి ఉంటాడని నిర్ణయించిందావిడ ఇంకాస్త చురుగ్గా ఆలోచించి, అనంతయ్య ఆర్థిక పరిస్థితులను తాను తమ డాబా మీద నుంచే నిత్యం చూస్తూ అంచనా వేస్తుంటుంది కనుక అతనికే ఆడబ్బు సంగ్రహించే అవసరం ఎక్కువగా ఉన్నట్టు కరారు చేసింది పైగా వసంతకు కలిగిన ఒకటి రెండు శంకలను రమణమ్మ చక్కగా తీర్చి పెట్టింది – వందతీసినవాడు మిగతా నాలుగొందలూ ఎందుకు వదిలేసినట్టు? అని ప్రశ్నించింది వసంత.

అదో తెలివైన దొంగతనం! అంటూ చాలా చాలా చెప్పుకొచ్చింది రమణమ్మ పరిచయాలు చెడిపోకుండా ఉండేందుకు అదో టెక్నిక్ – అని ఆ సందేహాన్ని నివృత్తి చేసింది

"నువ్వేమీ చెయ్యి వసంతా! ఎందుకైనా మంచిది మీ పని మనిషి మీద ఒక కన్ను వేసిఉంచు. ఆ అనంతయ్య సంగతి నేను చూసుకొంటాను" అని భరోసా ఇచ్చి వసంత ఇచ్చిన చిక్కని టీ సేవించి, ఆ తయారీని ప్రసంసించి మరీ నిష్క్రమించింది రమణమ్మ

పాలబాకీ, కిరాణా బాకీలు ఇలా అన్నింటికీ లెక్క చూసుకొంటే ఆనెల తాను కట్టాల్సిన నెలవారీ 100 రూ ల చీటీకి డబ్బు తక్కువయ్యింది. ఇంకా రెండు నెలల పాటు రెండొందలు చెల్లిస్తే, ఐదువేల చీటీడబ్బు చేతికొస్తుంది. ఆ ముదనష్టపు వాళ్ళు ఆపని చేయకుండా ఉంటే ఈ ఇబ్బంది కలిగేదికాదు శేఖరం వచ్చేసరికి ఇంకా ఆలస్యం అవుతుందేమో ..

వసంతకు ఆ వందరూపాయలు దోచుకు పోయిన వారిని మింగేయాలన్నంత కోపం వచ్చింది ఆ ఊపులో పనిమనిషి రాజమ్మని పిలిచి నాలుగు దులిపేయడంతో అది గొల్లు మని గోలెడుతూ గంతులేసింది నూకాల తల్లి సాచ్చింగా నాకా దబ్బు సంగతి తెల్దమ్మగారూ అంటూ నెత్తీ నోరూ కొట్టుకొందది దాని పిల్లల మీదా, మొగుడి మీదా కూడా సత్య ప్రమాణాలు చేసేసింది

దాని తతంగం అంతా చూస్తే వసంతకు బయమేసి, ఉన్నా పరువు వీధి కెక్కుతుందేమో నని, అంతటితో దాన్ని వదిలేసింది

ఆ సాయంత్రం రమణమ్మ వసంత గురించి నేరుగా వంటగదిలోకి వచ్చేసింది రావటం ఆలస్యం, పాము బుసలాంటి ప్రత్యేక స్వరంతో వసంత చెవిలో విషయాన్ని ఊదింది

ఆవిడ ఈ నాలుగు రోజులూ పనిగట్టుకొని అనంతయ్య గారి మీద నిమా వేసిందట ఆ పక్కింటి వారినీ, ఈ పక్కింటి వారినీ కెలికి కూపీ లాగిందట సరిగా ఏరోజైతే వసంత ఇంటిలో వందరూపాయలు పోయినవో అదే రోజున అనంతయ్య వాళ్ళ ఇంటాయనకు నూరురూపాయలు అద్దె చెల్లించాడట దానికీ దీనికీ సంబందం ఎలా కుదిరిందో వివరించుకొచ్చింది రమణమ్మ

అప్పటికే నాలుగు నెలల అద్దె బకాయి పడి ఉన్నాడట అనంతయ్య ఇల్లుగలాయన రోజూ రావటం, అద్దెనా చెల్లించాలనీ లేకుంటే ఇల్లు ఖాళీ చేయాలనీ వీదంతా వినబడేలా కేకలు వేయటం రోజూ జరుగుతున్నదేనట ఆ ముందురోజ కూడా ఇంటాయన వచ్చి కేకలు వేసి పోయాడట ఎప్పుడూ గంజి మెతుకులతోనే కాలక్షేపం చేస్తున్న వారు హఠాత్తుగా వందరూపాయల అద్దె ఎలా తీర్చగలిగారు?

సరిగ్గా వందరూపాయలు! అదేరోజున!

అనంతయ్య ఆర్థిక పరిస్థితి ఆ వరసలో అందరికీ తెలిసినదే పిల్లలకి ప్రయివేట్లు చెప్పడం వల్ల ఆయన సంపాదించేది బహుస్వల్పం అతనికి వచ్చే పెన్షన్ కూడా దేనికీ సరిపోనిది. కామాక్షమ్మ కూడా వీళ్ళనీ వాళ్ళనీ ఉప్పు, పప్పు – అప్పుగా అడుగుతునే ఉంటుంది వీటికి తోడు అనంతయ్య గారి రెండో అమ్మాయి సంసారం సరిగా సాగక వచ్చి పుట్టింట్లోనే ఉందట కొన్నాళ్ళుగా. అనంతయ్య గారు శేఖరాన్ని ఏదో ఒకటి అడిగి తీసుకెళ్ళటమే కాక, ఈ మధ్యనే పది పాసైన చిన్న కొడుక్కి ఏదైనా పని మాకి పెట్టమని కూడా అడుగుతున్నారు. ఆ వ్యక్తి గతుల్ని గురించి లోకానికి వేరే చెప్పాలా? ఆకుటుంబంలోని ఆర్థిక సంబంధమైన ప్రతి చిన్న విషయం ప్రతి ఇబ్బందీ అప్రయత్నంగానే చుట్టు ప్రక్కల వారికంట బడుతుంటాయి. కలిమి ఎంత కాంతిగా కనిపిస్తుందో, లేమి అంత చీకటిగా కనిపిస్తుంది

ఇంతకన్నా కారణాలు ఏమికావాలి అనంతయ్యను అనుమానించడానికి. పైగా రమణమ్మ కూడా బలమైన సాక్ష్యాన్నే తెచ్చుకొచ్చింది అదీ గాక ఆరోజు

మొదలు అనంతయ్య తమ ఇంటికి రావటం మానేశాడు కనీసం పేపరు కోసం కబురైనా పెట్టలేదు

ముసలినక్క! ఇంత వయసొచ్చి అదేంపని? ఇళ్ళకు రావటం, కాఫీలూ టిఫిన్లూ సేవించడం, పడీ పరకా పుచ్చుకోవటం, చేతికి దొరికింది మాయం చేయటం తగిన బుద్ధి చెప్పాలను కొంది వసంత

ముందా ముసలాణ్ణి పిలిపించి ఇంటద్దె ఎలా చెల్లించాడో, కథేమిటో అడగాలనుకొన్నది కాని రమణమ్మ అది పద్ధతి కాదంది జరిగింది ఎలాగూ జరిగిపోయింది దొంగను వీధిలోకి లాగాలంటే నోరు పారేసుకోరాదు ఒకవేళ అనంతయ్య గాని నిరపరాది అయినట్టయితే ముందు తాము ఫూల్స్ అవాలి

అందుకే రమణమ్మ ఒక చిట్కా చెప్పింది చెప్పట మేమిటి? అది తానే అమలుపరచింది

అలా వెళ్తూ వెళ్తూ ఆపక్కింటి పార్వతిని పిలిచి పాపం వసంత వాళ్ళింట్లో వంద రూపాయలు పోయాయట రోజు వాళ్ళింటి కెళ్ళే అనంతయ్య అప్పట్నించీ ఆ చాయలకే పోలేదట అని చల్లగా నిప్పు తగిలించింది ఆ ఏముంది? ఆ ముసిలాడే పట్టుకుపోయుంటాడు చాలా అవస్థల్లో ఉన్నారు కూడా అంది పార్వతి తడుముకోకుండా

రమణమ్మ అనుకున్నట్టే అంతా సాఫీగా జరిగిపోయింది తన పేరు పైకి రాకూడదు ఊరంతా రాజుకు పోవాలి అనంతయ్య దొంగతనం అందరికీ తెలియాలి – అదీ ఆమె చిట్కా –

ఆనోటా ఆనోటా విషయం అనంతయ్య భార్య కామాక్షమ్మ వరకూ వచ్చింది ఆవిడ గుడ్ల నీళ్ళు కుక్కుకొని ఏడుస్తూ ఉండిపోయింది అనంతయ్యకు ఈ విషయమే తెలియనివ్వ లేదావిడ ప్రతి దానిని దేముడికి వదలి వేసి రోజులు గడపటం ఆవిడకు అలవాటే

★ ★ ★ ★ ★

శేఖరం అప్పుడే ఊరినుండి వచ్చాడు నవ్వుతూ వస్తున్న అతనిని చూడగానే వసంత కళ్ళు సంతోషంతో మెరిసాయి అతని చేతిలోని బ్యాగును అందుకొంటూనే వసంత ఉత్సాహంగా

ఐదువందలకు బదులు నాలుగు వందలే ఉండటం, అదేరోజు అనంతయ్య ఇంటి అద్దె చెల్లించడం, ఆనాటి నుండి అతను తమ ఇంటికి రాకపోవటం – ఇదంతా చెప్పుకొచ్చింది వసంత రమణమ్మ పాత్రను కూడా వర్ణించి చెప్పింది అనంతయ్య కొడుక్కి పనిఇప్పించే ప్రయత్నం మానుకోమని భర్తని హెచ్చరించింది చివరగా

శేఖరం బట్టలు మార్చుకొంటూ అంతా మౌనంగా విన్నాడు భార్య ఇచ్చిన టీ కప్పు అందుకుంటూ, వసంతా నువ్వు చాలా పొరబడ్డావు నేను షర్టులో ఉంచింది నాలుగువందలే' అని చెప్పాడు

వసంత నమ్మలేనట్లు చూసింది

జేబులో ఐదు వందలు ఉంచానను కొని పొరబడ్డాను తీరా నేనుస్టేషన్‌లో చూసుకొంటే ఒక వంద ఎగస్ట్రా వచ్చింది అన్నాడు శేఖరం

మరి నేను లెక్క పెట్టినప్పుడు ఐదొందలు వ్నట్టున్నాయి!? తేరుకుంటూ అడిగింది వసంత

అది నీ సైకలాజికల్ ఫీలింగ్ నేను ఐదువందలు అన్నాను కనుక నువ్వు అంతే అనుకున్నావు పైగా ఆ రోజు బాబుకి దెబ్బ తగిలిన కంగారులో కూడా ఉన్నాం అని గుర్తు చేసాడు శేఖరం

వసంత క్రుంగిపోయినట్టయిపోయింది

శేఖరం ఆమెని సమీపించి ఆ రమణమ్మలాంటి వారి బుద్ధి మంచిదికాదు గోరంతలు కొండంతలు చేసేరకం అలాంటి వారితో కలసి ఆ పెద్ద మనిషిని అనవసరంగా రచ్చ కీడ్చావు ఒకప్పుడాయన ఎంతో కలిగి ఉన్నవాడు ఎన్నో కుటుంబాలను నిలబెట్టిన వాడు ప్రస్తుతం ఆయన స్థితి బాగుందని మాట నిజమే అలా అని నిందలు వేస్తామా? ఒక వేళ ఆయనా డబ్బు తీసుకున్నా అతను నాకు తండ్రివంటివాడు నాకది బాదనిపించదు నువ్వు చాలా తప్పు చేసావు అన్నాడు

వసంతకు పశ్చాత్తాపంతో ఆరాత్రి నిద్రపట్టలేదు శేఖరం ఆమెను ఎంతో ఓదార్చ వలసి వచ్చింది

మరునాడు శేఖరం చెప్పడంతో, వసంత అనంతయ్య గారింటి కెళ్ళి కామాక్షమ్మతో జరిగిన పొరపాటు వివరించి క్షమించమని కోరింది అసలీ పుకారు ఎలా వచ్చిందో తనకు తెలియదని చిన్న అబద్ధమాడి కొంత సేపుండి మంచీ చెడ్డా మాట్లాడి ఆప్యాయంగా తిరుగుముఖం పట్టింది వసంత అంతేగాక ఆమరునాడే శేఖరం అనంతయ్య గారి అబ్బాయికి ఎక్కడో పనిచూసి పెట్టడం జరిగింది వీటితో అంతవరకూ అనంతయ్య గారి మీద రేగిన దుమారమంతా మటుమాయమై పోయింది

★ ★ ★ ★ ★

ఒకరోజు రాత్రి డాబా మీద పడుకొన్నప్పుడు ఎందుకనో ఆవేళ జరిగిన సంగతి గుర్తు కొచ్చింది శేఖరానికి

ఆ రోజు తాను ఊరి ప్రయాణంలో కంగారుగ ఉండటం, వసంతని జేబులో డబ్బు తీయమనటం, అంతలో బాబుకి దెబ్బ తగలటం వసంత తీసిన డబ్బు తిరిగి షర్టులో నే ఉంచి అక్కడే పడేయటం – అన్ని దృశ్యాలూ శేఖరానికి గుర్తు కొచ్చాయి

అప్పుడు తను కాగితాలు ఫైలు చేస్తూ చూసాడు– వసంత ఆయింట్ మెంట్ తెచ్చేందుకు లోపలికి వచ్చినప్పుడు, అనంతయ్యగారు యదాలాపనగా షర్టు జేబులోనిడబ్బు చూడటం జరిగింది ఆయన క్షణం సేపు ఆగి ఆ డబ్బు పైకి తీసి ఒక కాగితం మాత్రం తీసుకొని మిగతాది కంగారుగా జేబులో కుక్కేసారు


ఇంకా ఆదృశ్యం తన హృదయంలో ఫోటోలా హత్తుకునుంది

అనంతయ్యగారు 'ఆ పని' చేయటం కళ్ళారా చూసినా నమ్మ బుద్ధవలేదు ఏదో క్రొత్తగా వింతగా అనిపించింది ఎందుకనో గాని ఆసమయంలో తాను అక్కడి నుంచి దృష్టి తిప్పేసు కున్నాడు తాను లోపల కిటికీలో నుండి తనని గమనించిన విషయం ఆయనకు తెలియక పోవటం ఒకందుకు మంచిదే

అనంతయ్యగారు ఒకప్పుడు బాగా ఉన్నవాడు దాన ధర్మాలు చేసి, పరిస్థితులు పాడయి ఈ రోజు

కార్మి సాహసం

ఓసారి ఒక పదిమంది ఫ్రెండ్స్ కలిసి బాసర్ పిక్‌నిక్‌కి వెళ్ళాం అప్పటికి యింకా బస్ బ్రిడ్జి కట్టలేదు రైల్వేస్టేషను నుండి మట్టిరోడ్ ఎక్కి నది దగ్గరకు వెళ్ళాం మా ఫ్రెండ్ శైలజ డ్రెస్ ఛేంజ్ చేసుకోవటానికి చెట్టు వెనక్కి వెళ్ళి కెవ్వున కేకవేసింది మేం గాభరాగా వెళ్ళేసరికి తను నడుందాకా ఊబిలోకి వెళ్ళిపోయింది చిన్న గుంట లాగా వుంది పొరపాటున కాలు స్లిప్ అయిందట నేను వెంటనే తన చేయిపట్టుకుని బలంగా పైకి లాగసాగాను ఆ లాగటంతో తను పైకివచ్చిందిగాని, నేను అందులోకి దిగిపోయాను నేను బాగా హడుగు వెనక్కి వెంటనే ఒంగి నేలమీద చేతులు ఆనించి, కాళ్ళు బలంగా విదిలిస్తూ పైకి ఒరిగాను యోగాభ్యాసాలు వేసే శరీరం కాబట్టి సులభంగాపైకి వచ్చాను



మా ఫ్రెండ్స్ అందరూ ఆశ్చర్యానందాలతో చుట్టూచేరి ఒకటే అభినందించారు తనకోసం అంత రిస్క్ తీసుకున్నందుకు శైలజ ఆనందంతో నన్నుపట్టుకుని ఏడ్చేసింది కూడ

కె. పద్మజ, సొలు (మహారాష్ట్ర)

మల్లాది వెంకట కృష్ణమూర్తి మనోహర నవల

బ్రతుకే కష్టంగా గడిచే స్థితి ఏర్పడింది. ఎన్నో కుటుంబాలను నిలబెట్టిన వాడు. మంచితనం, నిష్కపటం తప్ప మరో లోకం తెలియని మనిషాయన. ఆయన ఆర్థిక పరిస్థితి పాడైన సంగతి తనకు తెలిసిందే. తరచూ ఆయన తనని డబ్బు సాయం అడగటం, తను ఇవ్వటం జరుగుతూండేది. ఆయన దానిని అప్పుగా భావిస్తున్నా తనకా ఉద్దేశ్యం ఏనాడూ లేదు. తీసి కెళ్ళిన సొమ్ము తిరిగి ఇవ్వలేని పరిస్థితి అవటంతో అనంతయ్యగారు తనలో తను బాధపడు తున్నారన్న సంగతి తను గ్రహించక పోలేదు. ఒకోసారి ఇంతో అంతో డబ్బు అవసరమై తనను అడగాలని వచ్చి, అడగలేక సంశయిస్తూ ఉండి పోయిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఆ కారణంగానేమో, తరచూ ఇంటికి వచ్చే ఆయన చాలా మట్టుకు రావటం తగ్గించు కున్నాడు. బహుశా ఇంటి అద్దె విషయంలో పరిస్థితి విషమించడంతో ఆ రోజు అనుకోకుండా కంటబడిన ఆ డబ్బులో కొంత తీసుకొన్నాడాయన.

అతి నిస్సహావస్థలో ప్రతి మనిషిలోనూ, అతనెంత ఉత్తము డైనా – ఆ బలహీనత మెదులు తుందేమో....

ఎంత ఆర్థిక ఇబ్బందిలో ఉండక పోతే ఆ పని చేస్తా డాయన! తను కలిగి ఉన్నప్పుడు ఎందరికో ధన సహాయం చేసిన ఆయన, ఆపని చేసాడంటే – తనగత జీవితాన్నీ, తన ఆశయాలనూ, తన స్వభావాన్నీ తను గుర్తించ లేనట్టి స్థితిలో ముంచివేసిందేమో అతని లేమితనం. కష్టాల రాపిడిలో నలుగుతున్న ఆ వృద్ధుడి వ్యక్తిత్వం ఆక్షణంలో చలించి పోయిందేమో .... నెలవు తప్పిందేమో.....

కాకపోతే 'అనంతయ్యగారు' దొంగతనం చేయటమా? ఒక లక్షాధికారి తనకోసం గాక ఎవరికోసమో ఒకరూపాయి దొంగిలించినట్లుంది– ఆ వ్యవహారం.

తన దృష్టిలో అనంతయ్యగారు చేసిన 'ఆ పని' ఆయన పెద్ద తనానికి ఏ లోపాన్నీ కలిగించ లేక పోయింది. ఒక వేళ ఏదైనా మచ్చ కలిగినా అది చంద్రునిలోని మరకలాంటిదే!

అనంతయ్య గారి లాంటి వారు అక్కడక్కడా ఉంటారు. నిస్వార్థంతో, మానవత్వంతో తమకున్న దంతా లోకంపాలు చేస్తారు. లేమినెత్తిన పడినాక నిస్సహాయ స్థితిలో కాలం గడుపుతారు. ఒకవేళ వారు ఏదైనా తప్పు చేసినా వేలెత్తి చూపించే సాహసం తనలాంటి వారికి చాలదు. అంతటి అర్హత తమకు లేదుకూడా.

అందుకేనేమో ఆయన విషయంలో వసంతకు అబద్ధం చెప్పినా మనసు కది వెలితిగాలేదు.

కాస్త బుర్ర ఉపయోగించి భార్య తొందరపాటును దిద్ద గలిగి నందుకు శేఖరం హాయిగా నవ్వుకున్నాడు.

సీరియల్

శత్రుసంహారం

లల్లాదేవి

(గత సంచిక తరువాయి)

ఇంతవరకూ సాగిన కథ:-6 చైనా యుద్ధంలో అనువులు బాసి పరమవీరచక్ర అవార్డు అందుకున్న మహేష్‌చంద్ర కొడుకు రాహుల్ వైమానిక దళంలో పైలట్‌గా చేరతాడు. తల్లి, భార్య కారు ప్రమాదంలో మరణిస్తారు. కుమార్తె సుషుమ్న ఆడుకుంటున్న ఎలక్ట్రానిక్ పరికరం గురించి మరదలు తన్వి ని ఆరా తీస్తాడు రాహుల్. అటువంటి పరికరం మూలంగానే సంపత్ మాస్టారి కుటుంబం విచ్ఛిన్నమైందని తెలుసుకున్న రాహుల్ తన కుటుంబ సభ్యుల మరణానికి సంబంధించిన కేసు వివరాలను సేకరించే ప్రయత్నం చేస్తాడు. సుషుమ్న దగ్గరున్న పరికరం మాయమవుతుంది. సెలవు అనంతరం తిరిగి డ్యూటీలో చేరేందుకు సిద్ధమవుతాడు రాహుల్. కారు ప్రమాదం గురించి ఎ.ఎస్.పి. కొన్ని వివరాలు అందజేస్తాడు.

"ఎక్కడికి సార్ మఫ్టీలో బయలుదేరారు" ఓ సి.ఐ. పలకరించాడు. చాల ఇబ్బందిగా చూచాడు ఎ.ఎస్.పి కారంత్..

"సర్వీస్‌లో నువ్వు ఎంతకాలం నించి ఉంటున్నావు?"

"పదమూడు సంవత్సరాలయింది సార్"

"ఒక పోలీసాఫీసర్ మఫ్టీలో ఉన్నాడంటే అందుకొక కారణ ముంటుంది. నువ్వు గుర్తించినా పలకరించకూడదు. పబ్లిక్ ప్లేస్‌లో నన్ను ఇలా అడగటం నీ తప్పంటావా? లేదా?" అన్నాడు కారంత్.

సి.ఐ. ముఖం రూపాయి బిళ్ళంత అయిపోయింది.

"సారీ సర్!" అంటూ ప్రక్కకు తప్పుకున్నాడు. కారంత్ నేరుగా ఐ.ఎ.ఎఫ్. వారి రిసెర్చి సెంటరుకు చేరుకున్నాడు. అది చాల పెద్ద భవనం. దానిలో చాల విభాగాలున్నాయి. అయిదంతస్థులు!

ఒక్కో విభాగానికి ఓ ఛీఫ్ ఇంజినీర్ ఆధిపత్యం! అందరి మీద ఓ డైరెక్టర్ కూడ ఉన్నారు. వారెవ్వరి దగ్గరకు పోలేదు కారంత్. గోళ్ళకి చెదిరిపోయిన నెయిల్‌పాలిష్ను సరి చేసుకుంటున్న ఓ అమ్మాయి దగ్గరకు పోయాడు. నాన్ టెక్నికల్ విభాగంలో టైపిష్టు! తన దగ్గరకు ఓ వ్యక్తి రావటం గమనించి చేసుకుంటున్న పని ఆపేసి అందంగా నవ్వింది. "వాట్ కెన్ ఐ డూ ఫర్ యూ సర్!" అంది.

"మీతో కాసేపు మాటాడాలని వచ్చాను. బిజీగా ఉన్నారా?"

"అది నాకు సంబంధించిన విషయమైతే నిరభ్యంతరంగా మాటాడవచ్చు."

"మీ డిపార్టుమెంటులో మీకు సంబంధించని విషయాలు కూడ ఉంటాయా?"

"అలా కాదు. మీరెందుకు వచ్చారో స్పష్టంగా చెప్పండి."

"మీరు చాల కటువుగా మాటాడుతున్నారు. చాల సిన్సియర్ అనుకుంటాను."

"నాకు సర్టిఫికెట్ ఇచ్చేందుకు వచ్చారా? ఇహ దయచెయ్యండి."

"కోపంలో కూడ మీరు చాల అందంగా ఉన్నారు."

"మిష్టర్! మైండ్ యువర్ ఓన్ బిజినెస్."

"తిట్టినా మీ దగ్గరే వినాలి ఇంగ్లీషు ఉచ్చారణ! ఆహా! వండర్‌ఫుల్!"

"ప్లీజ్! డోంటాక్ రబ్బిష్! నన్ను నా పని చూసుకోనిస్తారా?"

"నెయిల్ పాలిష్ వేసుకోవటం పూర్తి అయింది కదా!? అద్దంలో ఐబ్రోస్ సరిచేసుకుంటారా? రెప్పలకు మస్కారా వేసుకుంటారా? మీరు వేసుకున్న డ్రస్‌కి పింక్ కలర్ మస్కారా అయితే కరెక్ట్ మాచింగ్!"

"బాయ్! ఇతన్ని బయటకు తీసుకుపో!"

"సరే కాస్సేపు మాటాడకుండా కూచుంటాను కాస్సేపేలెండి. మీ వంక అదేపనిగా చూడాలనిపిస్తోంది."

"మిష్టర్! ఆఫీసుల్లోకి చొరబడి నీలా మాటాడేవారిని ఏం చేస్తారో తెలుసా?"

"బయటకు గెంటేస్తారు. అంత పరిస్థితి వస్తే నేనే వెళ్ళిపోతాను."

"ఊరికే గెంటరు. పోలీసులు అని ఉంటారు తెలుసుకదా!?"

"పోలీసులా? అంటే ఎవరు? వాళ్ళు యమభటులా?"

"తెలుసుకుంటావు. అలాగే కూర్చో" అంటూ లేచి వెళ్ళి టెలిఫోన్ అందుకుందా అమ్మాయి. ఒన్ డబుల్ జీరో డయల్ చేసింది. "ఓ రోమియో ఇక్కడ నానా అల్లరి చేస్తున్నాడు. మీరు వెంటనే రావాలి" అడ్రస్ కూడ ఇచ్చింది.

"పోలీస్ రిపోర్టు యిచ్చి వచ్చారా?"

"ఇలా చేసే వాళ్ళని రిపోర్టు ఇవ్వక ముద్దెట్టుకుంటారా మిష్టర్?"

"ఆ రెండోపని చేస్తే చాల సంతోషిస్తాను."

"యూ బ్రూట్!" చెంప దెబ్బ ఇచ్చేయను చేయి ఎత్తిందామె!

" చేయి అలాగే వుంచండి" లేచి నిలబడ్డాడు. పరిశీలనగా చూచాడు.

"పోలీసులు మరెంత సేపట్లో వస్తారు?"

"మరో అయిదు నిమిషాల్లో!"

"ఈలోగా మూడు కిలోమీటర్ల దూరంలో ఉంటాను. నేను వచ్చిన పని పూర్తి అయింది. థాంక్యు వెళ్ళిపోతున్నాను."

"ఏమిటి నువ్వు వచ్చిన పని?" చిత్రంగా

చూచిందామె.

"ముంజేయికి కొంచెం పైగా దంత చేయి క్రిందుగా ఓ పుట్టుమచ్చ ఉందికదా! అది చూచేందుకే వచ్చాను" ఆమె ముఖం పాలిపోయింది. జాకెట్ చేతి అంచులు పైకి లాగి చూచుకుంది.

అక్కడున్న పుట్టుమచ్చ తనకే సరిగా జ్ఞాపకం లేదు. ప్రపంచానికి ఎలా తెలిసి పోయిందో మరి? ఆమె కంగారుపడింది.

"ఎవరు నువ్వు? పుట్టుమచ్చతో నీకేమిటి పని?"

"కొద్ది రోజుల క్రితం ఇక్కడో దొంగతనం జరిగింది తెలుసుకదా!"

"దానికి నాకూ ఏమిటి సంబంధం?" ముఖంలో భయం.

"ఇలాంటి పుట్టుమచ్చ ఉన్న వ్యక్తి ద్వారా ఆ దొంగతనం జరిగిందని నాకు ఇన్ ఫర్ మేషన్! మా సంస్థ యజమానికి నీతో చాలపనుంది!"

"అలాంటి విషయాలు నాకేమీ తెలియవు."

"నేరం రుజువు అయాక బుకాయిస్తా వెందుకు. పోలీసులు వస్తున్నారా? అయితే రానివ్వు" అన్నాడు నింపాదిగా.

"వస్తే ఏం చేస్తానంటావు?"

"నా వాదన కూడ వినిపిస్తాను. ఏది నిజమో వాళ్ళే తేలుస్తారు."

"ఇదెక్కడి సంతబాబూ! నాకు తద్దినమయ్యావు. ఆ దొంగతనంతో నాకు సంబంధంలేదు. కాని పోలీసులు ఆ కేసులో ముద్దాయి అని అనుమానించాక అంత తేలిగ్గా ఒదులుతారా?"

"దొంగతనం చేసిన వారిని ఎవరూ తేలిగ్గా వొదలరు."

"బాబూ! శ్రీ మహాదేవి అలయన్స్ సంస్థ యజమాని చాల పొరపాటుగా ఆలోచి-



ఫరా ఫలహారం

శరీరం అదే పనిగా పెరిగిపోతున్న 'ఫరా' డైటింగ్ మొదలెట్టిందట. మరి శరీరం పెరిగిపోతే సినిమాల్లో కాల్‌షీట్లు దెబ్బతినవూ! అంత పనీ అయిందట... ముకుల్ అనంద్‌తో ఏం గొడవ పెట్టుకుందో ఏమో.. 'ఖుదా గవా' చిత్రంలో అవకాశం కోల్పోయిందట. అలాగేగుల్షన్ అరోరా తీసే చిత్రం 'దీవానా ఆశిక్'లో కూడా ఫరాకి ఛాన్స్ పోయిందట.

మరి డైటింగ్ చేయిమంటే చేయలేదని వారికి కోపం వచ్చి పంపించేశారో లేక 'యింకేదైనా' గొడవలున్నాయో.... బయటికి పొక్కటం లేదు. పాపం ఫరాదుస్థితి ఏం చెప్పాలి.....ప్చ్!



స్తున్నాడు. ఈ విషయం నాకేమీ తెలియదు" అంటూండగా పోలీస్ కంట్రోల్‌రూం నించి ఇద్దరు పి.సి.లు వచ్చారు.

మఫ్టీలో ఉన్న కారంత్‌ని గుర్తు పట్టారు. పోలీసు భాషలో అతడు అందించిన సంకేతాన్ని అందుకున్నారు.

"మీరు ఎవరిమీద రిపోర్టు ఇవ్వాలనుకుంటున్నారు?" వాళ్ళు అడిగారు.

ఆమె క్షణం ఆలోచించింది. కదిలిస్తే ఈ ప్రస్తావన అంతా వాళ్ళముందు బయట పెట్టేస్తాడు. సంబంధం లేకపోయినా ఒక పెద్ద కేసులో తన పేరు విన్పించటం ప్రమాదకరం. చివరిలో తాను క్షేమంగానే బయటపడవచ్చు. కాని ఆ తీర్పు వచ్చేలోగా చాల ఇబ్బందికరమయిన పరిస్థితులు ఎదుర్కోవాలి! అతని పేరు ఎత్తేందుకు భయపడిందామె.

"సారీ! మీకు ట్రబుల్ ఇచ్చాను. అతను వెళ్ళిపోయాడు" అంది. కారంత్ ఇచ్చిన సంకేతాన్ని అందుకుని ఓ వార్నింగ్ చెప్పి వెళ్ళిపోయారు.

"మీరు నా పేరు చెప్పిఉండాల్సింది" అన్నాడు కారంత్.

"ఏమిటీ సంత? ఎందుకొచ్చిన తద్దినం. ఈ విషయం నాకేమీ తెలియదని కైలాష్ ఛద్దా గారికి చెప్పు! స్పేర్ కాంట్రాక్టు తీసుకున్నప్పుడు వాటిని సప్లై చేసేటప్పుడు జాగ్రత్త ఉండాలి. అంతేకాని కొంపలు మునిగాక ఇలా ఎవరో ఒకరిమీద విరుచుకుపడటం ఏమాత్రం బాగోదు" అన్నదామె.

శ్రీ మహాదేవి అలయెన్స్ సంస్థ, కైలాష్ ఛద్దా అనే మాటలు కారంత్ మనసులో ముద్రించబడినాయి. మనసు లోలోపల ఆమెకు ధన్యవాదాలు చెప్పుకున్నాడు.

ఈ దొంగతనం వెనుక ఓ పెద్ద సంస్థకు ప్రమేయం, దానిలో ఒక ప్రముఖ వ్యక్తి హస్తం కూడ ఉన్నాయని అతనికి అర్థమయింది.

"అలాగే చెప్తాను. కాని ఈ దొంగతనంతో ప్రమేయం లేదంటారు?"

"నాకెలాంటి ప్రమేయం లేదు. నమ్ము నమ్ము!"

"నీ ముఖం చూస్తుంటే నమ్మ బుద్ధి అవుతోంది. సరే వస్తాను."

"కాని ఈ ముంజేయి మీద మచ్చ సంగతి?" ఆమె ఇంకా ఏదో అడుగుతూ ఉండగానే కారంత్ వెలుపలకు వచ్చేశాడు.

ఇహ రానున్న కాలంలో తాను కొండతో ఢీకొనబోతున్నట్లుగా అర్థమయింది. శ్రీ మహాదేవి అలయన్స్ సంస్థ తన పరిధిలో లేదు. అయితే ఆ సంస్థ గురించి ఎన్నో మంచి వార్తలు తాను విన్నాడు. అది మల్టీ నేషనల్ వ్యాపారకూటమి! దానికి సాటిరాగల వ్యాపారాలు భారతదేశంలో ఎందరికో లేవు. కొందరికే ఉన్నాయి.

ఇహ తాను సముద్రంలో నీళ్ళను తోడిపొయ్యాలి! సముద్రంలో మునిగిపోయిన సూదిని వెదికి తియ్యాలి! అయినా ఇది అసాధ్యం అనుకోవటం పోలీసు వృత్తికే తలవొంపు. ఎంత పెద్దపని అయినా ప్రారంభించాలి! ఎంత ప్రమాదకరమయినా ముందుకే పోవాలి. అనుమానం వున్న చోటున ఆధారాలు లేకున్నా శూన్యంలోంచి అయినాసరే అన్వేషణ మొదలు పెట్టాలి! కొనసాగించటం పూర్తి చేయటం తనవంతు కాకపోవచ్చు. అది మరొకరివల్ల సాధ్యం కావచ్చు. కొండను ఢీకొనటమే అయినా అది వృత్తి ధర్మం. తప్పదు.

కారంత్ పూర్తిగా ఆలోచనలో తలమునకలయ్యాడు. అతనికి తెలియకుండానే కంట్రోల్ రూంకి చేరుకున్నాడు.

తాను క్రొత్తగా రిక్రూట్ అయినవాడు. ఈ విషయంలో ఎస్. పి. సలహా తీసుకోవటం మంచిదని తోచాక ఆలోచనల వేడి కొంత తగ్గింది.

సాయంత్రం ఏడు గంటలు! చాల ఆహ్లాదకరమయిన వేళ ఎస్. పి. వచ్చారు. చాల ఉల్లాసంగా ఉన్నట్లు కన్పించారు.

"సర్! విమాన ప్రమాదంలో క్రొత్త విషయాలు తెలుస్తున్నాయి."

"ఇది సాంకేతిక కారణాలను వివరించాల్సిన కేసు! ప్రభుత్వం చాల ఆసక్తితో ఉంటుంది. జాగ్రత్తగా ఆలోచించి అడుగు వెయ్యాలి."

"ఐ.ఎ.ఎఫ్ వారి రిసెర్చి సెంటరుకు వెళ్ళాను."

"వారినించి ప్రభుత్వానికి రిపోర్టు అందేవరకూ మీరు మౌనంగా ఉండాలి."

"అసలు రిపోర్టు అందే అవకాశమేదీ లేదు సర్!"

"ఈజిట్? అలా ఎందుకు జరుగుతోంది?"

"క్రూబాక్స్‌నించి ఇండికేటర్‌ని సేకరించ గలిగారు. దాన్ని పరిశీలన కోసం రిసెర్చి సెంటర్‌లోని ఛీఫ్ ఇంజనీర్ల బృందానికి అప్పగించారు. కాని దురదృష్టవశాత్తు అది దొంగిలించారు."

"దొంగతనమా? అది మరెవరికి పనికి వచ్చే వస్తువు కాదు. ఈ దొంగతనం వెనుక మోటివ్ ఏదైనా ఉందా?"

"రిపోర్టు తయారు కాకుండా చేసేందుకు ఎవరో ఈ ఘనకార్యం నిర్వహించి ఉంటారు. కారణం లేకుండా జరగదు సర్!"

"రిపోర్టు వచ్చినందువల్ల ఎవరికి నష్టం! వారే చేసి ఉంటారు."

"జరిగిన విమానప్రమాదం ఒక కుట్ర అయితే ఇండికేటర్‌ని కూడ వారే దొంగిలించి ఉండాలి. సాంకేతిక లోపాల వల్ల కారవెల్లి పడిపోయి వుంటే విడిభాగాలు సప్లయిచేసే కాంట్రాక్టర్లు వందకోట్ల రూపాయలు నష్టపడిపోతారు. అంతేకాక వారి సంస్థకి కాంట్రాక్టులు అన్నీ రద్దు అవుతాయి. వారయినా ఈ దొంగతనం చేయించి ఉండవచ్చు."

"కాని అంత పెద్ద సంస్థల వెనుక చాల గొప్ప వాళ్ళుంటారు."

"ప్రమాదంలో చనిపోయిన వాళ్ళు కూడ గొప్పవాళ్ళే! విద్యా సాంకేతిక వ్యాపార రంగాలలో చాల ప్రముఖులు!"

"ఆ కాంట్రాక్టర్స్ ఎవరో తెలుసుకు-

న్నారా?"

"శ్రీ మహాదేవి అలియెన్స్ సంస్థ" ఆ పేరు వింటూనే మౌనంగా అయిపోయారు ఎస్. పి. కేసుని ముందుకి తీసుకుపోవాలన్న ఆయన ఉత్సాహమంతా క్షణంలో నీరుకారి పోయింది.

"చూడు మిష్టర్ కారంత్! అలయెన్స్ సంస్థ యజమాని ఓ పార్సీ! అతనికి అండగా ఉన్న కైలాష్ ఛద్దా యుగంధరుడు. దేవిప్రసాద్ వ్యాపారవేత్తగానే కాదు, వ్యక్తిగా చాల ప్రముఖుడు.

అతడు చాల మంచివాడని ప్రజలలో నమ్మకముంది. అతను ఓ గొప్ప తాత్వికుడని ప్రజల నమ్మకం.

అతని నడవడిక వేష భాషలు అలానే ఉంటాయి. ఒక కోటీశ్వరుడు అనుభవించే వైభవమంతా వొదిలేసి విరాగిలా కన్పిస్తాడు. ఒక చేతిలో జపమాల! మరో చేతిలో అవెస్తా గ్రంథం ఉంటాయి. పూర్తి ఆధారాలు దొరకనిదే వారిమీద నువ్వేలాంటి ఆరోపణ చేయకూడదు. మన అధికారుల్లో కూడ అతని భక్తులున్నారు. ఈ కేసు నడపటమంటే కత్తిమీద సాము అని గుర్తుంచుకో!" అంటూ తన హెచ్చరికను వినిపించాడు ఎస్. పి.

"అలాగే సర్! అతను ఎంత గొప్పవాడయినా అనుమానితుడు అయినప్పుడు ఒక కన్ను వేయటమే మన డిపార్టుమెంట్ విధి! దేవి ప్రసాద్ నిర్దోషి అయితే నేనూ గౌరవిస్తాను" అన్నాడు కారంత్.

ఎస్.పి అతని పట్టుదలను అభినందించాడు.

అప్పటికే చాలసార్లు రింగ్ అయింది టెలిఫోన్! కారంత్ రిసీవర్ అందుకున్నాడు. తీయని కంఠం విన్పించింది.

"ఎ.ఎస్.పి. కారంత్‌గారితో నేను మాట్లాడాలి."

"కారంత్‌నే మాట్లాడుతున్నాను. ఎవరు మీరు?"

"మీకు శ్రేయోభిలాషిని."

"పేరు లేదా?"

"చాల అందమయిన పేరే ఉంది. కాని ఇప్పుడు చెప్పను."

"పోలీసులతో చెలగాటమాడుతున్నావా?"

"నువ్వే పాములతో ఆడుకుంటున్నావు."

"వాట్ డు యు మీన్" కారంత్ కన్నులు ఎర్రబడ్డాయి.

"అవును, ఐ.ఎ.ఎఫ్ వారి రిసెర్చి సెంటర్‌కి ఎందుకు పోయావు?"

"ఏమిటా పిచ్చి ప్రశ్న? అసలు నువ్వెవరు?"

"తెలుస్తుందిలే తొందరపడకు. నీ మంచికోరి చెప్తున్నాను."

"నా మంచి నాకు తెలుసు! నువ్వు చెప్పదలుచుకున్నదేమిటి?"

"నువ్వు ప్రాణాలతో ఉండటం నీకు నీ వాళ్ళకి మంచిది కదా!"

"షటప్! ధైర్యముంటే నా ముందుకి వచ్చి చెప్పు"

"తప్పనిసరి అయినప్పుడు అలాగే చేస్తాను. ఎవరూ ఆలోచించని ఆ ఇండికేటర్ గురించి నువ్వెందుకు ఆలోచిస్తావు?"

"హౌ డేర్ యూఆర్! ఆడపిల్లవై ఉండి పోలీసులతో పంతాలా?"

"ఏం మిష్టర్! ధైర్యసాహసాలు మగాళ్ళకే ఉండాలా?"

"సాహసముంటే నేరుగా వచ్చి చెప్పాలి"

"నువ్వింతటితో ఆ సంగతి వొదిలేయ-

కపోతే రావాల్సి వస్తుంది. వస్తాను. కాని నేను వచ్చాక అక్కడ మిగిలేదేమీ ఉండదు. బూడిదకుప్ప అవుతుంది."


"కంట్రోల్ రూం మీద దాడి చేస్తావా?"

"అవుసరమైతే తప్పదుగా మరి! నీ మంచికోరి చెప్తున్నాను. ఆ ఇండికేటర్ గురించి నువ్వు మర్చిపోవాలి."

"అది అసంభవం!"

"సంభవమే అని నేను చెప్తున్నాను. అయినా మంటల మీదికి పరుగెత్తే మిడతలా ఉన్నావు. నీ ఖర్మ నీది! నా మాట వింటే బ్రతుకుతావు. లేకపోతే నీ తలరాతల్ని చెరిపేస్తాను."

టెలిఫోన్‌లో ఒక ఆడపిల్ల అలా బెదిరించటం తలవొంపుగా అనిపించింది. రిసీవర్‌ని విసరికొట్టాడు కారంత్!



"ఏమయింది?" నవ్వుతూ అడిగాడు ఎస్.పి.

"టెలిఫోన్‌లో ఓ ఆడపిల్ల బెదిరింపు సర్! నేను లొంగుతానా?" పట్టరాని కోపంతో బుసలు కొట్టాడు ఎ.ఎస్.పి.

పై అధికారిముఖంమీద నవ్వు ముద్ర చెరిగిపోలేదు. యువ పోలీసు అధికారి ఆవేశంచూచి ఆయనకు మరింతగా నవ్వు వచ్చింది.

"యంగ్‌మాన్! లుక్! ఇలాంటివి చాల జరుగుతుంటాయి. వీటికి మేము బాగా అలవాటు పడిపోయాం. మనం ఏమి చేయలేమని చూస్తూ ఊరుకోవాలని నేను అనను. కాని ఆవేశం అనవసరమంటాను.

ఇలాంటి నేరాలగురించి వినటం క్రొత్త కాబట్టి నీకు ఆవేశం కలగటం సహజం. ఆవేశపడటం అనవసరమని తెలుసు నాకు. దానివల్ల ప్రయోజనంలేదు. అందరూ చూస్తూండగా పట్టపగలు నడిరోడ్డుమీద హత్యచేసిన నేరస్తుడు బోరవిరుచుకుని నలుగురిలో తిరగగలడు.

అది చూచి ఆవేశపడి ఏం చెయ్యాలి! ఆ విషయాన్ని పట్టించుకోవాలంటే పరిస్థితులు అనుకూలించవు. సిద్ధాంతాలు వేరు. ఆవేశాలు వేరు. వాస్తవాలు మరోవిధంగా ఉంటాయి.

రక్తపు మరకలతో నేరస్తుణ్ణి పట్టుకున్నా కోర్టులో కేసు దాఖలు చేయలేని పరిస్థితులుంటాయి. అతన్ని వొదిలేసి యింట్లో నిద్రపోతున్న నిర్దోషిని తీసుకువచ్చి ఆ కేసులో ఇరికించాల్సిన ఒత్తిడులుంటాయి. ఇదంతా నిన్ను నిరుత్సాహ పరిచేందుకుకాదు. ఆవేశపడటం అనవసరమని నీకు అర్థంకావాలి! ఆ సంస్థ పేరువిన్న తరువాత నువ్వు కాని నేనుకాని ఈ కేసు విషయంలో ఏమి చేయలేమని అనిపిస్తోంది. అయినా నువ్వు ప్రయత్నించు.

ఫలితాలు ఎలా ఉంటాయో చూచి తెలుసుకుందాం అన్నాడు.

"సర్! కొందరు వ్యక్తులకేకాదు. మొత్తం దేశానికి నష్టంవాటిల్లే సంఘటన జరిగింది. దాని వెనుక కుట్ర ఏమిటో వెలికితీసి నేరస్తులకి శిక్షపడేలా చేయటం మనవిధి! కొంత సమాచారం వచ్చింది. కొన్ని అనుమానాలు రేకెత్తాయి. వాటిని అలా వొదిలేసి ఊరుకోవటం నా అంతరాత్మ అంగీకరించని పని! ఈ పరిశోధన కొనసాగించాలని నేను అనుకుంటున్నాను."

"నీ వెనుక మన డిపార్టుమెంట్ అంతా ఉంటుంది. గోఎ హెడ్!" అక్కడనుంచి కదిలివెళ్లి పోయాడు ఎస్.పి.

కారంత్ చాలసేపు ఆలోచిస్తూ ఉండిపోయాడు. ఈ నేరపరిశోధనలో ఎటువంటి కష్టనష్టాలు ఎదురయినా ముందుకే పోవాలని తీర్మానించుకున్నాడు. ముందు అలయన్స్ సంస్థని చూడాలి!

వెంటనే బయలుదేరి సి.బి.ఐ. వారి కార్యాలయానికి పోయాడు. ఓ అధికారికి తనను పరిచయం చేసుకున్నాడు. అతని సాయంతో విమాన ప్రమాదం తాలూకు ఫైలు తెప్పించాడు.

అప్పటికి రహస్యంగా సి.బి.ఐ. అధికారులు నేర పరిశోధన పూర్తిచేశారు. విమాన ప్రమాదం సాంకేతిక లోపంవల్లకాని, పైలట్ ఏదైనా పొరపాటు చేయటంవల్లకాని జరిగి వుండవచ్చు. మరొకరికి ఈ ప్రమాద సంఘటన బాధ్యత అంటకట్టటం భావ్యంకాదు.

ఏదిఏమైనా విచారణ కమిటి రిపోర్టు పరిశీలించేవరకూ తీసుకోవలసిన తక్షణ చర్యలు ఏమీ లేవు అని వ్రాసి ఉంది.

ఈ మాత్రం పరిశోధనకి కేసు సి.బి.ఐ.కి అప్పగించాల్సిన అవుసరమే లేదు. సాధారణ ప్రజలందరూ అనుకుంటున్న అభిప్రాయమే అది!

"సర్! మీ పరిశోధన ఇంతవరకే జరిగిందా ?"

"అవును. స్పష్టంగానే వ్రాసిఉంది కదా!"

"దీనివెనుక ఒక కుట్ర ఉందని మీరు అనుమానించలేదా"

"కుట్ర అని అనుమానించేందుకు ఆధారాలుకావాలి కదా?"

"కూలిపోయిన కారవెల్లినించి సేకరించిన క్రూబాక్స్‌లోని ఇండికేటర్‌లోనే కదా సాక్ష్యాలు దొరుకుతాయి."

"దానిమీద పరిశోధన జరిపేందుకు ఒక ఛీఫ్ ఇంజనీర్స్ దళాన్ని నియమించింది ప్రభుత్వం. వారు రిపోర్టు పంపేవరకూ మేము కల్పించుకునేందుకు వీలుకాదు మరి!"

"ఆకమిటీ రిపోర్టు పంపే అవకాశం లేదు సర్"

"ఆ విషయం మీరెలా చెప్పగలరు?"

"నేను స్వయంగా వెళ్లి తెలుసుకున్నాను. ఇండికేటర్ ఐ.ఎ.ఎఫ్. వారి రిపేర్ల కార్యాలయం నించి దొంగిలించబడింది."

"ఇలా జరిగిందని వారు నివేదిక పంపాలి. అప్పుడే మా పని!"

"అది దొంగిలించబడిన సంగతి పోలీసులకు రిపోర్టు యిచ్చారు."

"అయితే ఆ సంగతి వారే చూచుకోవాలి"

"ఇంతటితో ఆ ఫైలు మూతపడినట్లే అనుకోవాలా?"

"మాకు సంబంధించినంతవరకూ అంతే!'

"అప్పుడు ప్రజలకు వాస్తవాలు తెలిసే అవకాశాలు లేకుండా పోతాయి."

"మీరు చెప్పేది నిజమే కావచ్చు. అందుకు మాబాధ్యత లేదు."

"ఇలా కమిటీలు,మరోవంక సి.బి.ఐ. పరిశోధన, ఇంకొక వంక లా అండ్ ఆర్డర్ డిపార్టుమెంటు! మూడు శాఖలకు కేసులో ప్రమేయం కల్పించింది రాజ్యాంగమే! మరి ఈ మూడు శాఖల మధ్య సమన్వయం కూడా ఉండాలి కదా!"

"అందుకోసంమీరు కృషి చేస్తానంటే మాకు అభ్యంతరం లేదు." అతని ముఖంలో పరిహాసం తాలూకు భావాలు కన్పించాయి.

కారంత్ కి ఒళ్లు మండిపోయింది. ఈ పరిస్థితి ఇంతేనా? లేక కావాలనేవాళ్లంతా ఇలా చేస్తున్నారా? ఏమిటీ అవ్యవస్థ?? అతని ఆలోచనలు బాధాకరంగా అయినాయి.

"సర్! రిసెర్చి కార్యాలయం వారు వస్తువుపోయింది అని చేతులు దులుపేసుకొని కూర్చున్నారు. మీరు నివేదిక రాలేదని చేతులు ముడుచుకు కూర్చున్నారు. వస్తువు ప్రాధాన్యతను మాకు వ్రాతపూర్వకంగా ఎవరూ వివరించలేదని పడకనబెట్టి నిద్రపోతున్నారు లా అండ ఆర్డర్ వారు. మరి ఈ పరిస్థితిలో ఈ సమస్య తేలేది ఎలా?" అన్నాడు.

సి.బి.ఐ. అధికారి ఎదుట ఈ మాటలుఅనకముందే కారంత్ మనసులోని ఆ వేదాన్ని అర్థం చేసుకున్నాడు.

ఇదంతా అతడు అనవసరంగా తీసుకుంటున్న శ్రమ అన్పించింది. రాజ్యాంగం ఆధారంగా అనేక సమస్యలు సృష్టి అవుతాయి. అందుకు బాధ్యత ప్రభుత్వానిదే! ప్రభుత్వం ఈ విషయంలో ఎందుకు సరయిన నిర్ణయాలు తీసుకోలేదు అని అడిగే అధికారం ప్రజలకు ఉంటుంది. కాని ప్రభుత్వ అధికారులకు ఉండదు.

అధికారులు నేరుగా సమస్యలలోకి వెళ్లిపోయి త్వరగా సత్ఫలితాలను సాధించాలంటే రాజ్యాంగం అందుకు అనుమతించాలి. అధికార వికేంద్రీకరణ పేరుతో మూడు వ్యవస్థలకు ఈ కేసులో ప్రమేయం కల్పిస్తోంది రాజ్యాంగం.

ఎవరు పరిష్కరించాలి?

"చూడు బ్రదర్! కేసు విషయంలో మనకి ఆసక్తి ఉండవచ్చు. త్వరగా తెమిల్చి వేయాలన్న ఉత్సాహం ఉండవచ్చు. నేరస్తుల్ని ప్రభుత్వానికి పట్టియిచ్చి ప్రజలకు మేలు చెయ్యాలన్న మంచి ఆలోచన మనకు ఉండవచ్చు!

కాని మనం చేసే ప్రతిపనికి కొన్ని పరిధులుంటాయి. వాటిని దాటివెళ్లామనుకో! నేరస్తులు వారు కాదు. మనమే నేరస్తులం అవుతాము. అందువల్ల ఎవరి పరిధుల్లో వారు ఆలోచించటం మంచిది అంటూ సలహాలాంటి హెచ్చరిక చేశాడు సి.బి.ఐ. అధికారి. కారంత్ కి మరో క్షణమయినా అక్కడ ఉండాలనిపించలేదు.


"అలయన్స్ సంస్థలోనే ఇది తేల్చుకోవాలి" అనుకున్నాడు పట్టుదలగా.

(ఇంకా ఉంది)

రిక్రియేషన్

ప్రజలకు
ఫలహారశాల్లూ
పేకాట క్లబ్బులూ!
ప్రజాప్రతినిధులకు-
పార్లమెంటూ
అసెంబ్లీలూ!

-భూస అప్పలరెడ్డి



తేడా

"మా అమ్మాయిది ఎమ్మే!
అచ్చం శ్రీదేవియే!
చకచకా పన్జేస్తుంది!
ఇంకా కట్నం ఎందుకూ?"
అని గొప్పగా చెప్పే ఆ నోరే
"మీ అమ్మాయి చదివితే
మా కిచ్చేస్తుందా?
అందంగా వుంటే
కొరుక్కు తింటామా?
పనులు బాగావస్తే
భర్తను సుఖపెడుతుంది! అంతే!
మేమెందుకు కట్నం తగ్గించాలి?"
అంటుంది మరో మారు!

– నారంశెట్టి ఉమామహేశ్వరరావు

కొత్త రచయితల
"వర్క్‌షాప్"
ముగింపు తేది : 27-7-89

ఆంధ్రసచిత్రవారపత్రిక

కొత్త రకం కథల పోటీ!

కథకో రూ. 100 కథకో రూ. 100 అట్లా వారం వారం లెక్కలేనన్ని "వంద" రూపాయిల బహుమతులు!

★ మీరు కొత్తగా రచయితలవ్వాలనుకుంటే యిదో "వర్క్‌షాప్"

★ 'టాపిక్' మేమేయిస్తాం! దాని మీద రెండున్నర అర తావులు మించకుండా విడి విడి పంక్తులలో చిన్న కథలు అల్లి పంపాలి.

★ ఎంపికైన కథలు వీక్లీలో పడతాయి. పడ్డ కథకి 100 రూపాయిలు బహుమతి అందుతుంది!

హనీమూన్ చలో!

ఇదండీ టాపిక్! దీని మీద కథ అల్లి యీ దిగువ కూపన్ పూర్తి చేసి పంపాలి! పేరు చిరునామా హామీవగైరా నింపాలి. జత చేసి కథతో పాటు పంపాలి! రచనలు తిప్పి పంపబడవు.

★ కూపన్ నింపడం వల్ల మీకు గల ప్రయోజనం?- ప్రతి 50 కూపన్‌లను "లక్కీ డిప్" తీసి కథ పడ్డాపడకపోయినా- 6 మాసాల చందా బహుమతిగా వారికి 6 మాసాలపాటు వారపత్రిక పంపిస్తాము.

★ సంపాదకునిదే తుది నిర్ణయం.

-సం

ఆంధ్రసచిత్ర వారపత్రిక "వర్క్‌షాప్" కూపన్

టాపిక్ : హనీమూన్ చలో!

హామీ : రచన నా సొంతం కాపీ కొట్టలేదు.

పేరు :..

చిరునామా :..

ముగింపు తేదీ .27-7-89 ...

భూతదయ



ధనుర్మాసం నెలగంటపెట్టి వారం రోజులు అయిన తరవాతగాని ధనుర్మాసం వచ్చినట్టు నేను గమనించనేలేదు' పల్లెటూళ్ళోవున్న నాకే ఋతువుల మార్పూ, కాలగమనమూ తెలియడంలేదంటే, యిక పట్నవాసపువాళ్ళకి ఏది తూర్పో, ఏది పడమరో తెలియడంలేదంటే ఆశ్చర్యం ఏముంది?

నిజమేమరి! పల్లెటూళ్ళు పల్లెటూళ్ళు కాకుండాపోయాక, మనుషులు మానవ ధర్మాలు మరిచిపోయి యంత్రాల్లాగా బతకడం నేర్చుకున్నాక, ప్రకృతిలోమాత్రం నియతి ఏం వుంటుంది? సకాలానికి వానలు కురవకపోవడం, సకాలానికి పంటలు పండకపోవడం చూస్తూనేవున్నాం' సంవత్సరం అంతా ఎండాకాలంలాగే వుంటూంది' సామాన్యమానవుడి బతుకులోనూ నిత్యం గ్రీష్మతాపమూ, వేసవి గాడుపులే' ఈనాడు మానవ జీవితాన్ని శాసిస్తున్నది మానవత్వపు విలువలూ, ప్రకృతి దర్మాలూకాదు, ఆకలి' కేవలం ఆకలి' తిండిలేనివాడికి తిండికోసం ఆకలి' ఆ ఆకలి తీరినవాడికి యింకా డబ్బుకోసం, సుఖంకోసం, పదవికోసం, కీర్తికోసం, పుణ్యంకోసం ఎడతెగని ఆకలి' ఒకటే ఆకలి'

ఆ రోజు తెల్లవారుఝామునే తెలివి వచ్చేసింది ఎందుకో' మరి నిద్రపట్టలేదు చలిచలిగావుంటే బద్ధకంగా ఒళ్ళు విరుచుకుంటూ లేచి వీది అరుగుమీదకి వచ్చి నిలుచున్నాను ఎదురింటి బుగతగారమ్మాయి మీనాక్షి ఆ చీకట్లోనే వంగుని ముగ్గులువేస్తూంది అరుగుమీద వాళ్ళమ్మ హరికేన్ లాంతరు ఎత్తిపట్టుకొని కూతురికి సాయంవుండి, ముగ్గుపెట్టిస్తూంది దేశం అంతా నాగరీకం అయిపోయినా ఆవిడమాత్రం కూతుర్ని కట్టుదిట్టంగా సంప్రదాయపద్ధతిలో పెంచుకువస్తూంది

కె. గోదావరి శర్మ

"బాబుగోరూ, పండగపూట మా యింట్లోన కూడులేదు బాబుగోరూ. ఈ కంకులు తీసుకెల్తే అరసోలడు గింజలు రాలుతాయి బాబు. బుగతగోరు మహా-రాజులు. ఇది కాకపోతే మరో కంకి మళ్ళీ కట్టేస్తారు పిచికల కోసం. దీనితోటి ఈ పూట మేం గెంజి కాచుకుందాం అనుకున్నాను బాబూ! మేం పిచికలకన్న హీనం అయిపోయేం బాబూ!"

మినాక్షి తెల్లవారుగట్లే అంత బారి ముగ్గువెయ్యడంచూస్తే అది దనుర్మాసపు ముగ్గు కాదుకదా అని అనుమానం వచ్చింది నాకు ఇంగ్లీషు నెల, తేదీ గుర్తు తెచ్చుకుంటే డిసెంబరు ఇరవై మరింకేం? మనం గుర్తించనంతమాత్రంలో సూర్యుడు ధనుస్సులోకి రాకుండా వుంటాడా? తరవాత మకరంలోకి వెళ్ళకుండా వుంటాడా? ఈ ఇంగ్లీషు కేలండరుతో యిదే చిక్కు వచ్చిపడింది ఆ వారాలు, నెలలూ చూస్తుంటే ఏమీ తెలియదు ఆదివారం శలవన్న విషయం తప్ప! వాటి పేర్లేవీ మన వాతావరణాన్ని, మన సంప్రదాయాన్నీ సూచించేవికావు అదే మన చాంద్రమానం అయితే, తిది, వార, నక్షత్రాలని బట్టి కాలగమనాన్ని అంచనావేసుకోవచ్చు ఋతువుల మార్పుల్నిబట్టి మన జీవనవిధానాన్ని చుట్టూవున్న ప్రకృతితో అనుసందానం చేసుకోవచ్చు పూర్వం అలాగేవుండేది! మనిషి ప్రకృతికి సమీపంగా, ప్రకృతిలో భాగంగా జీవించేవాడు ఇప్పుడు అంతకంతకూ ప్రకృతికి దూరమౌతూ, ప్రకృతిలోని అందాల్ని, సమతూకాన్ని నాశనంచేస్తూ కృత్రిమమూ - యాంత్రికమూ అయిన జీవన విదానాలకు అలవాటుపడుతున్నాడు!


నా బియ్యాడీ ట్రైనింగు పూర్తయి నా కీ పల్లెటూళ్ళోని హైస్కూల్లో ఉద్యోగం వచ్చినప్పుడు అందరూ నాపట్ల సానుభూతి ప్రకటించారు నేనుమాత్రం చాలా సంతోషించాను మన పల్లెటూళ్ళు పట్నాలంతగా చెడిపోలేదు ప్రకృతి సహజమైన అందం అమాయకత్వం, ముగ్ధత్వం యింకా కొంతలో కొంత అక్కడవున్నాయి ఈ ఊరొచ్చి బుగతగారింటి ఎదురుగా ఈ వాటాలో దిగేక నా అంచనాలు పూర్తిగా తప్పుకాదని గ్రహించి ఆనందించాను ఈ రోజుల్లో వస్తున్న కదలూ, నవలలూ చదివితే మనకి మన పల్లెటూళ్ళు కేవలం రాజకీయాలకి, మురా తగువులకి ఆలవాలాలుగా, అజ్ఞానానికి, మూఢనమ్మకాలకీ పట్టుగొమ్మలుగా,



పేదరికానికి, బూకామందుల దోపిడీకి కాణాచులుగా కనిపిస్తాయి

ఈ విషయాలు కొంతవరకు నిజమే అయినప్పటికీ, కొంతవరకే నిజం మిగతా నిజం పట్టణాలలో వుంటూ పల్లెటూళ్ళగురించి వూహించి రాసేవాళ్ళకి తెలియదు

మిగిలిన పల్లెటూళ్ళు ఏమోగాని కనీసం నేనున్న ఈ ఊరు మాత్రం మరీ అంత చేటులేదు పట్టణాలకన్న, నగరాలకన్న వందరెట్లు నయం ఆ కాలుష్యమూ, ఆ స్పీడూ, ఆ పీకలుతెగిపోయే పోటీలు, కూరగాయలు దొరకక, పాలు దొరకక, మంచినీళ్ళు దొరకక, అద్దెకి యిల్లు దొరకక, పిల్లలకి స్కూళ్ళలో సీట్లు దొరకక, సిటీబస్సుల్లో చోట్లు దొరకక, సినిమాకి వెళ్తే టిక్కెట్లు దొరకక – చీ చీ ఛీ! ఏం జీవితం? ఈ ఊరొచ్చాక నా ప్రాణానికి



హాయిగావుంది మనిషి జీవితాన్ని సుఖప్రదంచేసే సత్సంప్రదాయాలు కొన్ని యింకా ఈ పల్లెటూళ్ళో నిలిచివున్నాయి అదిగో మా ఎదురింటి బుగతగారు అలాంటి సత్సాంప్రదాయాలన్నీ మూర్తీభవించిన మనిషిలా కనబడతాడు

బుగతగారి పేరు అప్పారావు 'బుగతగోరు' అన్నది కంబార్లు, పాలేళ్ళ పిలుపులా తోచినా, అందరూ అలాగే పిలుస్తూవుండడంతో నేనూ అలాగే అలవాటుచేసుకున్నాను ఆయన బాగా స్థితిమంతుడు పెద్దమనిషి, పెద్దమనసు తరతరాలుగా వస్తున్న కరిణీకం ఈమధ్యనే పోయింది కొత్తప్రభుత్వం దర్మమా అని అయినా ఆయనకేం లోటులేదు పొలాలమీద అయివేజు బాగానే వస్తుంది ఇద్దరే పిల్లలు అబ్బాయి' పట్నంలో మెడిసిన్ చదువుతున్నాడు కూతురు మీనాక్షి ఊళ్ళోని హైస్కూలుచదువు పూర్తిచేసి ఆపేసింది ఆ పిల్లకి పెళ్ళిచెయ్యాలి బ్రహ్మాండంగా చెయ్యగలడు బుగతగారు ఆ తరువాత కాలుమీద కాలువేసుకు కూర్చోవడమే!

బుగతగారు కథల్లోను, సినిమాల్లోనూ కనిపించే భూస్వాములలాంటివాడు కాదనిపించింది నాకు మహామెత్తని మనసు ఆయన భూతదయ చూస్తే ఆశ్చర్యంవేస్తుందినాకు ఆవులకీ, గేదలకీ సంరక్షణ చెయ్యడంలో పాలేళ్ళతో సమంగా కష్టపడతాడు ఆయన స్వహస్తాలతో లేగదూడలకి గడ్డిపరకలు తినిపిస్తూంటే కథల్లోని ఋషీశ్వరులు గుర్తొస్తారు నాకు ఆయన పిల్లిపిల్లలతోటీ, కుక్కపిల్లలతోటీ ఆడుతూవుంటే, దేశానికి ప్రధానిఅయివుండీ పిల్లలతో ఆట పాటల్లో ఆనందంపొందిన చాచా నెహ్రూ గుర్తొస్తాడు కుక్కలు, పిల్లులేకాదు, బుగతగారు కుందేళ్ళని, ఒక నెమలిని, ఒక చిలకనీ కూడాపెంచుతున్నారు వాటికి తన చేతులతో తిండిపెట్టడంలో ఆయన చాలా ఆనందాన్ని పొందుతాడు రోజూ పొద్దున్నే ఊళ్ళోని బిచ్చగాళ్ళు, సాధువులు అందరూ వారి గుమ్మంలో హాజరువేయించుకుని పిడికెడేసి బిచ్చం పుచ్చుకునివెళతారు ఆయన వాళ్ళకి పిడికెళ్ళతో పెడితే భగవంతుడు ఆయనకి కుంచాలతో యిస్తున్నాడు చేసిన పుణ్యం వూరికేపోతుందా మరి? దేశంలో ప్రజలెందరో ఎన్నో కష్టాలుపడుతూండగా ఈయన యిలా సుఖజీవనం గడపడం ఏమీ అన్యాయ మనిపించలేదు నాకు యద్భావం తద్భవతి! పాములకి పాలుపోసి, చీమలకి పంచదారపెట్టి సకలభూతాల్లోనూ సర్వేశ్వరుణ్ణి చూసే సత్సంప్రదాయం మనది! దాన్ని ఆయన పెంచి పోషిస్తున్నాడు మంచిదే!

బుగతగారూ, కుటుంబమూ నాపట్ల కూడా అభిమానంగానే వుంటున్నారు ఊరికి కొత్తవాణ్ణి, ఒంటిగాణ్ణి వాళ్ళు ఆదుకుని అనేకవిధాల సహాయం చెయ్యకపోతే ఎంతో యిబ్బందిపడివుండేవాడిని స్కూల్లో మా కొలీగ్ శేషగిరిరావుతో ఓసారి మాటలమధ్య అలా అంటే అతను అదోలా నవ్వి జాగ్రత్త! పెళ్ళికానివాడివి శాఖ ఒకటే! కూతుర్ని అంటగట్టే దురుద్దేశం ఏమన్నావుందేమో అన్నాడు అతను అలా అనడం నాకు నచ్చలేదు ఎదుటివాళ్ళ మంచితనానికి కూడా మనం పెడర్థాలే తియ్యాలా? ఏమోమరి ఈ నాలుగైదు నెలల్లోనూ వాళ్ళకి అలాంటి అభిప్రాయం వున్నట్టు ఎక్కడా బయటపడలేదు ఒకవేళ అడిగేరే అనుకో! ఏం? తీపి దిగదీసిందా? లక్షణంగా చేసుకుంటాను అంతకంటె మంచి అత్తవారు ఎక్కడదొరుకుతారు?

సంక్రాంతి వచ్చింది కోతలు, నూర్పులూ అయి పంటలు యిళ్ళకి చేరుకుంటున్నాయి ఈ ఏడాది పంటలు ఏమంత బాగులేవట! బాగులేనిది మిగతావాళ్ళకి బుగతగారి లోగిలిలో నిత్యమూ పండగే దిగుబడి తగ్గిందని, దరలు పెరుగుతాయని, బీదా బిక్కీ యింకా కష్టాలుపడిపోతారనీ అందరూ చెప్పుకుంటూ వుంటే, బుగతగారి యిల్లు మాత్రం కలకలలాడుతూంది పట్నం నుంచి ఆయన కొడుకు వచ్చాడు బుగతమ్మగారు, మీనాక్షీ పట్టు చీరలు కట్టుకుని, కనులపండువుగా నగలు ధరించి, పిండివంటలూ అవీ తయారుచేస్తూ హడావుడిగా తిరుగుతున్నారు వాళ్ళింట్లో చేసిన స్పెషల్సు అన్నీ నాకూ పోరట్టుపెడుతున్నారు

సంక్రాంతిపండగ శలవులకి నేను యింటికి వెళ్ళలేదు ఇక్కడే బాగుంటి నాకు ప్రైగా ట్యూషన్లు కొన్ని ఒప్పుకున్నానేమో, అవన్నీ వదిలేసి యిరవై రోజులపాటు వూరికే పట్నంవెళ్ళాలనిపించలేదు వెళ్ళనందుకు విచారమూలేదు

పండగ మూడు రోజులు భోజనానికి బుగతగారింటికే వచ్చెయ్యమన్నారు నేను మొదట మొహమాటపడదామనుకున్నానుగాని, మా అమ్మమ్మ చెప్పిన తొర్రి రాచ్చిప్ప కథ జ్ఞాపకంవచ్చి, మానేశాను ఆ కథలో వెనకటికి నాలాంటివాడే ఒకడు పెళ్ళి భోజనానికి పిలిస్తే వెళ్ళకుండా మొహమాటపడ్డాడట! కాని తీరా భోజనాలవేళకి పందిట్లోంచి వాసనలు వస్తూవుంటే, నోరూరుతూవుంటే తన మొహమాటానికి తనే మొహం వాచేట్టు చివాట్లుపెట్టుకున్నాడట! అందులోనూ గుమ్మడికాయ ముక్కలువేసిన సంతర్పణపులుసు ఘుమ్మని ఘుమఘుమలాడిపోతూవుంటే మరి ఆగలేకపోయేడట! ఇంట్లో ఒక తొర్రి రాచ్చిప్ప వుంటే అది తీసుకువెళ్ళి, గోడమీద నుంచి 'పిన్నిగారూ దీనితో కొంచెం పులుసు యిస్తారూ?' అని అడిగేడట! మహరాజులా పందిట్లోకి వచ్చి పూర్తి 'భోజనం చెయ్యమంటే మానేసి ఈ ఖర్మ ఏమిటని ఆవిడ దెబ్బలాడి, వాణ్ణి పిలిచి తీసుకెళ్ళి

విస్తరివేయించిందిట కధ బాగానేవుందిగాని, కధలో రాచ్చిప్పకి ఆ తొర్రి ఎందుకో నాకు అర్ధంకాలేదు బహుశా వెర్రిమొర్రి ఆలోచనలుచేసే కధానాయకుడి వ్యక్తిత్వంలోని తొర్రికి ఆ రాచ్చిప్ప తొర్రి 'ఆబ్జెక్టివ్ కోరిలేటివ్' కావచ్చు మా అమ్మమ్మ టి ఎస్ ఇలియట్‌ని (ఆ మాటకొస్తే మరే టిడియస్ ఇడియట్‌నీ) చదవలేదు కాని అంతకన్న సింబాలిక్‌గా కధలు చెప్పగలదు

ఆవిదంగా ఆహ్వానితుడినై వాళ్ళింటికి బోజనానికి వెళ్ళేను నేను మా కొలీగ్ శేషగిరిరావు నా మనసులో ఆ అనుమానపు పిశాచాన్నో, ఆశా దేవతనో ప్రవేశపెట్టినప్పటి నుంచీ నేను బుగతగారి కుటుంబాన్ని ఆ దృష్టితోనే చూస్తున్నాను అంతకంతకీ నేను అదృష్టవంతుడిననే అనిపిస్తున్నది

బుగతగారబ్బాయి వెంకట్ మాత్రం నాదగ్గర కొంచెం పోజుకొట్టేస్తున్నాడు కాబోయే డాక్టరుకదా! నేనేమో అప్పరాల్ బియిడి మేష్టర్ని! నేనంటే కొంచెం చిన్నచూపు వుండడం సహజమేకదా! నేనే అతని బలహీనతని సానుభూతితో అర్ధంచేసుకుని క్షమించేద్దామని నిశ్చయించుకున్నాను మెడిసిన్ చదువుతున్నాడు కాబట్టి ఈ మాత్రం గౌరవిస్తున్నాను గాని, మరో నాలుగేళ్ళు చిన్నవాడైవుంటే 'ఏంవాయ్ మెడియర్ వెంకటేశం అనవలసిన పొజిషను కాదూ నాదీ? బావమరిది అలావున్నా - కుర్రతనం క్షమించెయ్యవచ్చు - అత్తగారూ అమ్మాయీ మాత్రం నేనంటే ఆపేక్షగానే వుంటున్నారు మీనాక్షి కూడా పెద్ద అందగత్తె కాకపోయినా, తలంటుపోసుకుని, పట్టుచీర కట్టుకుని, నగలూ గిగలూ పెట్టుకుంటే చూడడానికి బాగానేవుంది అయినా సంసారులకి అందమా ముఖ్యం?కొరుక్కుతింటామా?

సంక్రాంతినాడు భోజనం మరీ సుష్టుగా తినవలసివచ్చింది నా కసలే గారెలు యిష్టం మా అత్తగారూ, మీనాక్షీ కలిసి మామూలు గారెలూ, పెరుగ్గారెలూ కూడా మహాపసందుగా తయారుచేశారు బోజనం చేస్తున్నప్పుడే గట్టిగా నిశ్చయించుకున్నాను - తింటే ఈ యింటి గారెలే తినాలి చేసుకుంటే ఈ యింటి పిల్లనే చేసుకోవాలని జీవితమంతా యిలాంటి గారెలు తింటూ కూర్చోవడంకన్నా ఆనందం ఏముంటుంది?

బుక్తా గారింటి భోజనంవల్ల బుక్తాయాసం కలగకపోతే ఆశ్చర్యంగాని కలిగితే ఆశ్చర్యం ఏముంది? అమరావతి కధల్లోని అప్పంబొట్లులా అంత తిన్న తరవాత ఆరేడు మైళ్ళయినా నడిస్తేగాని ఆయాసం తగ్గదనిపించింది తిరిగివచ్చాకయినా రాత్రి బోజనం ఏమీ చెయ్యాలేనేమో! లఘువుగా ఓ డజను గారెలతో సరిపెట్టుకోవచ్చు!

సాయంకాలం కాస్త పొద్దు వాటారేక ఊరవతల పొలాలకేసి బయలుదేరేను వెళ్ళేముందు - నూనె పిండివంట తిన్నానుకాదూ, దుర్దాహం - బుగతగారి యింటిలో కంచుగ్లాసుడు శ్రేష్టమైన మజ్జిగ దప్పికపుచ్చుకుని మరీ బయలుదేరేను ఊళ్ళో సంక్రాంతి ఏమంత సందడిగాలేదు మర్నాడు కనుము, పశువులపండుగ కదా ఎంత ఉత్సాహంగా, కోలాహలంగా వుండవలిసింది! ఏమీలేదు! ఊరంతా వెలవెలబోతున్నట్టువుంది

నిజమేమరి - ఈ ఏడు పంటలు బాగులేవు మనుషుల తిండికే మొహం చూసుకోవాల్సివస్తుంటే, మరి పశు గ్రాసం లేక పశువులు నీరసపడిపోవూ? ఎడ్ల పందాలు జరపడానికి మనుషులకీ, ఎడ్లకీ కూడా ఉత్సాహంలేదు గంగిరెద్దులు బక్కచిక్కి, ఎన్నిరంగుబట్టలు కప్పినా రీవిలేక, పౌరాణిక నాటకాల్లో వేషదారుల్లా వున్నాయి ముందే చెప్పేనుకానూ, పల్లెటూళ్ళు పల్లెటూళ్ళు కాకుండాపోయి చాలాకాలమయిందని! ఏదో బుగతగారి యిల్లు లాంటి యిళ్ళు ఎక్కడో ఒకటో అరో - పండగని పండగలా జరుపుకునేవి! పాపం అందరికీ ఆ అదృష్టం వుండొద్దూ? సానుభూతితో నిట్టూర్చేను నేను

నేను ఊళ్ళోకి తిరిగివచ్చేసరికి బాగా చీకటిపడిపోయింది బుగతగారి యింటిముందు మనుషులు గుమిగూడి ఏదో గొడవ జరుగుతున్నట్టుగా వుంటే గబగబ అటు వెళ్ళేను

బుగతగారు ఓ పన్నెండేళ్ళ గుంటడిని పట్టుకుని చావబాదేస్తున్నారు చుట్టూ వున్నవాళ్ళంతా ఆయననే ప్రోత్సహిస్తున్నారుగాని, ఆ కుర్రాడిమీద జాలిపడడంలేదు నా కళ్ళని నేను నమ్మలేకపోయేను బుగతగారేమిటి అలా ఓ మనిషిని పట్టుకుని కొట్టడం ఏమిటి? 'అలుగుటయే ఎరుంగని అజాతశత్రువు ' అన్నట్టు, ఆయనకే కోపం వచ్చిందంటే ఆ గుంటవెధవ ఏదో క్షమించరాని మహాపరాధమే చేసివుంటాడనిపించింది నా పక్కనే నిలబడ్డ కోనారి ఆ మాటే అన్నాడు అసలు బుగతగారికి కోపమే రాదు ఒస్తే మాత్రం మరి మనిషికాడు

ఏమైనా, ఎవరు వూరుకున్నా నేను చూస్తూ వూరుకోలేకపోయేను ఎలాంటి తప్పుచేసినా ఓ బక్కప్రాణపు వెదవని పట్టుకుని అలా కొట్టడం అమానుషం కాదూ? కొంచెం చొరవచేసి ముందుకెళ్ళి బుగతగారి చేతుల్లోంచి ఆ బుడతగాణ్ణి విడిపించాను ఆయన నన్నుచూసి కొంచెం తగ్గేడు అయినా యింకా ఆయాసంతో రొప్పుతూ తాడు తీసుకురండి వెదవని స్తంభానికేసి కట్టేద్దాం అంటున్నాడు చిన్న కుర్రాణ్ణి కొట్టడమే ఆయనకి అంత శ్రమకలిగిస్తే, ఆ దెబ్బలుతిన్న కుర్రాడికి ఎంత నొప్పి, బాధ కలిగివుంటాయి?

'ఏమైంది అసలు? ఎందుకు కొడుతున్నారు? అని జనాంతికంగా అడిగాను నేను ఉద్రేకంగానే

అందరూ ఒకేసారి కలగాపులగంగా చెప్పడం ప్రారంభించేరు వాళ్ళ మాటల చిక్కుతీసి, పొల్లు వదిలేస్తే సారాంశం యిదీ! బుగతగారి యింటి వసారా చూరుకి వరికంకులు గుత్తిగా, కట్టి వేలాడదీస్తారు - పిచికలూ పిట్టలూ తింటాయని పల్లెటూళ్ళలో అదో ఆచారం గుమ్మానికి ముందు అలంకరణలాగా వుంటుంది పుణ్యానికి పుణ్యమూను బుగతగారి భూతదయకి యిదో నిదర్శనం చూరువెంబడి వరసాగ్గా నాలుగైదు గుత్తులు అలా వేలాడుతూవుంటాయి పిచికలు వాటిని పొడుచుకు తింటూవుంటే ఆయన ఎంతో



రొంప పట్టినా పాట హిట్!

"పావమన్నిప్పు" అనే తమిళ చిత్రంలో "అత్తాన్ ఎన్ అత్తాన్" అనే పాట పాడవలసిన సమయంలో గాయని సుశీలకు బాగా రొంప పట్టింది "ఫరవాలేదమ్మా ఇప్పటి మీ వాయిస్ ఆ గంభీరమైన సన్నివేశాన్ని ఎంతో రక్తి కట్టిస్తుంది- పాడండి"- అంటూ సంగీత దర్శకుడు ఎం. ఎస్ విశ్వనాథం ఆనాడే ఆమె చేత ఆ పాట పాడించి, రికార్డ్ చేయించాడు

ఆ పాట గొప్ప హిట్ అయింది!

పాఠకులకో సవాల్! 29

టిట్ ఫర్ టాట్

"మాయింట్లో గదికి రెండేసి దీపాలు ఒక్కో ఫ్యానూ వున్నాయ్!"

* రు. 25 బహుమతి పొందిన రిపార్టీ:

"ఏం లాభం! జనరేటర్ లేదుగా!"

-పి.ఎస్.రత్నమ్మ (కడప)

* రు. 15 బహుమతి పొందిన రిపార్టీ:

"కాని ఏం చేస్తాం! కరెంటు ఛార్జీలు కట్టలేదని 'ఫ్యూజు' తీసుకెళ్లారుగా!"

-పి.శ్రీనివాసులు (అనంతపురం)

మరి కొన్ని వాగ్బాణాలు

"వెలగనివీ, తిరగనివీ ఎన్నుంటే మాత్రం ఏం లాభం చెప్పు!"

-కె.ఎస్.మాచన్న (తాళ్లపూడి)

"కాని ఏం లాభం ఓల్టేజి డవున్ కదా?"

-న్యాయపతి రమేష్‌బాబు (హైదరాబాద్)

" 3 క్రొవ్వొత్తులూ, 4 విసన కర్రలూకూడా వున్నాయూ?"-ఇదే అర్థం వచ్చేలాగ కనీసం 300 మంది వ్యాఖ్య రాసి పంపారు. వారందరికీ అభినందనలు! 'పవర్ కట్' యింత హింస పెడుతున్నదన్నమాట. చోటు చాలదు కనుక యీ వ్యాఖ్య పంపిన వారంద పేర్లు యిక్కడ యివ్వలేకపోతున్నాము!

-ఎడిటర్

ఇవాళ వుంటుంది రేపు పోతుంది-దీని గురించి "వర్రీ" ఎందుకు?

ఇది ఓ వాగ్బాణం అనుకోండి దీన్ని మరో వాగ్బాణంతో మీరు ఉపసంహరించాలి- ఆ "రిపార్టీ" గుచ్చుకోవాలేగాని బాధించకూడదు. రసభరితంగా వుండాలేగాని అశ్లీలం కొట్ట వచ్చినట్టుండరాదు... కార్డు మీద మాత్రం రాయాలి. ఈ వాక్యం పైన రాసి మీ ప్రతి వాక్యం దాని క్రింద రాయండి మీ పూర్తి చిరునామా ముఖ్యం. ప్రచురించిన రెంటికీ రు. 25, రు. 15 చొప్పున బహుమతి వుంటుంది!- ఈ విషయంలో సంపాదకునిదే తుది నిర్ణయం.

26-7-'89లోగా అందేలాగా రిపార్టీలు పంపించాలి!

చాలా మంది వెంటనే "రిపార్టీ"ల వర్షం కురిపించారు. కొన్ని మాత్రం ఎంపిక చేసి వేస్తున్నాం. బహుమతులు పొందిన రెండూకాక- మరికొన్ని యిక్కడ వేశాము. తతిమ్మా వారి "వాగ్బాణాలు" స్థలాభావం చేత వేయలేకపోయాం. లాటరీ తీసి కొందరి పేర్లు మాత్రం వేస్తున్నాం! ఒకసారి బహుమతి రాలేదని నిరుత్సాహ పడక మళ్లీ ప్రయత్నించండి!

-ఎడిటర్

"ఓస్! ఇంతేనా? యివి కాకుండా మాయింట్లో ఒకటార్చి, ఒక క్రొవ్వొత్తి, ఒక అగ్గిపెట్టె వున్నాయి!"

-భానుమతి (మద్రాసు)

లక్కీ పేర్లు

పాదునారాయణ (ఆకివీడు), వి.జె.ప్రసాద్ (విశాఖపట్నం), ఎల్.శ్రీనివాస్ (భువనేశ్వర్), వి.జగదీశ్ (వరంగల్), కె.వి.ఎస్.ప్రసాద్ (కందుకూరు), ఎస్.శ్రీనివాసమూర్తి (నెల్లూరు), జి.ఎల్.నరసింహారావు (విజయవాడ), పి.శివరామకృష్ణ (కావలి), జి.శ్రీధర్ (వెల్లుల్ల), ఎం.కళ్యాణి (బెండమూర్లంక).

భూతదయ

ఆనందంగా ఆ దృశ్యాన్ని పరికిస్తూ వుంటాడు ఇవాళ యిందాకా చీకటిపడుతున్నవేళ ఈ గుంటడు ఆ గుత్తుల్ని తెంపుకుపోతున్నాడట! కంబారి చూసి పట్టుకున్నాడు

బుగతగారు వాడిని తినేసేటట్టు చూస్తూ అంటున్నాడు నోరులేని పిట్టలకోసం పెట్టిన నాలుగు గింజలూ గెద్దలా తన్నుకుపోతున్నావుకదా, నీకు పాపభీతి అన్నది ఏ కోశాన అయినా వుందిరా? పాపం ఆ అమాయక జీవులమీద జాలి అయినా కలగలేదురా వాటి నోటిముందు కూడు పడగొట్టడానికి? వేలెడు వెధవ్వి లేవు, అప్పుడే నీకు దొంగతనమా? పెద్దయితే నువ్వు దోపిడీలేనా చేస్తావు, ఖూనీలేనా చేస్తావు నిన్ను యిలా వొదిలిపెట్టకూడదు జైల్లో పెట్టించాలి నిన్ను తోటకూరనాడే చెప్పకపోతినే అన్నట్టు, ఇలాంటి దొంగవెధవలకి చిన్నప్పుడే బుద్ధిచెప్పాలి మానుల్లా ఎదిగిపోతే మరి వంగరు! అంత గట్టిగా ఆయన మాట్లాడడం నేనెప్పుడూ చూడలేదు

బుగతగారి భూతదయ మీద, మంచితనంమీద మొదటిసారిగా నాకు అనుమానం కలిగింది ఆ కుర్రాణ్ణి ఎడంగా తీసుకెళ్ళి ఎందుకా పని చేశావని అడిగాను

వెక్కిళ్ళమధ్య వాడు చెప్పిన సమాదానం బాబుగోరూ, పండగపూటా మా యింట్లోన కూడులేదు బాబుగోరూ ఈ కంకులు తీసుకెల్తే అరసోలడుగింజలు రాలుతాయి బాబు బుగతగోరు మహారాజులు ఇదికాకపోతే మరోకంకి మళ్ళీ కట్టిస్తారు పిచికలకోసం దీనితోటి ఈ పూట మేం గెంజి కాచుకుందాం అనుకున్నాను బాబూ! మేం పిచికలకన్న హీనం అయిపోయేం బాబూ! దెబ్బల నొప్పికన్న, దొంగతనం చెయ్యాల్సివచ్చిన పరిస్థితి, నలుగురిమద్యా దొంగ అనిపించుకున్నందుకు అవమానమూ వాడి మాటల్లో ఎక్కువగా కనబడ్డాయి

బుగతగారిని ఎలాగో శాంతపరిచి, కొట్టింది చాలని ఆ గుంటడిని విడిపించి వెళ్ళిపొమన్నాను నా తలంతా గజిబిజిగా – గందరగోళంగావుంది

ఆ రాత్రి నాకు అన్నం తినాలనిపించలేదు అన్నమేకాదు బుగతగారింటి గారెలు కూడా ఆకలిలేక కాదు గారెలు కనరెక్కికాదు అంతః మించినదేదో వుంది

విద్యార్థులలో అశాంతి ఎందుకు?

విద్యార్థులలో అనగా యువతలో అశాంతి అనేది దేశదేశాలమధ్య ఏదో కొంత తేడాతో ప్రపంచవ్యాప్తమైన సమస్య అంటున్నారు విజయవాడ, లయోలా కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ రివరెండ్ ఫాదర్ ఇన్నయ్య. వారు విద్యార్థులలో ప్రబలుతున్న అశాంతికిగల కారణాలను, వాటి పరిష్కారాలను ఈ క్రింది విధంగా సూచించారు.

విద్యార్థుల చుట్టుపట్లగల సమాజంలోని సమస్యలే విద్యార్థులలో అశాంతికి ప్రచ్ఛన్నంగా దోహదం చేస్తున్నాయి.

హైస్కూలు చదువువరకు అత్యంత జన సంఖ్యతో కూడుకున్న స్కూళ్లలో చదువుతారు విద్యార్థులు. వీరందరు బోర్డు పరీక్షల్లో ఉత్తీర్ణులయి కాలేజీ చదువులకి వచ్చేటప్పటికి కళాశాలలలో సీటుకోసం వెంపర్లాట. అథవా సీటు అష్టకష్టాలుపడి సంపాదించినా తమకిష్టమైన సబ్జక్టులో సీటురాలేదని బాధపడిపోవడం తప్పడంలేదు. ఇందువల్లకూడ విద్యార్థులలో అశాంతి చోటుచేసుకుంటోంది.

చదువుపట్ల శ్రద్ధలేని బాగా ధనవంతులయిన కొందరు విద్యార్థులు పెద్ద పెద్ద కళాశాలలలో చేరి తరగతిలోని మిగిలిన విద్యార్థులను చదువుకోనీకుండా అల్లరిచేస్తూ కళాశాలలోనేగాక ఇంటివద్దకూడా అశాంతిని కలుగజేస్తున్నారు.

ఆర్థికంగా వెనుకబడినవారికి ఉన్నతవిద్య నభ్యసించడం ఖర్చుతోకూడిన పని అయింది. ఉన్నత విద్య వారికి గగనకుసుమమయింది. ఆ ఆవేదనతో వారు అశాంతికి గురవుతున్నారు.

కొందరు విద్యార్థులు తమ కిష్టమైన సబ్జక్టులోనే సీటు సంపాదించుకున్నప్పటికీ, ఇంత చదువు చదివి, చదువు పూర్తి అయిన తరువాత చదువుకి తగ్గ ఉద్యోగం వస్తుందో రాదో అనే బాధతో అనగా భవిష్యత్తుపట్ల భద్రతలేనందువల్ల అశాంతికి గురవుతున్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య రోజు రోజుకి తీవ్రస్థాయికి చేరుకోవడంకూడ విద్యార్థులలో అశాంతికి దోహదపడుతోంది. పూర్వం అయితే చదువులేక ఉద్యోగం వచ్చేదికాదు. కానీ నేటి పరిస్థితి వేరు. ఎంత విద్య నభ్యసించినా నిరుద్యోగ సమస్య వ్యక్తులను పీల్చి పిప్పిచేస్తోంది. ఒకవిధంగా విద్యార్థులలో అశాంతి, క్రమశిక్షణారాహిత్యాలకు నిరుద్యోగ సమస్య ఒక కారణమే!

మనదేశంలో అవినీతి రోజురోజుకి ఊడలుదిగుతోంది. అవినీతివల్ల ఎల్.కె.జి.



ఫాదర్ శ్రీ ఇన్నయ్య
(లయోలా కాలేజి)

నుంచి పోస్టుగ్రాడ్యుయేషన్‌వరకు, ఆ తరువాత ఉద్యోగవేటలో దశలవారీగా విద్యార్థులు విపరీతమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. పాలకవర్గాల చేతులు తడిచేయనిదే ఏ ఫైలు కదలదు. దాంతో వష్టపోతున్న యువత ఉద్యమాలను లేవదీస్తారు. అది



విద్యార్థులవరకు ప్రాకి వారిలోని అశాంతికి కారణమవుతోంది.

విద్యార్థుల జీవితాలలోకూడ ఎన్నో అన్యాయాలు జరుగుతున్నాయి. తక్కువ మార్కులువచ్చిన విద్యార్థికి సీటు రావడం, ఎక్కువ మార్కులు వచ్చినవారు దేశదిమ్మరులయి వీధివ తిరగడం, అర్హతగల వారికి ఉద్యోగం రాకపోగా, అనర్హులు డబ్బుగుప్పించో, పలుకుబడిని ఉపయోగించో అవకాశాన్ని చేజిక్కించుకోవడం, ఎంతో తెలివైన విద్యార్థులు పరీక్ష తప్పడం, తెలివితక్కువ మొద్దులు అత్యధిక మార్కులతో పరీక్షలలో ఉత్తీర్ణులవడం, ఇవన్నీకూడ విద్యార్థులలో అశాంతికి కారణం అవుతున్నాయి.

పేదరికంకూడ విద్యార్థులలో అశాంతి పెరగడానికి ఒక కారణం.

సరైన గైడెన్స్ లేకపోవడం. ఎన్.సి.సి., ఎన్.ఎస్.ఎస్., సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు, ఆటలపోటీలు, శలవులలో ప్రత్యేకమైన కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొనేటట్లు చేసి వారిలో నిక్షిప్తమైవున్న శక్తులను వెలికితీసి, వారిని ఉత్సాహవంతులను చేయాలి.

అవకతవక విద్యావిధానం, సామూహిక విద్యావిధానంవల్లగూడ విద్యార్థులలో అశాంతి చెలరేగే అవకాశం వుంది. చదువుపట్ల శ్రద్ధలేని పిల్లలు ఉబుసుపోకకై కాలేజీలలో చేరుతుంటారు. ప్రభుత్వం జాబ్ ఓరియంటల్ కోర్సులు ప్రవేశపెడితే నిరుద్యోగ సమస్య కొంత తగ్గుతుంది. ఉన్నత విద్యాకళాశాలలలో రాపిడితగ్గి విద్యార్థులలో మానసిక ఒత్తిడి తగ్గుతుంది.

ఉద్యోగ ప్రకటనలలో ప్రతి ఉద్యోగానికి డిగ్రీ ఉండాలని నిబంధన ఉన్న మూలంగా అందరూ డిగ్రీలకై ఎగబడుతున్నారు. అదిలేని పక్షంలో డిగ్రీ కళాశాలలలో చేరాలనే ఉబలాటం విద్యార్థులలో తగ్గి జాబ్ ఓరియంటల్ కోర్సులవైపు వారిదృష్టి మళ్లిస్తారు.

ఏ సమాజంలో అయితే లంచగొండితనం, అవినీతి అన్యాయాలకు, అసమానతలకు తావులేని సామాజిక ఆర్థిక విధానం అమలు జరుగుతుందో, ఏ సమాజంలో అయితే ప్రతి ఒక్కరు న్యాయసమ్మతంగా తాము పొందవలసినవాటిని పొందగలరో, ఏ సమాజంలో అయితే వ్యక్తిగా కష్టపడి నాలుగు రూకలు సంపాదించుకోగలరో అటువంటి సమాజంలో సామాజిక అశాంతి అదృశ్యమవుతుంది. దాంతోపాటు విద్యార్థుల లోని అశాంతి పారిపోతుంది.

\- వై.యల్.

పెళ్ళి

డిగ్రీ కన్య వరించింది
మార్కుల కట్నంతో
పుట్టారిక ఉద్యోగపు
మగ పిల్లవాడు
అవుతూనే ఉన్నాయి
ఇంటర్వ్యూల అబార్షన్లు
తెలింది చివరకు వాళ్లో
డబ్బు లికమండేషనవే
జీవకణాలు లేవని!

\-కేశవరపు వెంకట రమణమూర్తి

సీరియల్

పంచశూలమ్

విశ్వప్రసాద్

57

(గత సంచిక తరువాయి)

ఇంతవరకూ సాగిన కథ:-14 జోషీ కేసు దర్యాప్తులో భాగంగా పంచశూలమ్ వంపిన యువకుడు ఇన్‌స్పెక్టరు 'షా'గా చెలామణీ అవుతుంటాడు. జయరాజ్ కొడుకు మోహన్‌తో పెళ్లి కావల్సిన గురూజీ కూతురు మీనాక్షి అంధురాలు కాగా పంచశూలమ్ మోహన్‌ని కిడ్నాప్ చేయిస్తాడు. దీపాదేవి మాజీ భర్త భీమరాజు పోలీసు లాకప్‌లో హత్య చేయబడతాడు. పంచశూలమ్‌ను జోషీగా అనుమానించిన జయరాజ్, గురూజీలు అతన్ని హతమార్చేందుకు టైగర్ అనే వ్యక్తితో బేరం కుదుర్చుకుంటారు. ఓ వ్యక్తి తలను నరికి కారుడిక్కీలో పెట్టి దూరంగా పారేయమని మోహన్ తల్లి పరిమళను పురమాయిస్తాడు పంచశూలమ్. మీనాక్షి మరణించిందన్న వార్త 'షా'కు అందుతుంది.

మీనాక్షి మరణం విశాలక్ష్మి, గురూజీలను మరీ కృంగదీసింది. ఆమె దహన సంస్కారాలు చేసి వచ్చిన తర్వాత శ్మశాన వైరాగ్యంలో మునిగిపోయాడు గురూజీ.

జీవం లేని మట్టి బొమ్మలా అయిపోయింది విశాలాక్షి.

కొడుకు తిరిగి రాలేదన్న బెంగ, తన కారు డిక్కీలో ఓ యువకుని తల ఉందన్న భయం మనసును వేధిస్తున్నా- జయరాజ్‌తో పాటు పరిమళ కూడా వచ్చి విశాలాక్షి, గురూజీలను ఓదార్చడానికి ప్రయత్నించింది.

కాని, ఎంద రు ఎన్ని విధాలుగా సముదాయించినా ఆ దంపతుల శోకానికి అవధులు లేకపోయాయి. మీనాక్షిని తలచుకుని ఏకధారగా ఏడుస్తూనే ఉన్నారు.

అంత్యక్రియలకు వచ్చిన బంధు మిత్రులంతా వెళ్లిపోయారు. కాని, పరిమళ, జయరాజ్‌లు మాత్రం విశాలాక్షి, గురూజీలను విడిచి పెట్టలేదు. తమ బాధను దిగమింగుకుంటూ వాళ్లను ఓదారుస్తూనే ఉన్నారు.

ఆ రాత్రి ఎవరూ భోజనాలు చెయ్యలేదు. ఎవరికీ నిద్రపట్టలేదు. వాళ్లతో పాటు నౌకర్లు కూడా నిద్రాహారాలు లేకుండా జాగరణ చేశారు.

ఉదయం తొమ్మిది గంటలయింది.

ఎవరూ ముఖాలు కడుక్కోలేదు. కూర్చున్న చోటి నుంచి లేవలేదు. నౌకర్లు తెచ్చిన కాఫీ తాగలేదు. జీవచ్ఛవాల్లా సోఫాలో ఉండిపోయారు.

ఇంతలో, సివిల్ డ్రస్‌లో లోపలకు వచ్చిన షా, వాళ్ల పరిస్థితి చూసి కొన్ని క్షణాలపాటు స్తంభించి పోయాడు. అంతలోనే చొరవ చేసుకున్నాడు. "మీనాక్షి కళ్లు యిప్పటికింకా నా కళ్లల్లో తిరుగుతున్నాయి. నిన్న శ్మశానంలో ఆమె శవం కాలుతుంటే, నా సొంత చెల్లెల్ని పోగొట్టుకున్నంత బాధ కలిగింది. ఇహ, మీరు ఎంత దుఃఖపడుతుంటారో నాకు తెలుసు. కాని, జరిగిన దానికి విచారించి ప్రయోజనం లేదు. మీనాక్షిని మరిచిపోవాలి. గుండె రాయి చేసుకోవాలి... ప్లీజ్...లేవండి. కాలకృత్యాలు తీర్చుకొని కాఫీలు తాగండి. మీ కుటుంబంలోని ఓ వ్యక్తిగా భావించి, నా మాట మన్నించండి." అన్నాడు.

ఒక్కసారిగా అందరి హృదయాల్లోంచి మళ్ళీ దుఃఖం పొంగి పొరలింది. అవిరళ ధారగా కన్నీరు వెలువడసాగింది.

నెమ్మదిగా ఒక్కొక్కర్నీ ఓదార్చాడు, సముదాయించాడు. కాల కృత్యాలు తీర్చుకున్న తర్వాత వారి చేత కాఫీలు తాగించాడు షా.

కొంతసేపు మౌనంగా గడిచి పోయింది.

"ఇన్‌స్పెక్టర్, కష్టపడి నాలుగు డబ్బులు సంపాదించుకుని, సుఖంగా బతుకుతున్నామనుకుంటే, అకస్మాత్తుగా మా కుటుంబాలకు గ్రహణం పట్టింది. శని దేవత మా జీవితాలతో చెలగాట మాడుతున్నాడు....." గురూజీ యింకా ఏదో అనబోయాడు.

ఇంతలో-

"శనీశ్వరుడనే వాడు లేడు గుర్నాధం! మీరు చేసుకున్న పాపమే శాపమై శనిదేవతలా మిమ్మల్ని చుట్టుకుంది." సింహద్వారం దగ్గర నుండి గంభీరంగా వినిపించింది.

నలుగురూ గుమ్మం వైపుకు చూశారు.

పైపు పీలుస్తూ, పర్వతంలా నిలుచున్నాడు పంచశూలమ్!

అతన్ని చూసి అదిరిపడింది పరిమళ.

భూతాన్ని చూసినట్లు వణికి పోయింది విశాలాక్షి.

ఓర కంటితో షాను చూశాడు పంచశూలమ్ కాని, చూడనట్లు నటిస్తూ, తనధోరణిలో "ఎవరు చేసుకున్న పాపాలు వాళ్లు అనుభవించాలి. తప్పదు. అయినా, మీకిప్పుడు కలిగిన కష్టమేమిటి?" ప్రశ్నించాడు.

"మీనాక్షి చచ్చిపోయింది. మోహన్ కనిపించడంలేదు. ఇంతకంటే మరేం కష్టాలు కావాలి?" అన్నాడు జయరాజ్.

చిన్నగా నవ్వాడు పంచశూలమ్. "ఈ కష్టాలు కేవలం వడ్డీ మాత్రమే. మీరు జమకట్టవలసిన అసలు యింకా అలానే వుంది." అన్నాడు.

"అంటే, మమ్మల్ని యింకా బాధ పెట్టాలనుకుంటున్నారా?" నీరసంగా ప్రశ్నించాడు గురూజీ.

"ఎవరు?" కుడిచేతి మీద పచ్చబొట్టు వంక చూసుకుంటూ అడిగాడు.

"మీరే" అన్నాడు జయరాజ్.

"మీలాగే నేను కూడా నిమిత్త మాత్రుణ్ణిరా, జయరాజ్! " అని అప్పుడే చూసినట్లు "హలో, ఇన్‌స్పెక్టర్! కులాసా?" అన్నాడు షా మీదకు దృష్టి సారించి పంచ-

శూలమ్.

"మీ ఆశీర్వాదాల వల్ల కులాసాగానే ఉన్నాను."

"ఎమ్మెల్యే దీపాదేవి హాస్పిటల్లోంచి పారిపోయిందట."

"విన్నాను."

"ఆమె మాజీ భర్త భీమరాజ్ పోలీస్ స్టేషన్‌లో ఆత్మహత్య చేసుకున్నాడట."

"అదీ విన్నాను." అన్నాడు.

"అవన్నీ యితనే చేసి ఉంటాడు యిన్‌స్పెక్టర్! మీనాక్షి కళ్లు యితనే పీకేసి ఉంటాడు. మోహన్ని యితనే మాయం చేసి ఉంటాడు. ఇతన్ని అరెస్టు చెయ్యండి, ఇన్‌స్పెక్టర్!" ఒక్కసారిగా పొంగిన ఆవేశాన్ని దిగమింగుకోలేక అన్నాడు గురూజీ.

అతని ఆవేశాన్ని చూసి అంతా ఆశ్చర్యపోయారు.

"అరేయ్ గుర్నాధం! మీనాక్షి చనిపోవడం వల్ల నీకు పిచ్చెక్కిందని నాకు తెలుసు. కాస్సేపు ఉంటే, మీనాక్షి కళ్లు యిన్‌స్పెక్టరే పీకేశాడని నువ్వు చెప్పినా, మేము ఆశ్చర్యపోము. ఎందుకంటే, నీ గుండెలకు దెబ్బ తగిలింది, మెదడు చెడిపోయింది. పిచ్చి పట్టింది. భగవంతుడే నిన్ను కాపాడాలి...." అన్నాడు శాంతంగా పంచశూలమ్.

నలుగు రు మౌనం వహించారు.


అక్కడి వాతావరణాన్ని, సంభాషణను మార్చాలనుకున్నాడు షా. "సార్! నేను బయలుదేరుతున్నాను. వస్తారా, మీరు?" అన్నాడు.

"రమ్మంటారా?"

"రండీ. మీ బంగ్లా దగ్గర విడిచి పెడతాను." పులిపిరికాయ నొక్కుకుంటూ అన్నాడు షా.

"థేంక్స్!...అరేయ్ జయరాజ్, గుర్నాధం! అనవసరంగా బాధల్ని పెంచుకోకండి. మీకేమైనా సహాయం కావాలంటే చెప్పండి, నేను చేస్తాను," అని షాతో పాటు బయలుదేరాడు పంచశూలమ్.

మృత్యువులాంటి నిశ్శబ్దం అలుముకు పోయింది ఆ హాల్లో! శవాల్లా ఉండి పోయారు నలుగురూ!!!



పంచశూలమ్

58

ఆవేశం వచ్చినా, ఆగ్రహం కలిగినా అణుచుకోలేదు సుభాష్. సలసల కాగుతున్న రక్తం అతనిది అప్పటికే పడక గదిలోకి తీసుకెళ్లి, రెండుసార్లు మాలిష్ చేసింది సోఫియా.

అయినా అతనిలోని ఆవేశం తగ్గలేదు. కోపం చల్లారలేదు. బూటుకాలితో మంచాన్ని తన్నాడు. గుండుసూదితో బొటనవేలు మీద గుచ్చుకున్నాడు. రక్తం చిమ్మింది

"పంచశూలమ్ ! ఎవరా పంచశూలమ్? అతని గత చరిత్ర ఏమిటి.. ? జయరాజ్-ని బెదిరిస్తున్నాడు! గురూజీని ఒణికిస్తున్నాడు! విశాలాక్షిని ఏడిపిస్తున్నాడు! పరిమళను కీలుబొమ్మలా ఆడిస్తున్నాడు!!!! దీపను వేటాడుతున్నాడు!!!-ఎవరతను? ఆ ఐదుగుర్ని ఎందుకు పీడిస్తున్నాడు? వాళ్లమీద ఎందుకు కక్షకట్టాడు?? అతనికి, వాళ్లకు సంబంధమేమిటి??? రిటైర్డ్ మిలటరీ ఆఫీసరునంటాడు!పంచామృతం హోటల్లో పార్టనర్‌షిప్ ఉందంటాడు!! ఇన్‌స్పెక్టర్ షాను వల్లో వేసుకున్నాడు!... మదన్‌చేత వెట్టిచాకిరీ చేయించుకుంటున్నాడు. ఊర్వశిని రెచ్చగొడుతున్నాడు. అపరాధాలు చేస్తున్నాడు! తన మీద మచ్చలేకుండా తప్పించుకుంటున్నాడు!! అందరి ముందూ నిర్భయంగా తిరుగుతున్నాడు!!!-అతని ఆంతర్యం తెలుసుకోవాలి. అతని అంతుతేల్చుకోవాలి, అతని అడ్డు తొలగించుకోవాలి. ఎక్కడున్నాడు పంచశూలమ్???" గది ప్రతిధ్వనించేటట్లు అరిచాడు సుభాష్.

"ఇక్కడే ఉన్నాను, మై బోయ్! ఐ యాం హియర్!" ఈ మాటలతో పాటు గది తలుపులు భళ్ళున తెరుచుకున్నాయి.

ఎర్ర పైప్ పీలుస్తూ-గుమ్మానికి అడ్డంగా నిలుచుని ఉన్నాడు పంచశూలమ్!

సోఫియాతో పాటు సుభాష్ కూడా తుళ్లిపడ్డాడు. వింత మృగాన్ని చూసినట్లు కొంత సేపు అతన్ని చూస్తూ ఉండిపోయాడు. అంతలోనే తిరిగి కోపంతో "లోపలకెలా వచ్చారు?" అన్నాడు సుభాష్.

విలాసంగా నిండుగా నవ్వాడు పంచశూలమ్, "నా కోసం నువ్వు కలవరిస్తున్నావని వచ్చాను." అన్నాడు హుందాగా.

"గేటు దగ్గర గూర్ఖాలు నిద్రపోతున్నారా?"

"లేదు-మెలకువగానే ఉన్నారు. సెక్యూరిటీ గార్డులు ఫ్యాక్టరీ చుట్టూ తిరుగుతున్నారు. ఫ్యాక్టరీలో వంద మంది పని చేస్తున్నారు. డిస్పెన్సరీలో యిద్దరు డాక్టర్లు, నర్సులు, మీ మేనేజరు పాల్ -అంతా ఉన్నారు. వాళ్లందరి దృష్టిలోంచి తప్పించుకుని, నీ రహస్య స్థావరంలోకి ఎలా వచ్చానని అడక్కు......సముద్రంలో స్నానం చేస్తాను-నీళ్లలోనే ఒళ్లు ఆరబెట్టుకుని ఒడ్డుకు చేరుకుంటాను. అగ్గిలో దుముకుతాను-నూలు పోగుకూడా కాలకుండా బైటకొస్తాను. రగిలిన పగను, ఆత్మక్షోభను అణచుకోలేక హత్యలు చేయిస్తాను-ఒక్క రక్తపు చుక్క కూడ మీటపడకుండా జాగ్రత్త పడతాను. అదే ఈ పంచశూలమ్ లోని స్పెషాలిటీ, మై బోయ్!"

హద్దులు మీరిపోయింది కోపం, అయినా తమాయించుకున్నాడు. "అలా కుర్చీలో కూర్చోండి మీతో చాలా విషయాలు మాట్లాడాలి" అన్నాడు సుభాష్.

గడ్డం సవరించుకున్నాడు. వెనక్కి తిరిగాడు. డ్రాయరు ఎదుట ఉన్న కుర్చీలో కూర్చున్నాడు. తాపీగా పైప్ పీల్చనారంభించాడు పంచశూలమ్.

బెడ్‌రూమ్‌లోంచి, యివతలిగదిలోకి వచ్చాడు సుభాష్. డ్రాయరు ముందున్న కూర్చీ దగ్గర నిలుచున్నాడు. అతని పక్కకు వచ్చి నిలబడింది సోఫియా.

"మీరు మానాన్నగారి గురించి ఎన్నో విషయాలు చెప్పారు. మీరంటే నాకు గౌరవం ఏర్పడింది. కాని, అనవసరమైన వ్యవహారాల్లో మీరు జోక్యం కలుగజేసుకుంటున్నారు." అన్నాడు సూటిగా సుభాష్.

"ఏమిటవి?"

"మాట మాటకీ జయరాజ్, గురూజీల కుటుంబవిషయాల్లో కలుగజేసుకుంటున్నారు."

"వాళ్ల కోసమే హైదరాబాద్‌లో మకాం పెట్టాను నేను."

"వాళ్లు మీకు బంధువులా?"

"పరిచయస్తులు."

"అయితే మోహన్ని ఎందుకుకిడ్నాప్ చేయించారు?"

"నేను చేయించక పోతే, నువ్వు చేసేవాడివి. అమానుషంగా అతన్ని చంపేవాడివి."

"నేనెందుకు చంపుతాను?"

"మీనాక్షి కళ్ళెందుకు తీశావ్?" ఎదురు ప్రశ్న వేశాడు పంచశూలమ్.

కొంచెం కంగారు పడ్డాడు. అంతలోనే సర్దుకున్నాడు. "ఆమె తల్లిదండ్రులకు బుద్ధి చెప్పడానికి." అన్నాడు నిర్భయంగా సుభాష్.

"మోహన్ విషయం కూడా అంతే.... అతన్ని చంపితే, అతని తల్లిదండ్రులు దుఃఖంతో కుమిలి పోతారు. వాళ్ల ఏడుపు చూసి, నువ్వు ఆనందిస్తావు."

"నా కోసం మోహన్ని కిడ్నాప్ చేయించారా?"


"ఔను."

"ఎందుకని?"

"నీ తండ్రికి మిత్రుణ్ణే కనుక. ఈ చిన్న వయస్సులో నువ్వు అపరాధాలు చెయ్యకూడదు కనుక......"

"నేను చేస్తున్నవి అపరాధాలు కావు అపరాధుల్ని అంతం చేస్తున్నాను...వాళ్లను కాల్చి పుటం పెడతాను. నామరూపాలు లేకుండా చేసేస్తాను." అన్నాడు ఉద్రేకంగా సుభాష్.

"అదే పొరపాటు. జడ్జి అపరాధుల్ని శిక్షిస్తాడే తప్ప, తన చేతులతో అపరాధుల్ని





గ్రౌెల గోత్రాలు కావరులకెరుక అన్నట్లు తారల గోత్రాలు వారికి దుస్తులు, మేకప్ తయారు చేసే వారికే తెలుస్తాయని చాలా పేరు ప్రఖ్యాతులున్న కాస్ట్యూమ్ డిజైనర్ భాటేనా అంటున్నాడు. అమృతాసింగ్‌కి భుజాలు మరీ వెడల్పుగా వుంటే- పర్వీన్ బాబీకి చిన్న పీసర గూని వుంది, [illegible]కి వక్షోజ సంపద మిక్కుటంగా వుంది- ఇవి బాగా తగ్గించి చూపించేలాగా వారికి దుస్తులు తయారు చేయాలి - శ్రీదేవికి మాత్రం నటనా వుంది చక్కని శరీర సౌష్టవమూ వుంది అంటాడా పెద్దమనిషి.

హింసించదు."

"మరి మీరు చేస్తున్న పనేమిటి?మాటలతోనూ, చేష్టలతోనూ జయరాజ్, గురూజీలను హింసించడం లేదా? వాళ్ల జీవితాలతో చెలగాట మాడటం లేదా?"

"అహింసా వాదిని నేను అఫ్ కోర్స్....-అవసరమైతే హింస తప్పదు"

పంచశూలమ్ అంతర్యం అర్థంకాలేదు సుభాష్‌కి అతను డబుల్ క్రాస్ చేస్తున్నట్లు అనిపించింది తన మార్గానికి అడ్డుతగులుతున్నట్లు స్ఫురించింది వెంటనే "ఈ పాయింట్ మీదనే షాకి ఫోన్ చేసి మిమ్మల్ని అరెస్టు చేయిస్తాను" అన్నాడు

అతని మాటలు విని పకపక నవ్వాడు పంచశూలమ్ "మై గుడ్ బోయ్! నువ్వు ప్రపంచాన్నంతా మోసగించగలవు, కాని, పంచశూలాన్ని మభ్యపెట్టలేవు...రంగు మార్చుకోడానికి మేకప్ చేసుకొని, ఎత్తు పెరగడానికి బూట్సు వేసుకొని, ముఖం మీద ఓ పులిపిరికాయ తగిలించుకుని-నువ్వు సి ఐ డి యిన్‌స్పెక్టర్ అలీషాగా వ్యవహరిస్తున్న రహస్యం సోఫియాకు కూడా తెలియక పోవచ్చు కాని, ఈ పంచశూలానికి క్షుణ్ణంగా తెలుసు" అన్నాడు గంభీరంగా.

అదిరిపడి ఆశ్చర్యంగా సుభాష్ వంక చూసింది సోఫియా

స్తంభించిపోయాడు సుభాష్

కుర్చీలోంచి లేచాడు పంచశూలమ్. "దట్సాల్‌రైట్, మై బోయ్! నీ తెలివిని అభినందిస్తున్నాను ఎలాగూ పట్టాన్ని నీ చేతిలోకి తీసుకున్నావ్ కాని, కళ్లు కాళ్లు తీసి ప్రజల్ని బాధించకు నీవగ చల్లారాలంటే, ముక్కముక్కలుగా ఖండించి, శత్రువుల ప్రాణాలు తీసెయ్"అన్నాడు.

అతను చాలా ప్రమాదకరమైన వ్యక్తి అని నిర్ణయించుకున్నాడు అతన్ని బైటకు పోనిస్తే తన రహస్యాలన్నీ వెల్లడవుతాయని భావించాడు కోపంతో రెచ్చిపోయాడు "ముందు నీ ప్రాణాలు తీస్తాను"అన్నాడు సుభాష్.

"నా ప్రాణాలు తీయగల మనిషి యింత వరకూ పుట్టలేదు"

చటుక్కున డ్రాయరు తెరిచాడు సుభాష్

"రివాల్వర్ తియ్యొద్దు' హెచ్చరించాడు పంచశూలమ్

అప్పటికప్పుడే డ్రాయరులోంచి రివాల్వర్ తీశాడు సుభాష్ "నా మార్గానికి అడ్డు తగులుతున్నారు మీరు, నీతులు బోధిస్తున్నారు ఒకరి మాటలు వినే మనిషిని కాదు నేను మీరు ప్రాణాలతో ఉండటం మంచిది కాదు. చేతులు పైకెత్తండి, భగవంతుణ్ణి తలుచుకోండి." అన్నాడు.

"డియర్!..." ఏదో చెప్పి సముదాయించబోయింది సోఫియా.

"షటప్" గద్దించాడు సుభాష్.

"మై బోయ్! నన్ను చంపే గుండెలున్నాయా నీకు?" అతని కళ్లల్లోకి సూటిగా, తీక్షణంగా చూస్తూ ప్రశ్నించాడు పంచశూలమ్.

మాట్లాడలేదు సుభాష్.ట్రిగ్గర్ మీద వేలు పెట్టి, కాల్చడానికి సిద్ధమయ్యాడు.

"పూర్ బోయ్! నన్ను చంపగల బుల్లెట్ యిండియాలోనే కాదు -ప్రపంచంలోని ఏఫ్యాక్టరీలోనూ తయారు కాలేదు......"

పంచశూలమ్ యింకా ఏదో అనబోతుండగా ట్రిగ్గర్ నొక్కాడు సుభాష్.

'టిక్' అని శబ్దం వచ్చింది కాని రివాల్వర్ పేలలేదు.

కోపాన్ని పట్టలేక పోయాడు. ఖాళీ రివాల్వర్‌ను నేలకేసి కొట్టాడు సుభాష్.

అంత వరకు గుప్పెట్లో ఉన్న రివాల్వర్ గుళ్లు డ్రాయరు మీద వేశాడు పంచశూలమ్. "మై బోయ్! నీ కోరిక త్వరలోనే తీరుతుంది. కొద్ది రోజుల్లోనే నా మరణాన్ని చూస్తావు నువ్వు...కాని...కాని ఆనాడు నాశవం మీద పడి ఏడవవద్దు. పశ్చాత్తాపపడవద్దు." అని ఒక్కక్షణం కళ్లు మూసుకున్నాడు. దీర్ఘంగా శ్వాస తీసుకున్నాడు. చర చరా అక్కడి నుండి వెళ్లిపోయాడు పంచశూలమ్.

అతని మాటలు విని శిలా ప్రతిమల్లా స్తంభించిపోయారు సుభాష్, సోఫియాలు!

59

సాయంకాలం ఆరు గంటలయింది

యధాప్రకారం, క్లుప్తంగా అలంకరించుకుంది ఊర్వశి. "అమ్మా! ఆఫీసు కెళుతున్నాను." తల్లికి చెప్పింది.

"చెల్లాయ్ పెళ్లి గురించి ఏం చేశావ్?" అహల్య ప్రశ్నించింది.

గతుక్కుమంది ఊర్వశి అంతలోనే ధైర్యం తెచ్చుకుంది. "నువ్వేమీ బెంగపెట్టుకోకు. అన్ని ఏర్పాట్లు జరిగిపోయాయి" అంది.

"అబ్బాయికి ఉద్యోగం యిస్తానన్నారా?"

"ఆర్డర్సు వేసేరు."

అహల్య కళ్లు ఆనందంతో మెరిశాయి 'ఎమ్మెల్యే దీపాదేవి దేవత లాంటిది మల్లికకు కూతురు పుడితే ఆమె పేరే పెట్టుకోవాలి' అంది.

చిన్నగా నిట్టూర్చింది ఊర్వశి "వెళ్లొస్తానమ్మా!" అంది.

"అది సరే ఆర్డర్సు ఎప్పుడొస్తాయి?"

"ఒకటి రెండు రోజుల్లో వస్తాయమ్మా!"

"పురోహితుల్ని పిలిపించి ముహూర్తం పెట్టించమంటావా?"

"తల ఊపింది ఊర్వశి"

"ఎన్ని రోజుల్లో పెట్టించమంటావ్?"

"రెండు మూడు రోజుల తర్వాత - ఎప్పుడైనా ఫర్వాలేదు." తాత్కాలికంగా తల్లిని తృప్తి పరచాలని సమాధానం చెప్పింది ఊర్వశి.

"రేపు మంచిరోజు. ముహూర్తం పెట్టి-

ముంతాజ్ ఉబలాటం



ఒకనాటి మేటి నటి ముంతాజ్ చాలా కాలం తర్వాత మళ్ళీ సినిమాల్లోకి అడుగు పెడుతున్నదన్న విషయం తెలిసిందే అయినప్పటికీ మొదట అనుకున్న విధంగా నితుమన్ మోహన్ నిర్మించే 'మహా సంగ్రామ్'లో నటించటం లేదట

మహేష్‌భట్ నిర్మించే చిత్రంలోనే నటించాలని ఉవ్విళ్లూరుతున్నదట బహుశా ఈ చిత్రంలో జాకీ ష్రాఫ్ హీరోగా నటించవచ్చునంటున్నారు

మహేష్ భట్‌తోనే కలిసి పని చేయాలనుకోవటానికి ఆంతర్యమేమిటో ఎవ్వరికీ అంతు చిక్కటం లేదట. గతంలో భట్ చిత్రాలు (తాను నటించినవి) విజయం పొందాయేమో? ఏమైనా చాలా కాలం తర్వాత భట్‌తో కలిసి పని చేస్తున్న ఈ చిత్రం ఎంత వరకు సక్సెస్ అవుతుందో!

స్తాను"

"అలాగే ఆఫీసుకు టైమవుతోంది - వెళ్లొస్తాను"

"అన్నట్టు, అబ్బాయికి ఓ మంచి వాచీ కొను"

"అలాంటి హంగులన్నీ నేను చూస్తా నమ్మా! నువ్వేమీ కంగారుపడకు వెళ్ళొస్తా "అని, పాతబడిన పెంకుటింట్లోంచి బైటకు నడిచింది ఊర్వశి

అదే సమయంలో ఓ స్పోర్ట్స్ కారు వచ్చి, ఆ యింటి ముందు ఆగింది డ్రైవింగ్‌సీట్లో కూర్చుని ఉన్నాడు పంచశూలమ్

అతన్ని చూడగానే నమస్కారం చేసింది ఊర్వశి

"పనిమీద వెళుతున్నావా?" ప్రశ్నించాడు పంచశూలమ్

"లేదు చెప్పండి"

"మీకు ఇతరత్రా పనులు లేకుంటే, కారెక్కు"

ఎదురుచెప్పలేదు ఊర్వశి డోర్ తెరుచుకుని, అతని పక్కన కూర్చుంది

కారుని ముందుకుపోనిచ్చాడు పంచశూలమ్ అతని పెదవుల మధ్య ఉన్న ఎర్ర పైపు వెలుగుతోంది గుప్‌గుప్‌మంటూ పొగ వస్తోంది పైపులోని పొగాకు చింతనిప్పులా కాలుతోంది

"అనవసరంగా మీరు శ్రమ తీసుకున్నారు ఎవరిచేత కబురుచేసినా వచ్చేదానిని"

కొంత దూరం వెళ్ళాక మెల్లిగా అంది ఊర్వశి

"మనిద్దరి మధ్యా మూడో వ్యక్తి ఉండకూడదు" అన్నాడు పంచశూలమ్

"మనమధ్య రహస్యాలేమున్నాయి?"

"చాలా ఉన్నాయి"

"సెలవివ్వండి"

"నువ్వు తొందరపడ్డావ్?"

"ఏ సందర్భంలో?"

"భీమరాజు విషయంలో అతను నీ తల్లికి ద్రోహం చేసిన మాట నిజమే కాని, ప్రతీకారభావంతో చాలా రిస్క్ తీసుకున్నావ్?"

"అంటే?"

"పోలీసుల లాకప్‌లో ఉన్న మనిషిని హత్య చేశావ్ అబ్దుల్లా, షాలు నీ మీద ఓ కన్నువేసి ఉంచారు ఏక్షణంలోనైనా నీ చేతులకు సంకెళ్లు వేస్తారు"

ఉలిక్కిపడింది ఊర్వశి అతని ముఖంలోకి పరీక్షగా చూసింది

"ఆశ్చర్యపోవద్దు దేవుడికి కూడా తెలియని రహస్యాలు నాకు తెలుస్తాయి అయితే నువ్వు చేసింది తప్పని చెప్పడంలేదు నేను"

"షా కూడా మీలాగే నన్ను అనుమానించాడు"

"అతను తెలివైనవాడు నువ్వు అదృష్టవంతురాలివి అందుకే, నిన్ను అనుమానించినా అరెస్ట్ చెయ్యలేదు"

అప్పటికే, సిటీ విడిచి పెట్టి చాలా దూరం వచ్చింది కారు.

"సంభాషణ మార్చాలనుకుంది ఊర్వశి. ఇలా ఎక్కడికి తీసుకెళుతున్నారు నన్ను?" అని అడిగింది.

"జైలుకు మాత్రం కాదు."

"జైలుకే కాదు - నరకానికి తీసుకెళ్లినా నాకు భయంలేదు...భయమన్నది గుర్తు పెట్టుకుంటే క్షణానికోసారి చచ్చిపోవాలి నేను." అని, అటూ ఇటూ చూసి "బేగంపేట వైపుకు వచ్చాం అది ఊర్వశి".

"ఔను. ఏరోడ్రోమ్‌కి వెళుతున్నాం"

"ఎందుకు"

"నీ పార్టనర్ పారిపోతోంది."

"ఎవరామె?"

"ఎమ్మెల్యే దీపాదేవి ముస్లింయువతిలా బురఖా వేసుకుని పాకిస్తాన్‌కి ప్రయాణమయింది నీకు గుండెలుంటే వెళ్లి కలుసుకో"

"ఆ రాక్షసి ఇంకా బ్రతికే ఉందా?" కోపంగా అడిగింది ఊర్వశి

"నీ ఋణం తీర్చకుండా ఎలా చచ్చిపోతుంది? ఆమె ఎయిర్ బ్యాగ్‌లో లక్ష డాలర్లు ఉన్నాయి, వడ్డీతో సహా వసూలు చేయాలి నీ కుటుంబానికి జరిగిన అన్యాయానికి ప్రతీకారం తీర్చుకో" అని ఏర్‌పోర్ట్ పార్కింగ్ ప్లేస్‌లో కారు ఆపాడు పంచశూలమ్

కోపోద్రేకాలతో కారు దిగబోయింది ఊర్వశి

"డేష్ బోర్డులో సైలెన్సర్ అమర్చిన రివాల్వర్ ఉంది ఆత్మ సంరక్షణకోసం పనికి వస్తుంది జాగ్రత్తగా తీసుకెళ్ళు నువ్వు వచ్చేంతవరకు నేను కారులోనే ఉంటాను" అన్నాడు పైప్ పీలుస్తూ పంచశూలమ్

డేష్ బోర్డులోంచి రివాల్వర్ తీసింది మొల్లో పెట్టుకుంది డోరు తెరిచింది చర చరా ఏర్‌పోర్ట్ లోపలకు బయలుదేరింది ఊర్వశి

60

ఏర్‌పోర్ట్‌లో-

ముగ్గురు ముస్లిం యువతులు ముసుగులు వేసుకుని- దూరం దూరంగా మూడుకుర్చీల్లో కూర్చుని ఉన్నారు

ఓ స్త్రీ పక్కకెళ్ళి కుర్చీలో కూర్చుంది ఊర్వశి

కాని, ఆమె ఊర్వశి వంక చూడలేదు

అయినా, తన ప్రయత్నాన్ని విరమించుకోలేదు "మినిస్టర్ మహమ్మద్‌గారు మీకో మాట చెప్పమన్నారు" అంది ఊర్వశి

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

FIRST & FOREMOST CHOICE OF TELUGU READERS FOR OVER 81 YEARS NOW.

Presents

సూపర్ హీరో

By

మన్నెం శారద





తెరపై అతను యువాంధ్రుల హృదయ విజేత. కానీ తెర వెనుక అతను జీవితంలో పడ్డ ఘర్షణలూ, పోరాటాలూ తెలుసుకోవాలంటే...

"సూపర్ హీరో" అంతరంగాన్ని చదవండి!

త్వరలో విడుదల!

పేరడీలు పేరడీలు... మాటల గారడీలు

భాగవతుల సుబ్రహ్మణ్యం

సంక్షిప్తంగా...

నిజమైన పేరడీ ఒరిజినల్‌ను జ్ఞాపకం చెయ్యాలి... మాతృకలాగానే వుంటూ లర్థాన్ని లఘువు చేస్తూ తల్లివేలితో తల్లి కన్నే పొడిచేలా రూపొందే రచనా పుత్రికను 'పేరడీ' అనవచ్చు! గొప్ప పేరడీ కొన్నిసార్లు వివిధ సందర్భాల్లో మూలకృతిగానే చెలామణీ కావచ్చు!

పేరడీకారుడు తన కాలపు ఆచార వ్యవహారాలనూ, రాజకీయ- నైతిక పద్ధతులనూ- విలువల్నీ వ్యంగ్యంగా నిరసించడం అవసరం. లేకుంటే పేరడీకి ప్రయోజనం లోపిస్తుందని 'ఎన్‌సైక్లోపీడియా బ్రిటానికా'లో (14వ ఎడిషన్, 17వ వాల్యూం) ఇ.వి. నాక్స్ రాశాడు

ఆధునిక కవిత పేరడీలకు భేషైన సదవకాశం. -రచయిత

ఖూనీకోర్

వచ్చినవాడు కథకుడు
ఫారిన్ నవలాసంద్రం నుండి ఇ
న్ఫర్మేటివ్ ఐడియాల్ చదివి
అత్యపురూప ఆంధ్ర సాహితిన్
చెరచి విదేశీ వాడ్ని మ్రుచ్చి
లించుచు, పరమ రోత- క్రయిమ్
చేసెనొ ఆ భావదాసి భ్రాంతి
పడిన లిటరేచరెంత చెత్తరా!

దాశరథి 'అగ్నిధార' కవితాసంపుటి
1949 సాహితీ మేఖల ప్రచురణ
దాశరథి 'చంద్రోదయం' కవితకు పేరడీ

స్టాప్! లుక్ అండ్ ప్రొసీడ్

ఆగు!
ప్రస్తుతం నీదశ
గొంగళిపురుగు!
చూడు!
ఆత్మావలోకనం అనే
ప్యూపా దశలోకి అడుగిడు!
పురోగమించు!
బటర్‌ఫ్లైగా
అవతరించు!
కొత్త శకాన్ని ఆవిష్కరించు!

ఎల్లోరా కవిత 'శిక్షణ తరంగాలు'
ఎల్లోరా 'శ! రా! సడు! ఆగు!'కు పేరడీ

తెల్గూ సెల్ఫ్ పోర్ట్రయిటు

తెలుగే మాట్లాడే పాత్రలు
తెల్లవాడి నవల్లోంచొస్తాయి,
స్టయిల్లో ఏంటో రాస్తూ
'తెలుగే సుమా!' అని నెట్టుకొస్తున్నాను
శైలి అంటావేంటి సంగతి?
హాపీగా చెప్పిందే చాలు వాళ్లకి.
సాహిత్యం చక్కంగా రాయడం
ఎప్పటికీ నా వల్ల కాదు,
'లిటరరీ గోల్డ్ మైన్'ల్లాంటి ఫారినర్ల
రచనల్లోంచి తవ్వేవాణ్ణి
అదే మిడిసిపాటు. అసల్నాలో వర్తేది?

ఆరుద్ర 'పైలాపచ్చీసు'నుండి
ఆరుద్ర 'ఎడబాటు కాటు'కు పేరడీ

సమీక్షోత్సాహం

థ్రిల్లు చెలంగే
నూత్న విధమ్ముల
సీన్‌ల పేర్పు
ఫిలుముల సాగసే తరిగి
విసుగొచ్చాయీ మధ్య
భేదం లేకా సోదితొ నిండి
ఎవ్వేరి ఫ్రేమున కోలాహలమై
దద్దరిల్లినవి డైలాగులు!
హద్దులెరుగని వాద్యఘోషతో
సుత్తిపెట్టి చంపినది
మోతల సంగీతం..
హర్షింపనేలేం దర్శకత్వం .
తెలుసును!... అయినా
నిర్మాత ఏడ్చే ముఖం చూసి
'సూపర్ హిట్ట'ని రివ్యూ రాయాలంటూ
పదాలు వెతుకుతు కూచున్నావ?..

"వలపు చెలమలు"
శ్రీరంగం నారాయణబాబు ఖండకావ్యసంపుటి
శ్రీరంగంనారాయణబాబు 'ప్రకృతిలోభీభత్సం'కు పేరడీ

-భాగవతుల సుబ్రహ్మణ్యం

ఆమె ఊర్వశి వైపు తిరిగింది. "నాకు తెలుగురాదు." అంది ఉర్దూలో.

కాని, అక్కడి నుండి లేవలేదు ఊర్వశి.

"మాది పాకిస్తాన్... మా దూరపు బంధువుల్ని చూడ్డానికి నా భర్తా, నేనూ పదిరోజుల క్రిందట హైద్రాబాద్ వచ్చాం. తిరిగి మా దేశం వెళ్ళిపోతున్నాం. ఇక్కడి మంత్రులెవరూ మాకు తెలియదు... అదో, ఆ కుర్చీలో కూర్చున్నస్త్రీ ఇండియన్‌లా ఉంది. ఆమెను కలుసుకోండి." అంది తిరిగి ఉర్దూలో- ఆ స్త్రీ.

ముందుకు దృష్టిని సారించింది ఊర్వశి. ఎదుటి కుర్చీలో కూర్చున్న బురఖా స్త్రీ తన వంకే చూస్తున్నట్లు గమనించింది. పాకిస్తాన్ యువతికి క్షమాపణలు చెప్పుకుంది. ఎదుటి స్త్రీ దగ్గర కెళ్ళింది. "మేడమ్! మినిస్టర్‌గారు మీకో ముఖ్యమైన విషయం చెప్ప మన్నారు" అంది.

"ఏ మినిస్టర్‌గారు ?" గొంతు మార్చి ప్రశ్నించింది దీప.

"మహమ్మద్‌గారు."

అటూ- యిటూ దృష్టిని సారించింది తమను ఎవరూ గమనించడంలేదని నిశ్చయించుకుంది. "ఏమిటది?" అని అడిగింది- దీప.

"ఇక్కడ కాదు. టాయిలెట్ దగ్గరకు రండి, చెబుతాను." అని, సమాధానానికి ఎదురు చూడకుండా దూరంగావున్న టాయిలెట్ వైపు నడిచింది ఊర్వశి.

బురఖాలో ఉన్న దీప ఎయిర్‌బ్యాగ్ చేత్తో పట్టుకుని, ఆమెను అనుసరించింది.

ఇద్దరూ లావెటరీలో కెళ్ళారు.

లోపలి వైపు తలుపు బోల్ట్ వేసింది ఊర్వశి.

"ఏమిటో త్వరగా చెప్పు. ఫ్లయిట్‌కి టైమవుతోంది." అంది దీప.

"మీ దగ్గరున్నది నకిలీ టిక్కెట్టు. అసలు టిక్కెట్టు తీసుకొచ్చాను."

కంగారు పడింది దీప "మహమ్మద్ అంత మోసం చేశాడా?" అంది

"మంత్రులు మోసం చెయ్యరు సెక్రటరీలచేత చేయిస్తారు. నిజం చెప్పాలంటే, మిమ్మల్ని పాకిస్తాన్ పంపడం మహమ్మద్‌గారికి యిష్టం లేదు."

"ఎవరు చెప్పారు నీకు?"

"ఆయన సెక్రటరీ చెప్పాడు అసలు టిక్కెట్టు అతని దగ్గరే ఉంది. దొంగిలించి తీసుకొచ్చాను."

"ఏదీ చూపించు."

"ఇంతకూ,మీరు ఎమ్మెల్యే దీపాదేవేనా?"

పంచశూలమ్

"అనుమానంగా ఉందా?" అంటూ బురఖా పైకితీసింది దీప.

అదే సమయంలో, మొల్లోంచి రివాల్వర్ బైటకు లాగింది ఊర్వశి. దానిని దీప గుండెలకు గురి పెట్టింది.

అకస్మాత్తుగా ఎదురైన ఆ ప్రమాదానికి అదిరిపోయింది దీప. "ఏమిటిది?" అంది.

"డెత్ టిక్కెట్..."

"నీ మరిదికి ఉద్యోగం వేయించాడు మహమ్మద్. రేపో, ఎల్లుండో ఆర్డర్స్ వస్తాయి..."

"మీ యింటి కొచ్చినప్పుడు కూడా యివే మాటలు చెప్పావ్. నా చేతిలో చావు దెబ్బలు తిన్నావ్. ఇప్పుడు నేను వచ్చింది- నిన్ను ఉద్యోగం అడగడానికీ కాదు, పాకిస్తాన్ పంపడానికీ కాదు- సరాసరి పై లోకానికే టిక్కెట్టు తెచ్చాను."

"నేను చేసిన తప్పేమిటి?"

"నా తండ్రిని మాకు దక్కకుండా చేశావ్..."

"నీ తండ్రెవరు?" ఆశ్చర్యంగా ప్రశ్నించింది దీప.

"భీమరాజు... అతను కుస్తీలు పట్టిన ప్రతి నగరానికీ వెళ్ళావ్. ఫస్టుక్లాసు టిక్కెట్టు తీసుకుని అతని కెదురుగా కూర్చున్నావ్ అతను బసచేసిన హోటల్లో పక్కగదులు తీసుకున్నావ్. నీ వగలతోనూ, వొంపులతోనూ అతన్ని వల్లో వేసుకున్నావ్. మమ్మల్ని అనాధల్ని చేశావ్."

"అతను నీ తండ్రి అని తెలీదు. ఎప్పుడో, యిరవై సంవత్సరాల క్రిందటి విషయమది. ఆ కథే మరచిపోయాను."

"ఆ కథ మరచిపోయావ్, అతన్నీ మరచిపోయావ్, పుస్తికట్టిన ప్రతి ఒక్కడినీ మరచిపోయావ్. నీ బతుకు బైట పడుతుందని పాకిస్తాన్ పారిపోబోతున్నావ్. అక్కడ కొత్త జీవితాన్ని ప్రారంభిస్తావ్. ఎంతోమందిని మోసగిస్తావ్. మళ్ళీ కొన్ని కాపరాలు కూలగొడతావ్. నీలాంటి దుర్మార్గురాలు ప్రాణాలతో ఉండకూడదు." అంటూ, ఎడమ చేత్తో వాటర్‌టాప్ ఓపెన్‌చేసి, కుడిచేత్తో రివాల్వర్ పేల్చింది ఊర్వశి.

'బుస్' అన్న రివాల్వర్ శబ్దం, టాప్‌లోంచి వస్తున్న నీళ్ళ ధ్వనిలో మిళితమైపోయింది.

అరవబోయింది దీప. ఆమె నోరు నొక్కింది ఊర్వశి. కసిగా మరో మారు రివాల్వర్ పేల్చింది. ప్రాణాలు విడిచి పెట్టింది దీప. పక్కకు వాలిపోయింది.

ఆమె చేతిలోని ఎయిర్‌బ్యాగ్ తీసుకుంది ఊర్వశి. రివాల్వర్ బ్యాగ్‌లో పెట్టింది. బురఖా వేసుకుంది. బైటకు వచ్చి తలుపు మూసింది. కారు పార్కింగ్ వైపుకు బయలుదేరింది.

దూరంనుండే ఆమెను గమనించాడు పంచశూలమ్. ఫ్రంట్‌డోర్ తెరిచాడు.


దడ- దడ లాడుతున్న గుండెలతో, ఒగురుస్తూ కారులో కూర్చుంది ఊర్వశి.

కుడి చేతిమీది పచ్చబొట్టు మీదకు దృష్టిని సారించాడు పంచశూలమ్. "దీవను ఆర్పేశావను కుంటాను." అన్నాడు అర్థోక్తిగా.

"అలాంటి ప్రశ్నలు అడగొద్దు. మీకు జవాబు చెప్పేస్థితిలో లేను. మళ్ళీ ఏదైనా అడిగారో ఆత్మహత్య చేసుకుంటాను."

ఆమె పరిస్థితిని అర్థం జేసుకున్నాడు. మానసికంగా అలసిపోయిందని వూహించుకున్నాడు. విలాసంగా పైప్ పీలుస్తూ, స్పోర్ట్సుకారు స్టార్ట్ చేశాడు పంచశూలమ్.

(ఇంకావుంది)



ధ్వజస్తంభం

ఒకప్పుడాలు అమ్ముకునే అబ్బాయికి కళ్ళ వైద్యం చేసేవాడు మా తాతగారు ఆయన నాకు వరుసకు తాతగారు ఆయుర్వేద వైద్యుడు కళ్ళల్లో రోజు ఆ అబ్బాయికి కలికం పెడుతూ, కళ్ళు తెరవగానే యెట్లా వుందని అడుగుతుండే వాడు వాడు 'బాబూ' కనబడుతోందండి" అని సమాధానం చెప్పేవాడు "ఏం కనబడుతోంది?" అని ఆయన ప్రశ్నించేవాడు 'ఆకాశం' అయ్యగారు' అయితే ఎదురుగా వున్న ధ్వజస్తంభం కనబడుతోందా? ధ్వజస్తంభం చూపించి అడిగే వాడు 'కనబడటం లేదు' అని రవీమని చెప్పేవాడు అసలే మా తాతగార్కి చచ్చేటంత కోపం వేలుకున్న మందు కళ్ళల్లో కోపంతో పెడుతూ "వెధవా" అంత దూరాన వున్న ఆకాశం కనబడగా లేంది, యింత దగ్గరున్న ధ్వజస్తంబం కనబడదా? నాకు డబ్బివ్వాల్సి వస్తుందని నాటకాలాడతావా? రేపు చూడు, ధ్వజస్తంభం కనబడేలా చేసి, ఆకాశం కనబడకుండా చేస్తా నీ రోగం కుదిరి పోతుంది" అనే వాడు ఆ అమాయక చక్రవర్తి ఇది గుర్తొచ్చి నప్పుడల్లా మేము నవ్వుకుంటుంటాం

—ఎస్. మారుతీబాల

సినిమా కోసం వేషాలు !

ఒకసారి చిన్నతనంలో, సినిమాకు వెళ్లడానికి నాదగ్గర, నామిత్రులు దగ్గర డబ్బులు లేవు. అవి ఆరోతరగతి చదువుతున్న రోజులు ! ఇంట్లో డబ్బులు అడగటానికి ధైర్యం వుండేదికాదు! సాయంత్రం బడి అయిపోయింది. మా స్నేహితులమంతా అనుకున్న పథకం ప్రకారం ఊరిచివర శివాలయం దగ్గరకు వెళ్లాం! శివాలయంలో విభూతి నామాలు దట్టంగా అద్దుకున్నాం! సోమవారం కావడంవలన భక్తులసంఖ్య బాగానేఉంది. శివాలయం గట్టుమీద తెల్లటి గుడ్డపరచి బాల సన్యాసులలాగా వచ్చేపోయే భక్తులకు కనిపించి (నటించి) అర్థించాం! -అంతే! మా పథకం పారింది. సుమారు గంటలో.. పదిరూపాయల చిల్లర పోగయింది శివుడికి కొబ్బరికాయ కొన్నాం! "మా తప్పులు క్షమించవయ్యా శివయ్యా!" అని లెంపలేసుకుని పూజారి యిచ్చిన ప్రసాదం ఆరగించి, విభూతిరేఖలు తుడిచేసుకొని,



'టింగు రంగా' అంటూ సినిమాహాలు వద్దకు చేరుకొని, ఆరోజు అనుకొన్న సినిమా చూసి ఆనందంగా ఇంటికి చేరుకున్నాం.

"ఆ రాత్రి నాకుమాత్రం నిద్రపట్టలేదు బాలసన్యాసుల వేషం వేసి ఎందుకుభక్తులను పైసలు అర్థించాం!" అంటూ నా మనసు క్షోభ పడటం మొదలుపెట్టింది. మరునాడు మామూలుగ బడికి వెళ్లాను. తెలుగుమాస్టారు పాఠంచెబుతూ మధ్యలో ఆగి, రాజువంక, కోటిగాడు, సత్తిగాడు, నావంక చూసి, "అచ్చం మీలాగే శివాలయం దగ్గర బాలసన్యాసులు వున్నారు" అన్నారు. మా కందరికి 110 డిగ్రీల టెంపరేచర్, మొదలైంది. "నిజం చెప్పకపోతే శివుడు శాపం యిస్తాడు!" అని తెలుగు మాస్టారు బెదిరించారు. ఆ దెబ్బకు నాకు చెమటలు పట్టి "అవునండి సినిమా డబ్బుల కోసం వేషం వేసింది మేమేనండి! మీరు కూడా మాకు దానం చేశారా? క్షమించండి!" అన్నాను నేను దానం చెయలేదుమీ వేషాలు కనిపెట్టాను!" అన్నారు మాస్టారు అంతే! క్లాసంతా గోల.. గోల!!! చప్పడు ..!!! మాలోసిగ్గు!!!

—జోగిమహంతి సుధాకరరావు.

గురుమూర్తిసంజ్ఞలు



నేను ఆ ఆపీసులో చేరి వారం రోజులౌతోంది డిటెక్టివ్ పుస్తకాలు ఎక్కువగా చదువుతుండడం వల్లనేమో, ప్రతి వాళ్ళని అబ్జర్వ్ చేయడం నా హాబీగా మారింది అలా ఆపీసులో వాళ్ళని శ్రద్ధగా గమనిస్తున్న నాకు గురుమూర్తి ప్రవర్తన వింతగా తోచింది గురుమూర్తి ఎవరితో మాట్లాడకుండా, తన పని తను చేసుకుపోయే సీదా సాదా వ్యక్తి కానీ, అప్పుడప్పుడు మా అటెండర్కి ఏవేవో సంజ్ఞలు చేస్తుండడం నేనెన్నోసార్లు గమనించాను పోనీ గురుమూర్తి ఏమన్నా మూగవాడా అంటే ఊహుం, నేను చేరిన రోజు పలకరిస్తే ముక్తసరిగా మాట్లాడాడు మరి అలాంటి గురుమూర్తి ఎవ్వరితో మాట్లాడకుండా కేవలం మా అటెండర్కి మాత్రమే సంజ్ఞలు చేయడం వాటికి సమాదానంగా మా అటెండరు కూడా ఏవేవో సంజ్ఞలు చేయడం చూస్తుంటే నా డిటెక్టివ్ బుర్రకి అనుమానం కలగసాగింది

రోజూ వాళ్ళ సంజ్ఞలు చూస్తున్న నేను ఇహ వుండబట్టలేక మా ఆపీసర్ దగ్గరికెళ్ళి గురుమూర్తి అటెండర్ల సంజ్ఞల గురించి, నేను రోజూ గమనిస్తున్న విషయం చెప్పాను అంతేకాదు, వాళ్ళిద్దరు కలిసి ఏదో కుట్ర పన్నుతున్నారని నా డిటెక్టివ్ బుర్రకొచ్చిన ఆలోచనని మా ఆఫీసర్ బుర్రలోకి పంపాను

మా ఆపీసరుగారు ఎంతో సీరియస్సైపోయారు వెంటనేగురుమూర్తిని, అటెండరుని పిలిపించారు

ఆఫీసులో వాళ్ళిద్దరు అలా ఎందుకు ప్రవర్తిస్తున్నారో, వాళ్ళ సంజ్ఞలకి అర్ధమేమిటో సంజాయిషీ అడిగారు

దానికి గురుమూర్తి చిన్నగా నవ్వి చేత్తో సంజ్ఞ చేశాడు అటెండర్ని చెప్పమన్నట్టుగా

"గురుమూర్తి గారికి ఈ మద్య తరచు నోటి పూత వస్తోందండి నోటి పూతతో మాట్లాడ్డం ఎంత కష్టమో మీకు తెలుసుకదా! అందుకే గురుమూర్తిగారు నాకు సంజ్ఞల బాష నేర్పారు అందుకే ఆయనేది చెప్పదలచినా సంజ్ఞల ద్వారానే తెలియజేస్తారు సరే ఇహ ఆ సంజ్ఞ లు నా కలవాటు కావడం కోసం నేనూ సంజ్ఞలే చేస్తాను మాట్లాడకుండా వినయంగా చెప్పాడు అటెండరు

ఇహ నన్ను మా ఆపీసర్గారు ఏ విదంగా చూసి వుంటారో ఊహించుకోండి!

— ప్రతాప వెంకట సుబ్బారాయుడు



కథల వర్క్‌షాప్-3

అనగా అనగా ఓ పట్టభద్రుడు!

ఉత్సాహంగా చాలామంది పాల్గొన్నారు రచయితలు ఎక్కువేగా -రచయిత్రులు వారికన్నా తక్కువగా పాల్గొన్నారు యీసారి - కథకి మేమిచ్చిన "వస్తువు" చెబుతున్నది కారణం!- "పట్టభద్రుడు బదులు పట్టభద్రురాలు" అని వుంటే యీ కథకు మరో కోణం-మరో మలుపు కావచ్చునేమో -మొత్తంమీద నూటికి 96 మంది ఉద్యోగం కోసం పడ్డ పాట్లునే "ప్లాటు"గా ఎంచుకున్నారు కథా కథన శైలిలో పరిస్థితుల్ని పాత్ర మనస్థితిని రచయిత వర్ణించుకుంటూ చెప్పుకుపోడానికి ఎటువంటి ప్రయత్నం చెయ్యాలో - పరోక్షంగా చెప్పాలనే యీ శీర్షికని 'అనగనగా' మకుటంతో యిప్పటికి మూడుసార్లు యిచ్చాము- తరువాతి శీర్షిక "హనీమూన్ చలో" అన్నాం అంచేత యువ అనగా వర్ధమాన రచయితలు బహుపరాక్! అనగా అనగా అంటూ కద చెప్పే పద్ధతికి యీసారితో స్వస్తి - మరో పద్ధతిలోకి మారండి!

ఇక యీసారి మూడు కతలు సెలక్టు చేశాము- అందులో ఒకటి యీసారి రు 100ల బహుమతికి వేస్తున్నాము- తతిమ్మా రెండూ మామూలు ప్రచురణక్రింద వీలువెంబడి వేస్తాము ఈసారి ఎన్నికైన కతలలో ఒకటి - నిరుద్యోగ సమస్య పరిష్కారంలో విదవా వివాహం చేసుకోవాలనే సంస్కారం కలిగిన ఒక యువకుడి కద వుంది

రెండు - నిరుద్యోగం భరించలేక హతాశుడై - అజ్ఞాతవాసంలోకి "తిరుగుబాటు" తత్వంలోకి పోయిన మరో యువకుడి ట్రాజెడీ కద

... పిత్రు ... గొప్పది కుల వృత్తి ... ఏదీ లేదు గువ్వలచెన్నా అంటూ నీతిని బోదించే కథ వున్నది మూడింటిలోను కదను నడిపించే తీరు బాగున్నది తెలిసిన వస్తువే అయినా ముగ్గురు మూడు రకాలుగా చెప్పుకుపోయారు కనుక చదివించుతాయి "వైవిద్యం" కోసం రచయిత నిరంతర కృషి చేయాలి

కథల వర్క్‌షాప్-3లో కథలు ఎంపికయిన ముగ్గురి పేర్లు:-

- భద్రాచలం శశితేజ్ (భద్రాచలం)

ఎ. వేణుగోపాల కృష్ణంరాజు (విశాఖపట్నం)

ఇ.టి. రామారావు (శ్రీహరికోట)

లక్కీ-డిప్‌లో ఈ క్రింది ఇద్దరూ వచ్చారు. వారికి 6 మాసాలపాటు వీక్లీ బహుమతిగా అందుతుంది.

(1) ప్రతాప వెంకట సుబ్బారాయుడు (హైద్రాబాద్)

(2) ఎం. అన్నపూర్ణ (పాతూరు)

అనగా అనగా ఓ పట్టభద్రుడు

రు.100/-ల బహుమతి కథ!

- భద్రాచలం శశితేజ్

"సామవేదం కార్తికేయశర్మ! వెరీగుడ్ నేమ్. పాత పేరే అయినా లయాన్విత ... ..." చిన్నగా నవ్వుతూ పరికించాడు కుర్చీలో వ్యక్తి. ప్రశాంతంగా అలాగే అతడివైపు చూస్తూండి పోయాడు శర్మ

"చూడబ్బాయ్! అసలు మీ స్వగ్రామం యేది"

ఆ అప్లికేషన్‌లో 'గోకవరం' అని రాసే వుంది. చదివాడు. అయినా అడిగాడు. శర్మ చెప్పాడు. అడిగేవాడికి చెప్పేవాడు లోకువ. అందునా ఆ అడిగేవాడు తనకు ఉద్యోగం ఇవ్వగల కుర్చీలో కూర్చుంటే ఇహ చెప్పనక్కర్లేదు.

ఎలాంటి వణుకుగాని ఇంటర్వ్యూ అనే ధ్యాసగాని శర్మలో లేవు. కారణం తనకి ఇదే తొలి ఇంటర్వ్యూ కాదు గనక ఏదో నిర్లిప్తత గాంభీర్యం అతడి వదనంలో ప్రస్ఫుటంగాఅగుపిస్తున్నాయి. ఎందుకంటే...ఏమో. తనకి ఈ ఉద్యోగం వస్తూందనే గట్టి నమ్మకం అతడు పెట్టుకోకపోవడం కావచ్చు

తనకున్న క్వాలిఫికేషన్లు అనేకమంది ఇతర నిరుద్యోగులతో పోలిస్తే ఏపాటి? బోడి బి.ఏ. డిగ్రీ ఫస్ట్‌క్లాస్‌లో పాసయ్యాడు అంతేనా...? వేదాంతిలా ... కంగా ఆలోచిస్తూన్నాడు శర్మ. తన ...బంలో ఎవరూ ఓ రెండురాళ్ళు వెనక వేసుకోక పోవడానికి గల కారణం ఈ అనవసరమైన తర్కమేనేమో? ఎదుటివాడిని వంచించి బాగుపడటంలో గల సంతృప్తిని బొత్తిగా రుచిచూడటం ఇష్టంలేని వాళ్ళ పరిస్థితి ఇంతే!

"ఈ ఉద్యోగానికి ఎంత ఎక్స్‌పెక్ట్ చేస్తూన్నావు" తరువాత ప్రశ్న అడిగాడు కుర్చీలో వ్యక్తి.

"నా శ్రమకి ప్రతిఫలం చాలు. అట్‌లీస్ట్ ఆరువందలు" చెప్పాడు శర్మ.

"మీ కుటుంబంలో ఎంతమంది ఉంటారు"

"ఆరుగురం. ముగ్గురు చెల్లెళ్ళు, మా తల్లిదండ్రులు"

"ఈ మహానగరంలో ఆ సంపాదన ఏ మూలకి వస్తుందంటావు" జాలిగానే అన్నట్టున్నాడు.

"అయినా బ్రతక్కగలం కదండీ" శర్మ గొంతులో ఆత్మవిశ్వాసం ధ్వనించింది. కుర్చీ-

లో వ్యక్తి నిట్టూర్చాడు. కాసేపు నిశ్శబ్దంగా ఉండి ఏదో నిర్ణయం తీసుకున్నవాడిలా అన్నాడు.

"నీలాంటి వాళ్ళని చూస్తూన్నప్పుడల్లా నాకు బాధ అన్పిస్తుందోయ్" ఆశ్చర్యపోవడం శర్మ వంతయింది. ఈ మహానుభావుడికి నా మీద ఇంత కనికరం పుట్టడానికి గల కారణం ఏమైయుంటుందాని! శర్మ ఏం మాట్లాడలేదు.

"చూడు మిష్టర్....."

"శర్మ" అందించాడు.

"శర్మా! ఈ రోజుల్లో ప్రతిభ వున్నా పట్టం గట్టేనాధుడులేడు. అలాంటప్పుడు అదీ ఇదీ అని యోచించకుండా ఏదోబండి ఎక్కేయాలి. ఏదో తీరం చేరుకోవాలి. ఏమంటావు" కళ్ళు మూసుకుంటూ అన్నాడాయన.

"మీరు అనేదేమిటో అర్థం కావడంలేదు" వినయంగా అన్నాడు శర్మ.

"ఇందాకా వచ్చావు! కనుక దాయలేను- నీకున్న క్వాలిఫికేషన్‌తోనే నువ్వు ఉద్యోగం సంపాదించు కొవడం కలలో పని. నువ్వు 'ఊ' అంటే నీకో నిచ్చెన అందివ్వాలను కొంటున్నాను. మరి... అది నీయిష్టం"

"చెప్పండి"

"ఏమీలేదు! నీ మాటా....తీరు నాకు నచ్చాయి. పైగా మీ సామవేదంవారు మాకు కొంత దగ్గరేమా! అందుకే చొరవ తీసుకొంటున్నాను. మా అమ్మాయి.....లక్ష్మి....వివాహం రెండేళ్ళ క్రితం అయింది. వివాహమైన వారం రోజుల్లోనే ...దాని ఖర్మ.....- ఆక్సిడెంట్‌లో అతను వెళ్ళిపోయాడు. నువ్వు ఈతరం వాడివి....చదువుకున్నవాడివి.....నేను తల్చుకుంటే నీకు ఇంతకంటే పెద్ద ఉద్యోగం ఇప్పించగలను అర్థం కావడానికి నేనింతకంటే ఎకు ప చెప్పనక్కర్లేదని నా అభిప్రాయం" చెట్టంత మనిషి గాద్గదిక స్వర చెప్తూంటే బాధగా అన్పించింది శర్మకి.

తుఫాన్ వచ్చి ప్రకృతిని చెల్లాచెదురు చేసేసిన తర్వాత ఏర్పడిన నిశ్శబ్దం లా వుందిప్పుడు. ఇద్దరూ వూపిరి భారంగా పీల్చుకొంటున్నారు. శర్మ ఏం జవాబు చెప్పక పోయేసరికి ఆయనే అన్నాడు.

"సారీ! నిన్ను బాధపెట్టాను. కాని ఆడపిల్ల తండ్రిని....నా పరిస్థితి నువ్వు అండర్ స్టాండ్ చేసుకోగలవనే...."


ఒక్కసారిగా నిట్టూర్చాడు శర్మ, ఈసారి సూటిగా ఆ కుర్చీలోని వ్యక్తి కళ్ళలోకి చూశాడు. ఆశ్చర్యం.....ఇప్పుడు ఆయన కళ్ళలో దైన్యం దోబూచులాడుతోంది. తను పై అధికారిలా ఫీలవుతున్నాడు

"చూడండి! ఇప్పటికిప్పుడే నేను నిర్ణయం తీసుకోలేను. ఇంటికి వెళ్ళి ఆపై మీకు తెలియజేస్తాను" పైకి లేచాడు శర్మ.

ఆఖరి బస్సు మిస్సయినవాడిలా డీలాపడిపోయాడాయన. అయితే ఆ రెండురోజుల తర్వాత "నాకు ఉద్యోగం కావా అనే టెలిగ్రాం తనివ్వబోతున్నానని అప్పుడు శర్మ చెప్పలేదు. ఎలా చెప్పగలడు? ●







దొంగల రాజ్యంలో

"ఒసేయ్ సీతీ నిద్రలేవవే తల్లీ... చీకటిపడి ఏ ఝామయింది... ఇంకా ఆ పడకేమిటే తల్లీ.. లేలే" కూతుర్ని తట్టిలేపింది యశోదమ్మ. "అప్పుడే చీకటి పడిపోయిందా అమ్మా!" వెదురుబద్దల మంచంమీద బద్ధకంగా దొర్లుతూ అంది సీత.

అప్పుడేనా ఏమిటే తల్లీ .. అడివిలో గుడ్లగూబలు కుయ్యడం కూడా మొదలెట్టేస్తే ... ఆడపిల్లవి చుక్కలుదయించేక పక్కమీద ఉండకూడదు .. లే .. లేచి తయారవు. నిన్ను చూడ్డానికి ఇవాళ పెళ్ళివారొస్తున్నారు కూడానూ"

పెళ్ళివారొచ్చేది ఎప్పుడో రాత్రి పన్నెండు గంటలకి కదమ్మా .. మరొక్క గంట పడుక్కుంటా" తలమీదికి దుప్పటి లాక్కుంటూ అంది సీత. "బాగుందే చోద్యం! మా చిన్నప్పుడు ఇలా ఉండే వాళ్ళమా! ఎంచక్కా కాస్త వెలుగుండగానే లేచిపోయి .. గుహ బయట చిమ్మి .. బొగ్గుతో ముగ్గేసి చీకటి పడేసరికల్లా స్నానం చేసేసుకొని ఆ కృష్ణుడికి పూజకూడా చేసేసుకునే వాళ్ళం! ఈ కాలం పిల్లలు బాగా చీకటి పడ్డాక కాని లేవరు. ఏం కాలమో ఏం పిల్లలో!" గొణుక్కుంది యశోదమ్మ.


హాస్య నవలికల పోటీలో తృతీయ బహుమతి పొందిన నవల



శ్రీమతి అవధానుల విజయలక్ష్మి
స్వపరిచయం

ఆంధ్రసచిత్ర వారపత్రికలో నా నవలిక "దొంగల రాజ్యంలో." మూడవ బహుమ-తినందుకొన్నదని తెలిసి చాలా ఆనందించా-కొంగ్రొత్తపోకడలు సంతరించుకొంటున్న న ఆంధ్రపత్రిక హాస్యనవలికల పోటీ నిర్వ- వ తిరిగి హాస్యవ్యంగ్యాలకు చూడా స్థానం కల్పించి తన స్థానానికి సంపూర్ణత్వం చేకూ-ర్చుకొందని చెప్పక తప్పదు!

ఇక నా గురించి చెప్పుకోవలసివస్తే ఇప్ప-టిదాక ప్రచురింపబడ్డ సుమారు డెబ్బైకదలలో ...డు కదలు బహుమతినందుకొన్నాయి అందుకు నాన్నగారు శ్రీ సామవేదుల సీతారామశాస్త్రి-గారు, అమ్మ శ్రీమతి వెంకటరత్నం, శ్రీవారు అవధానుల జగన్నాధరావుగారు ఇచ్చిన ప్రోత్సాహం ఒక కారణమైతే, సెక్రటేరియట్ ఫీల్డ్‌లో అసిస్టెం-ట్ ఎకౌంట్స్ ఆఫీసర్‌గా నేను చేస్తున్న ఉద్యోగం నాకు చూపించిన ప్రపంచం మరో కారణం

తనకెంతో నచ్చిన ఈ నవలికని అమ్మ ...లో చదవకుండానే మరలిరాని మారతీరాల-...కి ఇటీవలే వెళ్ళిపోయిన 'అమ్మ'కి ఈ నవలని కన్నీళ్ళతో అంకితమిస్తున్నాను - అ విజయలక్ష్మి

"సర్లేస్లే మాట్లాడితే మీ కాలం గురించి ఉపన్యాసమిస్తావ్! అది వినేకంటే లేచిపోవడమే మేలు!" పక్క మీంచి లేచి వెంగున గెంతి చేతిలో బొగ్గుపొడి వేసుకొని గుహ బయటికి నడిచింది సీత "ఏం పిల్లలో చెప్తే కోపం చెప్పకపోతేబిద్ధకం విసుక్కుం టూవంటగుహలోకి నడిచిందియశోదమ్మ

"ఇదుగో ఏమండోయ్ మిమ్మల్నే ఓసారిలా వస్తారూ!" గుహబెట రాతి మీద కూర్చొని "జంగిల్ క్రానికల్‌ని దీక్షగా చదువుతున్న జోగారావ్ (ఉరఫ్ జోగులు) దానిని విసుగ్గా పక్కన పడేసి వంటగుహ వైపు నడిచాడు

"ఏమిటే చీకటిపడుతూనే ఆ కేకలు? ఏం కావాలి?"

"ఏం కావాలీ అని అడుగుతారే మిటండీ! మీ మతిమరుపు మండా! అప్పుడే మర్చిపోయారా ఇవాళ అమ్మాయిని చూడ్డానికి పెళ్ళివారొస్తున్నారని?"

"నేనేం మర్చిపోలేదు లేవే ఇంతకీ ఇప్పుడు నన్నేం చెయ్యమంటావ్?"

"నా తద్దినం పెట్టమంటాను! ఇంతకీ ఇవాళ సెలవు పెడుతున్నారా లేదా?"

"అమ్మో ఇవాళ సెలవు పెడితే మా "బాస్" పీక నొక్కేస్తాడు!"

"ఆదేమిటండీ చోద్యం! పిల్లకి పెళ్ళి చూపుల... పదిరోజుల్నించి అనుకొంటున్నాం కదా! ...కి ముందుగా చెప్పుకోరూ!"

"అదికాదేఆఫీస్‌లో అర్జంటు పనుంది"

"సర్లే మీకు అర్జంటు పని లేని దెప్పుడూ! ఏ క్షణంలో ఆ "బ్యాంక్ రాబరీ"గా ప్రమోషనొచ్చిందో కాని రాత్రి ఒక్క క్షణమైనా ఇంట్లో ఉంటున్నారా? రాత్రి తొమ్మిదికి పోతే తెల్లారిన తర్వాతే రావడం! గుహలో పెళ్ళాం పిల్లలూ ఉంటారన్న ధ్యాసైనా లేదు!"

"యశోదా అలా కోపం తెచ్చుకోకే! నాకు ప్రమోషన్ వచ్చాకనే కదా నీకూ అమ్మాయికీ ఇన్ని నగలు తెచ్చాను! అసలు మనడవిలో ... నగలు ఎవరి కున్నాయి చెప్పు"

"అవునండీ! నేను కాదనడం లేదు కాని అమ్మాయి పెళ్ళి చూపులప్పుడైనా ఇంట్లో లేకపోతే ఎలాగండీ నేనొక్కత్తెనూ ఎన్నని చూసుకోగల్ను"

"ఆ టైముకి పర్మిషన్ తీసుకొని వస్తాన్లేవే! రోజూ అర్జెంటు మీటింగులు నడుస్తు న్నాయి ఏయేబ్యాంకుల్లోఎన్నెన్ని డబ్బులుం టాయి ? ఎక్కడెక్కడ కరెన్సీ కట్టలు దాస్తారూ ఎంతెంతమంది పనిచేస్తారూ అన్న విషయాల మీద అందరం కలిసి సమాచారం లాగుతున్నాం అందులో బాసు నాకో పెద్ద బ్యాంకునే అప్పచెప్పాడు మరి మనకో పెద్ద బాధ్యత అప్పజెప్పినప్పుడు సక్రమంగా చెయ్యకపోతే ఎలా చెప్పు ? రేపొద్దున్న ...కు గేంగ్ లీడర్‌గా ప్రమోషనొస్తే గర్వపడేది నువ్వేగా! అందుకే ఇవాళ సెలవు పెట్టలేదు

యశోదమ్మ మొగుడివైపు గర్వంగా చూసుకొంది - అలా వుండాలి మొగుడంటే అనుకుంది "సర్లెండి పోనీ వాళ్ళు ...చ్చేముందైనా కనీసం వస్తే "

"ఎందుకు రానూ వాళ్ళు రాత్రి ...వస్తొండున్నరకొస్తారుగా! నేను ...దకొండుకల్లా ఇంట్లో ఉంటాను మళ్ళా ...ళ్ళు వెళ్ళిన తర్వాతే ఇంటినుంచి బయల్దేరతాను సరేనా? - శుభరాత్రి

సరే! శుభరాత్రి!"

'త్వరగా టిఫినిచ్చేయ్! ఇవాళ కాస్త త్వరగా వెళ్లాలి మళ్ళా వస్తాగా! అప్పుడు ...చేస్తాలే" అన్నాడు జోగారావు హడావిడిగా ...పిను డ్రస్సు వేసుకొంటూ గళ్ళలుంగీ మీద చారల బనీను వేసుకుని అద్దంలో చూసుకొంటూ మెడచుట్టూ రుమాలు చుట్టు కొంటూంటే మొగుడి హుందాతనాన్ని మురిపెంగా చూసింది యశోదమ్మ

టిఫిన్ తిని జోగులు బయట పడగానే పక్కగుహ అనసూయమ్మ వచ్చి చేరింది యశోదమ్మ దగ్గరికి

"ఏం ఒదినా ఈ రోజే కదూ అమ్మాయిని చూడ్డానికొస్తారన్నావ్?"

"అవునొదినా!"

"మరి అన్నయ్యగారు డ్యూటీ కెళ్ళిపోతున్నారే?"

"సర్లే మీ అన్నయ్యగారి డ్యూటీల గురించే చెప్పాలీ! ఓ పండుగనీ లేదు! ఓ పబ్బమనీ లేదు ఆఖరికి కృష్ణాష్టమి రోజునా డ్యూటీయే! కనీసం పగటి డ్యూటీలు పడకుండా ఉంటే చాలనీ రోజూ ఆ దేముడికి దండం పెట్టుకుంటుంటా"

'నువ్వేమంటే అను కానొదినా! జోగు అన్నయ్యగార్ని చూస్తే నిజంగా ముచ్చటే స్తుందనుకో నిజంగా కష్టపడి పైకొచ్చారు మా ఆయన్నీ పోరుతుంటాను ఆ బ్యాంకు రాబరీ కేస్టులో ఏవో వుంటాయిటగా అవి రాయకూడదుటండీ ప్రమోషనొస్తుందీ అని అబ్బే వింటేగా మా బ్రతుకులిలా చిల్లర దొంగతనాల్తో తెల్లారిపోవలసిందే! నా సోదికేం గానీ ఒదినా పెళ్లి కొడుకేం చేస్తున్నాడూ! ఏ అడవీ?"

దొంగలరాజ్యంలో...

"భద్రాచలం అడివి ఒదినా! ఇన్నాళ్ళూ టౌన్ రౌడీగా ఉండేవాడు. ఈ మధ్యనే "మర్డరర్" గా ప్రమోష నొచ్చిందట!"

"అదృష్టవంతురాలవొదినా! ఇదిగో మా అమ్మాయికి గంతకు తగ్గ బొంతలా ఏ పిక్‌పాకెటర్నో చూడాలి!" నిట్టూరుస్తూ అంది అనసూయమ్మ

"మీ అమ్మాయికేం ఒదినా చక్కని ముక్కు పగటి డ్యూటీలు చేసుకునే ఎకపాకెటరేం ఖర్మ ఎకంగా బందిపోటే కళ్ళకద్దుకొని చేసుకొంటాడు!"

"సర్లే! ఈ రోజుల్లో చక్కదనాలు ఎవరి క్కావాలి! పైసా కావాలొదినా పైసా!"

"అవునూ ఆ మధ్యనెప్పుడో చెప్పావ్ ఎక్కడో ఓబస్సు దొంగని చూశారనీ వాళ్ళు కట్నం కూడా ఎక్కువడగలేదనీ మళ్ళా ఎందుకు వదిలేసుకున్నారూ!"

"ఏంచెప్పమంటావొదినా అమ్మాయి కూడా ముచ్చట పడింది చక్కా ఓ బందిపోటే ఏకంగా మొగుడుగా వస్తాడని కాని మాకే ఆ సంబంధం నచ్చలేదు!"

"అదేం?" ఆశ్చర్యంగా అడిగింది యశోదమ్మ

అనసూయమ్మ యశోదమ్మకి దగ్గరగా జరిగి గుసగుసలాడుతున్నట్లు అంది -

"ఆ కుర్రాడ తండ్రి ఊర్లో పనిచేస్తాడట! ఇక అబ్బాయి తాతైతే పోలీస్‌గా పనిచేసే వాడట!"

"ఛీఛీ! అటువంటి సంబంధమా పోన్లే ఒదిలేసుకొని మంచిపని చేశారు మనకి కుర్రాడొక్కడే ముఖ్యం కాదుకదా! వాళ్ళ వంశం గ్రిట్రా అన్నీ చూసుకోవద్దూ? "

"అదే మేమూ అనుకొన్నాం ఒదినా! తీసికెళ్ళి తీసికెళ్ళి పిల్లని అటువంటి ఇంట్లో ఎలా పడేస్తాం చెప్పు!"

"నిజమే!"

"ఇక వస్తానొదినా పెళ్ళి చూపుల కొచ్చేవారికిఅన్ని ఏర్పాట్లు చూడాలి కాబోలు మళ్ళా వస్తాలే" బయటికి నడిచింది అనసూయమ్మ

"ఏం మనిషో పట్టుకొంటే జిడ్డులా వదలదు" అని గొణుక్కొంటూ పెళ్ళి వారొచ్చేసరికి రెడీగా ఉంచడానికి ఇప్పసారా మాంసం పుల్లలూ తయారు చేయసాగిందియశోదమ్మ

సరిగ్గా పదకొండున్నరకి హడావిడిగా వచ్చాడు జోగారావ్ జారిపోతున్న లుంగీకి బెల్టు బిగించుకొంటూ

తర్వాత మరోపావుగంటకే పెళ్ళి వారూ వచ్చేశారు

కాస్సేపు ఈ మాటా ఆ మాట అయ్యాక ట్రేలో కల్లుకుండల్లో సారాపోసి కూతురిచేతికిచ్చినడిపించుకుంటూ వచ్చింది యశోదమ్మ

ఒక్కొక్కరికి ఒక్కో కుండ అందించి తానూ ఒకటి తీసుకొని పెళ్ళి కొడుక్కెదురుగాఉన్న రాతిమీద తలొంచుక్కూర్చుంది సీత తర్వాత నెమ్మదిగా తలెత్తి ఓరగా పెళ్ళికొడుకు వైపు చూసింది ఆకుపచ్చ ఫాంటుని మోకాళ్ళ దాకా మడిచి, దానిలోకి ఎర్రటి చొక్కాని టక్‌చేసి మెడలో గళ్ల రుమాల్తో జేబులో క్యాప్ అందంగా కనపడేట్టు పెట్టుకొన్న పెన్‌నైఫ్‌తో స్టైల్‌గా కాలుమీద కాలేసుకు కూర్చొన్న పెళ్ళి కొడుకుని చూడగానే ఒళ్ళు ఝల్లుమంది సతకి

వెంటనే కళ్లు కిందికి వాల్చేసింది

"ఏమ్మా పేరేమిటి?" పెళ్లి కొడుకు తల్లడిగింది

"సీత" తలొంచుకొనే చెప్పింది

"అమ్మాయికేమైనా చిన్నచిన్న దొంగతనాలు నేర్పించారా?" ఈసారి యశోదమ్మ వైపు తిరిగి అడిగింది పెళ్ళికొడుకు తల్లి

"ఆ ఆడపిల్ల దొంగతనాల్చెయ్యాలా దోపిడీలు చెయ్యాలా! ఏదో ఇల్లు గడుపుకొందికి వీలుగా ఓ వాలుగు చింతకాయలు కోసుకురావడమనీ ఓ ఇత్తడి చెంబు ఎత్తుకొచ్చేయడమనీ చినచిన్నవి నేర్పించాం ఒదినగారూ!" వినయంగా జవాబు చెప్పింది యశోదమ్మ

"అవున్లెండి అక్కయ్యగారూ! నాక్కూడా ఆడపిల్లలు అడివినబడి తిరగడం ఇష్టముండదు కానీ మా వాడే గోలపెడుతుంటాడు

ఇప్పుడు రోజులు మారిపోయాయ్ ఆడవాళ్ళు గుహల్లోనే కూర్చొని మగ్గిపోయే రోజులు పోయాయ్ ఆడవాళ్ళు కూడా మగాళ్ళతో సమానంగా దొంగతనం చేసి సంపాదించేరోజులొచ్చాయని" పెళ్ళికొడుకు తండ్రి మధ్యలో కల్పించుకొంటూ అన్నాడు

"పెళ్ళయ్యాక మీ అమ్మాయేగా! చెయ్యమంటే చేస్తుంది లెండి" జోగారావ్ నచ్చ చెప్పాడు ఆ తర్వాత పెళ్ళికొడుకు వైపు తిరిగి అడిగాడు

"ఏం బాబూ మర్డరర్‌గా ప్రమోష నొచ్చి ఎన్నాళ్ళయిందీ?"

"రెండేళ్ళయిందండీ"(ఇంకావుంది)

సీరియల్

వజ్రసంకల్పం

సాతవాహన

"వ...జ్ర...పా...ణీ...!"

(గత సంచిక తరువాయి)

పళ్ళు పటపట కొరికాడు రాజేంద్రవర్మ.

వజ్రపాణి పకపకా నవ్వేడు.

"భలే ఫీట్ చేశావోయ్ రాజేంద్రవర్మా!" వెక్కిరింపుగా అన్నాడు.

"నీ సాహసానికి మెచ్చుకున్నాంగానీ ఇక గుర్రం దిగిరా! లేదంటే..." హఠాత్తుగా అతని కంఠంలో క్రూరత్వం ధ్వనించింది. "లేదంటే ఈ కత్తి నీ ముద్దుల కొడుకు పీకల్లోకి దిగుతుంది."

రాజేంద్రవర్మ మొహం జేవురించింది.

స్వార్థశిరస్సులోపిశాచాలుజన్మిస్తుంటే-
మానవత్వంమంటల్లోమాడిపోతుంటే-
నిద్రలేస్తుంది రుద్రనేత్రం!
అభయమిస్తుంది వజ్రసంకల్పం!!

నెమ్మదిగా గుర్రం దిగి వజ్రపాణి ఎదురుగా వచ్చి నిలబడ్డాడు.

వజ్రపాణి అతని కళ్ళలోకి తాచుపాములా చూస్తూ నెమ్మదిగా అనంత్‌ని కిందికి దించాడు.

"ఎంత ఫూల్‌వోయ్ రాజేంద్రవర్మా! వజ్రం దగ్గరికి వెళ్తూ నిన్నెవరైనా అనుసరిస్తున్నారో లేదో కూడా గమనించకుండా వచ్చేశావ్. పాపం! ప్రమాదంలో పడ్డావుకదూ! నువ్వొక్కడివే కాదు... నీ భార్యనీ, చెల్లెల్నీ, కొడుకునీ కూడా ప్రమాదంలోకి లాక్కొచ్చావు.మీకు వజ్రం దొరకడం వజ్రపాణికింకా తెలీదనుకున్నావుకదూ, పూర్ ఫెలో! నో...నో...నో...! ముందు కొచ్చావంటే నీ భార్యా, చెల్లెలూ నీకు దక్కరు. ఆ... అదీ బుద్ధిమంతుల లక్షణం. ఆల్‌రైట్! నేను పది లెక్క పెడతాను. నువ్వు దేవుణ్ణి ప్రార్థించుకో!"

ఆ మాట వింటూనే లక్ష్మి కెవ్వున కేకేసి తనను బంధించిన వాడితో పెనుగులాడసాగింది.

వజ్రపాణి అదేం పట్టించుకోలేదు.

"ఏమిటలా చూస్తావ్ రాజేంద్రవర్మా? ఊరికే వజ్రం మాత్రమే పట్టుకెళ్తా ననుకున్నావా? నో నో! మీ అందరి ప్రాణాలు తీసి మరీ వెళ్తాను. మిమ్మల్ని బతకనిచ్చి కేవలం ఆ వజ్రం తీసికెళ్ళిపోతే నా కెంత ప్రమాదమో తెలుసుకోలేనివాణ్ణి కాదు. అంతేకాదు,

మీ బీడు భూమితో నాకు చాలా అవసరం వుంది. ఎందుకో తెలుసా? అందులో ఇప్పుడు మామూలు పంటలు కాదు - వజ్రాల పంటలు పండుతాయి. ఏం, అర్థమైందా? ఇక దేవుణ్ణి తల్చుకో! ఒకటి..."

రాజేంద్రవర్మ నిశ్చేష్టుడై చూస్తున్నాడు.

"రెండు..."

"....."

"మూడు..."

వజ్రపాణి తొమ్మిది దాకా లెక్క పెట్టాడు.

పది లెక్క పెట్టబోతుండగా అతని చేతిలోని కత్తి పైకి లేచింది.

సరిగ్గా అదే సమయంలో లక్ష్మి తనని పట్టుకున్నవాణ్ణి బలంగా విదిలించి కొట్టింది.

"పది!" అన్నాడు వజ్రపాణి.

లక్ష్మి కెవ్వున కేక పెట్టుకుంటూ వచ్చి భర్త మీద వాలిపోయింది.

సరిగ్గా అప్పుడే వజ్రపాణి బలంగా కత్తి విసిరాడు.

భయంకరంగా ఒక్క పొలికేక పెట్టింది లక్ష్మి.

వజ్రపాణి కత్తి ఆమె వీపులోంచి దూసుకుపోయి గుండెలో దిగబడింది.

"లక్ష్మీ!"

పిచ్చివాడిలా కేక పెట్టాడు రాజేంద్రవర్మ.


అప్పటికే ఆమె ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి.

"బాస్టర్డ్!"

రాజేంద్రవర్మ నెమ్మదిగా భార్యను నేలమీదికి జారవిడిచి వజ్రపాణిమీదికి పోబోయాడు.

వజ్రపాణి రెండోసారి కత్తి విసిరాడు.

రాజేంద్రవర్మ కంఠంలో దిగబడింది కత్తి. చివ్వున పైకి ఎగజిమ్మిన రక్తం జల్లులా



వజ్రసంకల్పం నేపథ్యంలో...

హత్య - విప్లవం - దొంగతనం అల్లకల్లోలమైన చరిత్ర కలిగిన మరో భారతీయ వజ్రం 'రీజెంట్'

ప్రపంచంలోని అత్యంత సుందరమైన వజ్రాల్లో 'రీజెంట్' కూడా ఒకటి. 140.5 కేరెట్ల ఈ మహా వజ్రం భారత దేశంలో దొరికిందే! కోహినూర్, హోప్ డైమండ్లలాగే దీనికీ అద్భుతమైన చరిత్ర వుంది.

ఈ వజ్రం పదిహేడో శతాబ్దంలో దొరికింది. ముడి వజ్రంగా వున్నప్పుడిది 410 కేరెట్ల బరువుండేదట! మొదట ఒక బానిసకు ఈ వజ్రం దొరికిందని చెబుతారు. అతను దీంతో కోస్తా ప్రాంతానికి అతి కష్టంమీద తప్పించుకోగలిగాడు. తన శరీరంమీద కావాలనే అతనో పెద్ద గాయం కలిగించుకుని ఆ గాయానికి కట్టిన కట్టులో ఈ వజ్రాన్ని దాచేశాడు ఎంత జాగ్రత్తగా వుండినప్పటికీ ఇంగ్లీషు



వాడైన ఒక ఓడ కెప్టెన్ వజ్రం సంగతి కనిపెట్టి ఆ బానిసను హత్య చేసి ఆ వజ్రాన్ని తన హస్తగతం చేసుకున్నాడు.

అలా దుర్మార్గంతో సాధించిన వజ్రాన్ని ఆ కెప్టెన్ ఓ పారశీక వ్యాపారికి అయిదు వేల డాలర్లకు అమ్మేశాడు. 1702లో మద్రాసుకు గవర్నర్‌గా వుండిన థామస్ పిట్ దొర దాన్ని లక్ష డాలర్లు పోసి కొన్నాడు. అప్పట్నుంచి దీనికి పిట్స్ డైమండ్ అనే పేరొచ్చింది. పిట్టుదొర దీన్ని ఇంగ్లండ్ పంపించాడు. అక్కడే దీన్ని 140.5 కేరెట్ల వజ్రంగా కోసి సాన బెట్టడం జరిగింది.

1717లో పిట్టుదొర తన వజ్రాన్ని ఫ్రాన్స్ దేశానికి రీజెంట్‌గా వున్న ఆర్లియన్స్ రాజకుమారుడు ఫిలిప్పేకు అమ్మేశాడు. పదిహేనో లూయిస్ ఫ్రాన్స్‌కు చక్రవర్తిగా పట్టాభిషిక్తుడైన సమయంలో రీజెంట్ వజ్రాన్ని ధరించాడు. రెండు తరాల తర్వాత మేరీ యాంటోనెట్టే మహారాణి రీజెంట్ వజ్రాన్ని తరుచుగా ధరిస్తూ ఉండేది.

1789లో ఫ్రాన్స్‌లో మహా విప్లవం చెలరేగింది. ఫ్రాన్స్ రాచరికం కూకటివేళ్ళతో పెళ్ళగించబడింది. విప్లవ సమయంలో 1792లో ఫ్రాన్స్ రాచరికపు ఆభరణాలన్నీ దొంగిలించబడ్డాయి. ఫ్రెంచి బ్లూ (హోప్) డైమండ్ కూడా అందులో ఒకటి. వాటితో పాటే రీజెంట్‌ని కూడా దోచేశారు. ఫ్రెంచి బ్లూ 1830వ సంవత్సరం దాకా దొరకనే లేదు. దాంతో పాటే అనేక వజ్రాలు కూడా దొరకలేదు అయితే రీజెంట్ మాత్రం వెంటనే దొరకడం విశేషం. రీజెంట్‌ని ఆ తర్వాత ఒకానొక యుద్ధ సమయంలో డబ్బు కోసం కుదువబెట్టడం కూడా జరిగింది. అయితే 1797లో దాన్ని మళ్ళీ విడిపించుకున్నారు.

1804లో మహావీరుడైన నెపోలియన్ బోనపార్టే ఫ్రాన్స్ చక్రవర్తిగా పట్టాభిషిక్తుడైనప్పుడు తన ఖడ్గం పిడిలో రీజెంట్‌ని పొదిగించుకున్నాడు. వాటర్లూ యుద్ధంలో నెపోలియన్ ఓడిపోయాక అతని రెండో భార్య మేరీ లూయిస్ రీజెంట్‌తో ఆస్ట్రియాకు పారిపోయింది. ఆస్ట్రియన్ చక్రవర్తి రీజెంట్‌ని తిరిగి ఫ్రాన్స్‌కు అప్పగించేశాడు. 1825లో పదో ఛార్లెస్ రీజెంట్‌ని తన కిరీటంలో పొదిగించుకున్నాడు. ఆ తర్వాత మూడో నెపోలియన్ భార్య యూజెనీ మహారాణి దాన్ని ధరించింది.

1887లో ఫ్రెంచి రాచరికపు ఆభరణాలన్నీ వేలం వేశారు. అయితే రీజెంట్ మాత్రం వాటిలో లేదు. లోవ్రేలో దాన్ని ప్రదర్శనకు పెట్టడం జరిగింది. రెండో ప్రపంచ యుద్ధకాలంలో రీజెంట్ వజ్రాన్ని ఓ. రాతిపలక కింద రహస్యంగా దాచేశారు యుద్ధం అయిపోయిం తర్వాత దాన్ని మళ్ళీ బయటికి తీశారు. ఇప్పటికీ రీజెంట్ ఫ్రాన్స్‌లోనే వుంది. ●

వజ్రసంకల్పం

వజ్రపాణి మొహాన్ని తడిపేసింది. ప్రాణాలు పోయిన రాజేంద్రవర్మ కట్టె విరిగినట్టు నేలమీద పడ్డాడు.

వజ్రపాణి నెమ్మదిగా శ్రావణి వైపు తిరిగాడు.

షాక్‌వల్ల ఆమెకు నిలువు గుడ్లు పడిపోయాయి. వజ్రపాణిని పిచ్చిదాన్లా చూసింది భయంతో నోట మాట రాలేదు.

వజ్రపాణి చిన్నగా నవ్వి ఆమె వైపు వెళ్ళాడు.

"చి ..చి...చిన్నాన్నా !" ఎలాగో గొంతు పెగుల్చుకో గలిగిందామె "మ ..-మ . మమ్మల్నేం చెయ్యొద్దు చిన్నాన్నా!" హిస్టీరిక్‌గా ఏడుస్తూ అర్థించింది.

"ఎవడే నీకు చిన్నాన్న!" ఉరిమాడు వజ్రపాణి. "నీ మొహం చూస్తుంటే నాకా విశ్వధర వర్మగాడే గుర్తుకొస్తున్నాడు. చావు..!" కత్తితో ఆమె గుండెల్లో ఒక్కపోటు పొడిచాడు

కెవ్వున అరుస్తూ ఆమె నేలమీదికి జా()-పోయింది.

రక్తంతో తడిసిపోయిన మొహంతో అనంత్ కోసం చూసిన వజ్రపాణి వులిక్కిపడ్డాడు

పదేళ్ళ అనంత్ చేతుల్లో తండ్రి తనతోపాటు పట్టుకొచ్చిన ఖడ్గం తళతళ మెరుస్తోంది. తన కాళ్ళ దగ్గరే పడున్న సూర్య నేత్రానికి రక్షకుడిలా నిలబడ్డాడా పసివాడు.

"ముందుకు రాకు!" అన్నాడు రెండు చేతుల్తోనూ ఖడ్గం పైకెత్తుతూ

వజ్రపాణి బిగ్గరగా నవ్వేడు

"భేష్! నువ్వు నీ బాబుకంటే వీరుడివన్నమాట!" అంటూ తన వాళ్ళవైపు తిరిగాడు.

"ఒరే! ఈ చిట్టి వీరుణ్ణి పట్టుకోండి!"

వెంటనే ఇద్దరు మనుషులు అనంత్ వైపు కదిలారు

ఆ మరుక్షణం వాళ్ళెవరూ వూహించని పని చేశాడు అనంత్.

గిరుక్కున వెనక్కి తిరిగి వాళ్ళలో ఒకడి కాలిమీద ఖడ్గంతో బలంగా కొట్టాడు వాడు బిగ్గరగా అరుస్తూ కాలు పట్టుకుని నేలమీద కూలబడ్డాడు. వెంటనే అనంత్ నేలమీద ఖడ్గం పారేసి వజ్రాన్ని రెండు చేతుల్తోనూ ఎత్తుకుని ఒక్క పరుగు తీశాడు

వజ్రపాణి మొహంలో నవ్వు క్రమంగా అంతరించింది

అసలే రక్తంతో తడిసి భయంకరంగా వున్న మొహం క్రోధంతో మరింత భయంకరంగా మారింది.

సూర్యనేత్రంతో పారిపోతున్న ఆ పసివాడివైపు చేతిలోని కత్తి బలంగా విసిరాడు.

* * * * *

"అనంత్!"

పిచ్చివాడిలా కేకేస్తూ గుర్రపు బగ్గీలోంచి కిందికి దూకి పరిగెత్తుకుంటూ వచ్చాడాయన.

తన కుటుంబ సభ్యులేమయ్యారోనన్న ఆందోళనతో గుర్రపు బగ్గీమీద ఆగమేఘాల్లో దూసుకొస్తున్న విశ్వధరవర్మకు దార్లోనే కనిపించిందా భయంకర దృశ్యం!

"బాబూ... అనంత్...!" గుండెలు పగిలేట్టు ఆక్రోశించాడు.

"తా ..త. .య్యా. .!" ఆయన చేతుల్లో కూలిపోతూ చివరిసారిగా పిలిచి తల వాల్చేశాడు అనంత్. అతని చేతుల్లోని సూర్యనేత్రం జారి నేలమీద పడిపోయింది.

"అనంత్!" మరోసారి అరిచాడా వృద్ధుడు.

"బాబూ అనంత్!" ప్రాణాలు పోయిన ఆ పసివాణ్ణి గుండెలకు హత్తుకుని బావురుమన్నాడు.

కొద్దిసేపటి తర్వాత కళ్ళెదురుగా కనిపిస్తున్న రెండు కాళ్ళను చూసి నెమ్మదిగా తల పైకెత్తాడు.

ఎదురుగా వజ్రపాణి మృత్యుదేవతలా నిలబడి ఉన్నాడు. రక్తపు జల్లులతో తడిసిన అతని మొహం ఇంకా భయంకరంగానే వుంది. కళ్ళు పెద్దవి చేసి విశ్వధరవర్మనే గమనిస్తున్నాడతను

అతన్ని చూస్తూనే ఆ వృద్ధుడి కళ్ళు క్రోధంతోనూ, బాధతోనూ ఎరుపెక్కాయి.

"వజ్రపాణీ!" దీనంగా అన్నాడాయన. ఇప్పుడాయన ఆ వృద్ధాప్యంలో కూడా ఒకేసారి పది మందితో కత్తి పట్టి యుద్ధం చేయగల మహా వీరుడు విశ్వధరవర్మ కాడు. చేతుల్లో పడున్న మనవడి శవం, ఎదురుగా కనిపిస్తున్న తన పిల్లల మృత దేహాలూ ఆయన సమస్త శక్తులూ హరించి వేశాయి

"ఏమిటిది వజ్రపాణీ! ఎందుకు చేశావిలా? అభం శుభం ఎరుగని ఈ పసివాడు నీకేం అపకారం చేశాడు. నీకు కక్ష సాధించాలనివుంటే నన్ను చంపాల్సింది. అంతేగానీ, నా పిల్లల మీదెందుకు కత్తి కట్టావ్?"

"నీ ప్రాణాలు తియ్యాలనే నేను మనుషుల్ని పంపించాను విశ్వధరవర్మా!" నిర్లక్ష్యంగా అన్నాడు వజ్రపాణి. "నువ్వెలా తప్పించుకో గలిగావో నాకు చాలా ఆశ్చర్యంగా వుంది!"

"కాని... కానీ... నా పిల్లల్నెందుకు



కుక్క బ్రతుకు

వయస్సు మళ్లిన శునకరాజాలకి కళ్లజోళ్లు తప్పలేదు ఫ్రాన్స్‌లో శరీర రంగుకు మ్యాచ్ అయ్యేలా రంగు రంగుల జోళ్లకు మంచి గిరాకీ ఏర్పడింది ఇంటర్నేషనల్ మార్కెట్‌లో రు 750/-లు వుండట వీటి ఖరీదు ఇక ముందు ముందు అవి కూడా 'అవుటాఫ్ ఫేషన్' అయిపోయి, 'కాంటాక్ట్ లెన్స్' లు కూడా తయారు చేస్తారేమో!

చంపావ్ వజ్రపాణీ?"

వజ్రపాణి భుజాలెగరేశాడు

"తప్పలేదు విశ్వధరవర్మా! ఈరోజు బావిలో నీళ్ళు పడిన నీ బంజరు భూమికి వారసు డెవరూ మిగలడం నా కిష్టం లేకపోయింది. నీ బంజరు భూమి నాకు కావాలి విశ్వధరవర్మా!"

"బంజరు భూమి! పంటలు పండుతాయో లేదో కూడా తెలీని ఆ రాతి నేల కోసం నాలుగు నిండు ప్రాణాలు తీశావా వజ్రపాణీ!"

వజ్రపాణి నవ్వేడు.

"పంటలు! హ...హ్హా...హ్హా...! పంటలు! పంట లెవడిక్కావాలి విశ్వధరవర్మా! నాకు కావల్సినవి ధాన్యం పంటలు కావు, వజ్రాల పంటలు! నీ బీడు నేలలో వజ్రాల పంటలు పండబోతున్నాయి విశ్వధరవర్మా! గుడ్డి గవ్వ విలువ చెయ్యని నీ బీడు కోసం ఇంతటి మారణకాండ ఎందుకు సృష్టించాననుకున్నావ్? నీ భూమిలో వజ్రాల గనులున్నాయి!"

విశ్వధరవర్మ అతన్ని అసహ్యంగా చూశాడు.

"నీ...చు...డా...!" అంటూ అనంత్ శరీరాన్ని నేలమీద పడుకోబెట్టి జవసత్వాలు ఉడిగిపోయిన పండు ముసలివాడిలా నెమ్మదిగ లేచి నిలబడి తూలుకుంటూ వజ్రపాణి వైపుగ వచ్చాడు.

"అయితే... అయితే...ఇంకా ఆలస్యం దేనికి వజ్రపాణీ? కానీ! నీ కోరిక తీర్చుకో! నా సర్వస్వం నాశనమైపోయాక నేను మాత్రం ఎందుకు మిగిలి ఉండాలి!. ఊ. కానీ వజ్రపాణీ! నీ చేతిలోని కత్తి పైకెత్తు. సూటిగా నా గుండెల్లోకి దించు. ఆలస్యం చెయ్యకు వజ్రపాణీ! నన్ను చంపెయ్! త్వరగా చంపెయ్! నన్ను కూడా చంపేసి నా శవంమీద నీ ఆశాసౌధాలు నిర్మించుకో! కమాన్ వజ్రపాణీ, కమాన్!"

వజ్రపాణి హఠాత్తుగా వికటాట్టహాసం చేశాడు!

"నిన్ను చంపడమా?! ఇప్పుడా?!" మరోసారి వికటాట్టహాసం చేశాడు. "నోనో! నో మైడియర్ విశ్వధరవర్మా, నో! ఇదేమాట, కొద్ది సేపటి క్రితం నువ్వు చెప్పివుంటే సంతోషంగా నిన్ను చంపేసేవాణ్ని! కానీ, ఇప్పుడు... నో! ఇప్పుడు నువ్వు జీవచ్ఛవానివి! బతికుండీ ప్రయోజనం లేని మృతజీవివి. నిన్ను చంపి నా ఆనందం పాడుచేసుకుంటానా? నెవర్ విశ్వధరవర్మా, నెవర్!" ఒక్క క్షణం ఆగేడు.

"నీ పెద్ద కొడుకుని చంపేశాను. నీ కోడల్ని చంపేశాను. నీ కూతుర్ని చంపేశాను. నీ మనవడ్నీ చంపేశాను. ఇక మిగిలింది ఒక్కడు. ఒకే ఒక్కడు. నరేంద్రవర్మ. నీ చిన్న కొడుకు. వాడ్ని నా చేతుల్తో నేను చంపను. కానీ, వాడికోసం కూడా తగిన సెటప్ చేసే వుంచాను. నీ రెండు చేతులూ తెగిపోయినట్లే విశ్వధరవర్మా! నువ్విప్పుడు అవిటివాడివి! నీ రెండు కళ్ళూ పోయినట్లే విశ్వధరవర్మా! నువ్విప్పుడు గుడ్డివాడివి! ఈ అవిటితనంతో... ఈ గుడ్డితనంతో... నువ్వు కుంగి కుంగి కృశించి కృశించి..., నశించి నశించి పోవాలి! కాటికి కాళ్లు చాచుకున్న

ఇంతవరకూ సాగిన కథ–చేయని నేరానికి ఉరిశిక్ష పడి జైల్లో వున్న తన భర్తను కలుసుకునేందుకు జైలర్ సత్యం తనకు ఓనమాలు నేర్పిన మాస్టారి కోడల్ని అనుమతిస్తాడు. తమకు జరిగిన అన్యాయానికి ప్రతీకారం తీర్చుకోగల మగబిడ్డను ప్రసాదించమని భర్తను కోరుకుంటుంది ఆ క్రొత్త పెళ్లికూతురు. విశ్వధరవర్మకు తండ్రి అనంతరం మిగిలిన బీడు భూమిలో బావి త్రవ్వుతుండగా అపురూపమైన వజ్రం దొరుకుతుంది. అతని దాయాది, వజ్రపాణి దాన్ని కాజేయాలనుకుంటాడు బావి దగ్గర కాపలావున్న విశ్వధర వర్మ కొడుకు రాజేంద్రవర్మను, అతని కుటుంబాన్ని వజ్రపాణి మనుషులు చుట్టుముడతారు.

వజ్రసంకల్పం

నీ చివరి రోజుల్లో తోడుగా ఎవరూ లేక తీసుకొని తీసుకొని చావాలి. లేదా, నీకు నువ్వే ఆత్మహత్య చేసుకోవాలి. ఈ శిక్ష నీకెందుకో తెలుసా విశ్వధరవర్మా? వజ్రపాణితో విరోధం పెట్టుకున్నందుకు. వజ్రపాణితో విరోధం నువ్వు పెట్టుకున్నందుకు.. నువ్వే కాదు... వజ్రపాణి తండ్రితో నీ తండ్రి విరోధం పెట్టుకున్నందుకు .. ఆ వంతు శిక్ష కూడా నువ్వే అనుభవిస్తూ పశ్చాత్తాపంతో కుళ్ళి కుళ్ళి చావాలి"

"ఏం అలా చూస్తున్నావ్ విశ్వధరవర్మా? ఇన్ని చేసిన నేను తప్పించుకుపోలేననా? ఇక నువ్వు నన్నేం చేస్తావ్ విశ్వధరవర్మా? ప్రాణాలున్నా లేనివాడివే నువ్వు! నువ్వే కాదు చట్టమూ, న్యాయమూ, ధర్మమూ కూడా నన్నేం చెయ్యలేవు. నీకు తెలుసుగా విశ్వధరవర్మా! చట్టమూ, న్యాయమూ, ధర్మమూ ఇవన్నీ ధనవంతుడి జేబులోంచి పుట్టుకొచ్చిన వ్యర్థ పదాలు. నేనిప్పుడు ధనవంతుడ్ని విశ్వధరవర్మా! చాలా ధనవంతుడ్ని! నీ వజ్రాల బీడులో దొరికే ప్రతి వజ్రమూ నన్ను మరింత కోటీశ్వరుడ్ని చేస్తుంది! అప్పుడు నేను ఒక్కొక్క వజ్రమిచ్చి ఒక్కొక్క పోలీసాఫీసర్ని కొంటాను. ఒక్కొక్క రత్నమిచ్చి ఒక్కొక్క జడ్జీని కొంటాను నువ్వు నన్నేం చెయ్యలేవు విశ్వధరవర్మా! నన్నెవ్వరూ ఏమీ చెయ్యలేరు! సూర్యుడిలా ప్రకాశిస్తున్న ఈ సూర్యనేత్రం నాది సూర్యనేత్రం నాది నాది. . నాది! ఇది నా దగ్గరున్నంతవరకూ ప్రపంచంలో అందరికంటే నేనే ధనవంతుడ్ని! నేనే... నేనే.. నేనే .!"

ఉన్మాదిలా పేలుతూ దిక్కులు దద్దరిల్లిపోయేట్టు వికటాట్టహాసం చేశాడు అలా వికటాట్టహాసం చేస్తూనే వున్నాడు.

విశ్వధరవర్మ చెవుల కేమీ వినిపించడం లేదు.

ఆయన చెవిటివాడయ్యాడు

నేలమీద చెల్లాచెదురుగా పడున్న తన పిల్లల శవాల్ని చూస్తూ గుండె పగిలి మాట రాని మూగవాడయ్యాడు

ఉన్నచోటనే బొమ్మలా కూర్చుండిపోయి ఆ శవాల వైపు రెప్పవాల్చకుండా కళ్ళప్పగించి చూస్తుండి పోయాడు.

వజ్రపాణి హఠాత్తుగా వికటాట్టహాసం చెయ్యడం ఆపి తన అనుచరులవైపు చూశాడు.

"ఒరే! ఏ వజ్రం మూలంగానైతే ఈ దౌర్భాగ్యులు ప్రాణాలు పోగొట్టుకున్నారో ఆ వజ్రం దొరికిన బావిలోనే వీళ్ళ శవాల్ని పడేసి పూడ్చెయ్యండి! కమాన్!" భీకరంగా ఆజ్ఞాపించాడు.

అంతే!

వజ్రపాణి అనుచరులందరూ కీ యిచ్చిన బొమ్మల్లా కదిలారు చకచకా గుర్రాలమీద నుంచి కిందికి దూకి చకచకా శవాలతో భీభత్సంగా కనిపిస్తున్న ఆ ప్రదేశాన్ని క్లియర్ చేయసాగారు

ఒక్కొక్కటిగా వెళ్ళి శవం బావిలో పడిపోతోంది

విశ్వధరవర్మ కదల్లేదు

విశ్వధరవర్మ అడ్డగించలేదు

విశ్వధరవర్మ పెదవి విప్పలేదు

శాపగ్రస్తుడై శిలగా మారిపోయిన మనిషిలా నిశ్చేష్టుడై కూర్చుండిపోయి కళ్ళ ఎదురుగా జరిగిపోతున్న దృశ్యాల్ని కళ్ళప్పగించి చూస్తున్నాడు పైకి చలనం లేని వాడిలా కూర్చున్నా, ఆయన గుండెల్లో ఎలాంటి బడబాగ్ని జ్వాలలు ప్రజ్వరిల్లు తున్నాయో ఎవరికీ తెలీదు.

తన అనుచరులు శవాల్ని మోసుకెళ్ళిపోతుండగా వజ్రపాణి దృష్టి అనంత్ శరీరం పక్కనే పడున్న సూర్య నేత్రం పైకి ప్రసరించింది.

వెంటనే అతని కళ్ళల్లో పైశాచికానందం తాండవించింది.

కిందికి వంగి ఆ మహా వజ్రాన్ని రెండు చేతుల్లోకి తీసుకున్నాడు.

"సూర్య నేత్రం... సూర్య నేత్రం.. సూర్య నేత్రం...!" పిచ్చిగా వాగుతూ ఆ వజ్రాన్ని నెత్తిమీద పెట్టుకుని వికృతమైన, అసహ్యమైన, ఉన్మాదంతో కూడిన తాండవ నృత్యం ప్రారంభించాడు.

"సూర్య నేత్రం... సూర్య నేత్రం... సూర్య నేత్రం...!"

స్వార్థం!

మానవుడికి ఆకలి తీర్చుకోవడంతప్ప వేరే సమస్య లేని రోజుల్లో స్వార్థం ఇంతగా హద్దు మీరలేదు. ఆనాటి ఆదిమ మానవుడు ఒక తొండ కోసం ఆ తళతళా మెరిసిపోతున్న వజ్రాన్ని త్యజించాడు. ఈనాటి నాగరిక మానవుడు అదే వజ్రం కోసం ఎంతోమంది ప్రాణాలు బలి తీసుకోవడానికి సందేహించలేదు. నిమ్మకు నీరెత్తినట్టుగా నలుగురు సాటి మానవుల ప్రాణాలు తీసి ఆ వజ్రాన్ని నెత్తిమీద పెట్టుకుని రాక్షస తాండవం చేస్తున్నాడు

స్వార్థం!

నాలుగు శవాల్నీ అతని అనుచరుల బావిలో పడేసి పూడ్చి పారేసే కార్యక్రమం దాదాపు తెల్లవారేవరకూ సాగింది.

తెల్లవారేవరకూ వజ్రపాణి ఆ వజ్రం నెత్తిమీద పెట్టుకుని రాక్షస తాండవం చేస్తూనే వున్నాడు.

తెల్లవారేవరకూ విశ్వధరవర్మ పూడిపోతున్న ఆ బావివైపే నిశ్చలంగా నిర్విరామంగా చూస్తూనే వున్నాడు.

ఆయనకు తన హృదయమే పూడిపోతున్నట్టుగా వుంది.

తమతోపాటు విశ్వధరవర్మ అనే ప్రాణి అక్కడున్నాడన్న విషయమే వాళ్లు మర్చిపోయారు

సూర్యుడింకా ఉదయించడానికి కొద్దిసేపు ముందే వాళ్ళ కార్యక్రమం పూర్తయ్యింది

"శవాల్ని పూడ్చేశాం బాస్!"

వజ్రపాణి తన ధోరణిలో తాను వికార

నాట్యం చేస్తూనే వున్నాడు

"శవాన్ని పూడ్చేశాం బాస్!"

అప్పటికీ అతనా మాట వినిపించుకో-లేదు

హఠాత్తుగా ఆకాశం పగిలినట్టుగా శబ్దం వినిపించింది

వెంటనే కళ్ళు మిరుమిట్లు గొలిపే వెలుతురు!

వజ్రపాణి వులిక్కిపడి ట్రాన్స్‌లోంచి బయటికొచ్చాడు తలపైకెత్తి విస్మయంగా ఆకాశం వైపు చూశాడు

చీకటి నిండిన ఆకాశం నెమ్మదిగా తెరుచుకుంటున్నట్టుగా మహోద్భుతంగా కనిపించిందా దృశ్యం తెరుచుకున్న ఆకాశంలోంచి ఒకానొక వెలుతురు రేఖ సన్నని గీతలా నేలపైకి సరిగ్గా వాళ్ళు శవాన్ని పూడ్చిపెట్టిన ఆ బావిపైకి వచ్చి వాలింది వెంటనే ఆ కాంతి ముక్కలు ముక్కలైపోయినట్టు అనేక కాంతిశిలలు శకలాలు శకలాలుగా ఆ పూడిపోయిన బావిమీదికి నిర్విరామంగా కురవడం ప్రారంభించాయి

ఆ దృశ్యం చూస్తూనే అక్కడున్నవాళ్ళందరూ భయంతో మొదలు వణికిపోయారు.

"ఏమిటిది? ఏమిటిది? ఆకాశం రెండుగా చీలుతోందా? ప్రళయం రాబోతుందా? ఏమిటిది? ఇది విలయానికి ప్రారంభమా? ఇది ప్రళయ సంకేతమా?"

"కాదు!"

విస్మయం నుంచి భయం నుంచి నెమ్మదిగా తేరుకున్న వజ్రపాణి తనకు తానే సమాధానం చెప్పుకుంటున్నవాడిలా బిగ్గరగా అరిచాడు

"కాదు కాదు కాదు ఇది ప్రళయ-సంకేతం కాదు!"

అతని కళ్ళు హఠాత్తుగా మహానందంతో మెరిసిపోతున్నాయి

తన జీవితమే ధన్యమైపోయినట్టుగా పులకించిపోయాడు

"ఇది ప్రళయ సంకేతంకాదు-కానేకాదు!

"ఇది వజ్రసంకేతం!

"ఇది వజ్రసంకేతం!!

"ఇది వజ్రసంకేతం!!!"

అతని పొలికేక ఆ ఉదయసంధ్యాసమయంవేళ ఆ మసక చీకట్లలో విచిత్రంగా ప్రతిధ్వనించింది


ఆ ప్రతిధ్వని అంతమవడంతోపాటే తూర్పున సూర్యుడు రక్తవర్ణంలో మణిలా ప్రకాశిస్తూ నెమ్మదిగా ఉదయించాడు

(ఇంకావుంది)

ఫోటో వ్యాఖ్యల పోటీ-23 ఫలితాలు

వ్యాఖ్యల పోటీలో పాల్గొంటున్న వారి సంఖ్య చాలా ఎక్కువగా వందలలో వున్నందు వల్ల- అందరివి వెయ్యలేము కొన్ని బాగున్నా వదిలి వేయక తప్పదు మరోసారి మీకు అవకాశం వస్తుంది వ్యాఖ్య పోటీ మీ అభిరుచికి, ఉపజ్ఞకీ కూడా కొలతబద్ద సుమా!

-ఎడిటర్



బహుమతి పొందిన వ్యాఖ్య

"చారలు తొడిగిన గుర్రమది, చీరలు ఎరుగని కుర్రదిది!"

అత్యాల సుందరం (మద్రాసు)

"వెనుక జీబ్రా! ముందు కోబ్రా!!!"

-నివాస్ (కొత్తగూడెం)

"చారల 'జీబ్రా'తో 'కోబ్రా' లాంటి పిల్లా!
చేష్టలు కూడా చోద్యమైతే ఎలానే రసగుల్లా!!"

యస్ 'ఉమా' నాగేశ్వర్ (పెనుగొండ)

"అల్ జీబ్రా ఆడపిల్లైతే నా గుండె గాభరా!"

-జి దుర్గారావు (గోపాలపురం)

లక్కీ పేర్లు

ఇ సత్యనారాయణ (రాజమండ్రి), సి కామేశ్వరరావు (కాశీబుగ్గ), కె మణి (నంద్యాల), బి విజయబాబు (గుంటూరు), సిహెచ్ నాగేశ్వరరావు (సికింద్రాబాద్), పి నాగభూషణం (తిరుపతి), బి బాలకృష్ణ (సోంపేట), బి సత్యనారాయణ (చినఓగిరాల), కె ఉదయలక్ష్మి (విజయవాడ), కృషి క్లబ్ సభ్యులు (ఖమ్మం)

ప్రశ్నావళి

ఎల్ పి చంద్ర, ధర్మవరం

రాబోయే ఎన్నికలలో ఏ పార్టీ గెలుస్తుందంటారు?

* 'మా వీధి' పార్టీయే అంటున్నారు ఎవరికివారు! 'వీధి' అంతా ఎందుకు - ఎవరి కుంపటిపార్టీ-వారిదే అంటున్నారు యింకొందరు అంచేత చెప్పలేంసార్!

నేటి రాజకీయాలపై మీ అభిప్రాయం? మీరుకూడా రాజకీయాలలో

* బాబోయ్ నన్నొదిలెయ్యండి! నాకు రాజకీయాలతో పనిలేదు నేను కమ్యూనిస్టునో, కాంగ్రెసుదాన్నో చెప్పడం అనవసరం నేను బ్రతికేవిధానం - నా నమ్మకాలని చూపెట్టాలని కోరుకుంటాను నేను అందు చేత 'లైవ్' రాజకీయాలు చూస్తే నాకు భయంవేస్తూంటుంది 'దేశ సౌభాగ్యంకోసం జట్టీలుపడి యిలా కొట్టుకుఛస్తూ దేశాన్ని నట్టేట ముంచుతారే' అంటాడు మా పెదమామయ్య! కరక్టేకద!

బి కుమారస్వామి, వరంగల్

మనిషి కరెన్సీ సృష్టించకుండావుంటే యీ వ్యవస్థ ఎలా వుండేది?

* మృగం కంటె మనిషికి బుర్ర ఎక్కువైననాటినుంచి - మనిషి వ్యాపారం మరిగాడు ఇక కరెన్సీ సృష్టించడం ఒక్కటేనా అడ్డు? అది లేకుంటే బార్టర్ పద్ధతిలోనే - సరుకులనీ, పెళ్ళాలనీ అమ్ముకుంటూ, కొనుక్కుంటూ వుండేవాడేమో? ఎలా చెప్పగలం?!

కె ఎల్ డి జి గురుప్రకాష్, కర్నూలు

ప్రస్తుతం మనదేశం ఎటుపోతోంది?

* తూరుపువైపు! దండంపెట్టి కళ్ళు మూసుకోవడమే!

ఎమ్ వి రావు, కాకినాడ

కోర్టుల్లో న్యాయం జరుగుతోందా?

* ఎలా చెప్పడం? న్యాయం మెరుపు లాంటిది కాదూ - పిడుగు లాంటిదేమో! అందరికీ ప్రతిసారీ ప్రత్యక్షమైనా కొందరినే కొడుతుందంటారు అంతేకదా?! న్యాయం గుడ్డిది - అంచేత దాని కెవరూ తెలియరు! చేతిలో ఉన్న త్రాసులో వేసే బరువుకి అటూ యిటూ ఊగిసలాడి ఆగేదాకా ఏం నిర్ణయించకలదు?!

బాణాల రమేష్‌బాబు, ఖమ్మం

ప్రముఖ రచయిత్రి మాలతీచందూర్‌గారిపై మీ అభిప్రాయం ఏమిటి?

* మాది బహుకాల స్నేహం - ఒకరి నొకరు అంచనాలు వేసుకుంటూ కాక - అర్థంచేసుకుంటూ - స్నేహించి నిలుపుకున్నాం అంచేత అభిప్రాయం వేరే వుండదు

ఈ వ్యవస్థ మార్పుకి రక్తపాతం తప్పదా? నిజమైన విప్లవం ఏమిటి? ఉగ్రవాదుల అసలు ఉద్దేశ్యం ఏమిటి?

* రక్తపాతం వ్యవస్థ మార్పుకోసం జరుగుతోందా? లేదే! విప్లవం దాని ఫలితం చూసినవాళ్ళెవరు? లేరే! ఇక భయపెట్టి పవర్ చేజిక్కించుకోవాలని అమాయకులను, రాజకీయాలతో ఏం సంబంధంలేని వారిని మారణహోమంలో సమిధలు చేయడం ఏరకం న్యాయం? ఎవరు హర్షించే మార్పుకోసం యీ దారుణాలు? అసలు విషయాలని పక్కకితోసి పబ్బం గడుపుకునే రాజకీయ నాయకులకీ యీ ఉగ్రవాదులకీ - తేడా కన్పించడంలేదు నాకు!

సయ్యద్ వాహబ్, జాక్కల్

మనిషికి కష్టాలుంటాయి కాని జీవితమే కష్టమైతే?

* ఎలా అవుతుంది భాయీ! ప్రాణం వుండడమే సుఖం ప్రాణం పోవడం కష్టంకాదే!

ధనానికి తప్ప మరి దేనికీ విలువనివ్వడంలేదు ఈ లోకం?

* నిజమే దేవుడే దానికమ్ముడుపోతూన్నప్పుడు మనిషో లెక్కా!

పేదవాడు స్నేహంచెయ్యడానికి, ప్రేమించడానికి అనర్హుడా?

* కాదుగాని - పేదరికం సినిమాల్లో లాగా, నవలల్లోలాగా అందంగా వుండదే!

* ఆడవాళ్ళకన్నా మగవాళ్ళకే కష్టాలెక్కువ?

* పొరపాటు మగవాడి కష్టం - కష్టాన్నించి కష్టం దాకా సాగితే - ఆడదాని కష్టానికి బ్రేక్ కూడా వుండదు

మంచి మనశ్శాంతినిచ్చే మాట ఒక్కటి చెప్పరూ? జీవితాంతం జ్ఞాపకంపెట్టుకుంటా?

* నువ్వు నీలాగేవుండు సుఖపడతావు ఎదుటివారిలా వుండాలని తపనపడకు కష్టాలు కొనితెచ్చుకుంటావు - ఇదే మా పెదమామయ్య ఉవాచ పనిచేస్తుంది


జి రమేష్‌బాబు, హైదరాబాదు

విజ్ఞాన సముపార్జనకు దారి ఏమిటి?

* మనం 'అజ్ఞానులం' అని ముందు గుర్తుపెట్టుకోవడం తరవాతే మార్గం కన్పిస్తుంది అన్నీ తెలుసు అనుకున్నవాడి కింక విజ్ఞానం దేనికి?!

బుల్లితెరపైకి మహమూద్

"హమ్‌కాలే హైతో క్యాహువా హమ్ తేరే తెరే చాహ్నేవాలే హై" అంటూ హైద్రాబాద్ భాషకి పాపులారిటే యిచ్చిన మహమూద్ యిప్పుడు వెండి తెర మరుగైనాడు బుల్లితెరమీద "బసేరా" యేర్పర్చుకోబోతున్నాడు "బసేరా" అంటే గూడు ఈ టి వి సీరియల్ 13 వారాలుగా ప్రసారం అవుతుంది లోగడ టి వి మీద ప్రసారం అయిన "ఆ బైత్ ముఝె మార్" హాస్య సీరియల్‌కి



రచన చేసిన జహీర్‌లారి దీనికి రచయిత

ఇదంతా మహమూద్ దంపతులు వుంటున్న యింట్లో ఒక భాగం అద్దెకు యివ్వటం, దానిలో దిగిన వ్యక్తుల మధ్య సంబంధాలు వగైరాకి సంబంధించిన కథ చాలా కథలలో యింటికోసం మొగుడు పెళ్ళాలు కానివారు భార్యా భర్తలుగా చెప్పుకుని యింట్లో దిగి హాస్యం సృష్టిస్తూ వుంటారు కాని యీ కథలో మొగుడు పెళ్ళాలు- ముక్కూ మొహం తెలియని వారిలాగా నటిస్తారు అదీ జోకు


ఆహాహా ఆషాఢం లాలాలా... ఆషాఢం
ఏంటంటూ సంబడం కొత్తగా పెళ్ళయిన వాళ్ళకే ఆషాఢం నేనం పుట్టింటికి వెళ్ళకేం లేదిక!
ఛ్ఛ... రోజులు బొత్తిగా మారిపోయాయ్..... ఆషాఢ మాసం వాళ్ళిద్దరూ కలిసి వుంటానికే మనం ఊరు వెళ్ళాల్సి వచ్చింది చూడు
ఆషాఢం కదా... అబ్బాయి జీతమంతా కోడలికి ట్రంకాల్స్ చెయ్యటానికి ఉత్తరాలు రాయటానికి సరిపోవటం లేదట - చేతి ఖర్చుకేసినా ఇవ్వమని మమ్మల్ని అడుగుతున్నాడండి పాపం!!
భగ్నప్రేమ కాదు ఆషాఢ మాస విరహం...
STOP
ఆషాఢంలో నిన్ను విడిచి వుండాలంటే నాకెంతో బాధగా వుంది అనాలనుకుని నాకెంతో ఆనందంగా వుంది అన్నా మా ఆవిడతో పొరపాటున !!

స్త్రీలు*సమస్యలు

ఎ.ఎస్.రాజశేఖర్

"రాధా! రాధా!" అంటూ చేతిలో ఓ పుస్తకంతో ఇంట్లోకి ప్రవేశించాడు ఆనంద్.

డ్రాయింగ్‌రూంలో ఒంటరిగా కూర్చొని సీరియస్‌గా టి.వి. చూస్తోంది ఎనిమిదేళ్ళ సాహితి.



"అమ్మేది సాహితీ!" అని అడుగుతూ టి.వి. వేపు చూసేడు. ఆ తర్వాత అదిరిపడ్డాడు. "ఆవు పేడతో వంట మరియు మంట" కార్యక్రమమది.

దు:ఖం పొంగి వచ్చింది.

"ఎనిమిదేళ్ళకే ఇంత వైరాగ్యం దేనికమ్మా!" అన్నాడు బరువుగా.

"వాళ్ళ టీచర్ టి.వి. కార్యక్రమాలమీద వ్యాసం వ్రాసుకురమ్మందట కానీ మీరిలా లోపలకు రండి." అంది రాధ మధ్యరూమ్‌లోనుండి.

"నువ్విక్కడున్నావా రాధా! ఈ రోజు నీకో ముఖ్యమైన విషయం చెప్పాలి" అంటూ లోపలికెళ్లాడు.

లోపల నేలనలుకుతూ కన్పించింది రాధ. ముఖం నిండా అలసట. తలంతా రేగిపోయి వుంది. ప్రక్కనే నీళ్ళ బక్కెట్. చేతిలో బట్ట.

ఆ స్థితిలో రాధను చూస్తూనే ఒక్కసారిగా నిరుత్సాహం ప్రవేశించింది ఆనంద్‌లో. కానీ "స్త్రీలు-సమస్యలు" పుస్తకంలో తను చదివిన విషయం గుర్తుతెచ్చుకొని "రాధా! నీకెందుకింత బాధ" అన్నాడు అదేదో సినిమాలో కమల్‌లా.

"పని మనిషి కొడుక్కి ఆక్సిడెంట్ అయింది. అది ఏడుస్తుంటే, నేనుకూడా హాస్పిటల్‌కు వెళ్ళి ఇపుడే వచ్చాను" ఆయాసంగా చెప్పింది రాధ.

"హా- నన్ను చేస్కున్నందుకు నీకెన్ని కష్టాలు రాధా!" అన్నాడు ట్రాజిక్ హీరోలా.

ఇంతలో వంటింట్లోనుంచి సుపుత్రులిద్దరూ ఒకరు గరిటె, మరొకరు కవ్వంతో 'కత్తిఫైట్" చేస్కొంటూ దూసుకొచ్చారు.

"ఒరేయ్. చంపుతా! బైటకు పదండి" గట్టిగా అరిచింది రాధ.

ఒకరు ఆనంద్‌ను రాసుకొంటూ, మరొకరు ఆనంద్ మోకాలి చిప్పను కవ్వంతో పగులగొడుతూ బైటికెళ్ళారు.

"వీళ్ళింత గూండా వెధవలయ్యారే!" అన్నారు ఆనంద్.

"నా మనుమలిద్దరికీ మావాడి పోలికలే అంటారు మామగారు" చిన్న రిటార్టిచ్చింది.

"మానాన్నేదో అన్నంత మాత్రాన నేను గూండా వెధవనా!" ఉద్రేకపడిపోయాడు.

" అని ఎవరన్నారండీ! మీనాన్నగారనే మాట చెప్పానంతే! అది సరేగానీ ఇంతకుముందేదో రాధా-బాధ అన్నారు" గుర్తుచేసింది.

"ఆ.. నన్ను చేసుకున్నందుకు నీకెన్ని కష్టాలు రాధా!" అన్నాడు తిరిగి.

"అసలు సంగతేంటో చెప్పండి. మీ స్నేహితుడెవరినైనా రాత్రి భోజనానికి పిలిచారా!"

"హతవిధీ! స్నేహితులను భోజనానికి పిల్చిన రోజునే నీ కష్టాలను గమనించినట్లుగా మాట్లాడుతావేం రాధా!"

ఇలా నేల నలుకుతూ- అంట్లు తోముతూ, బట్టలుతుకుతూ- అయ్యో! నేనెంత విలన్‌ని" వాపోయాడు.

"ఇలా దగ్గరగా వచ్చి నోరు తెరవండి" అంది రాధ.

"ఎందుకు?"

"మీ పైత్యం చూస్తుంటే ఏ మందు పార్టీనో పావనం చేసొస్తున్నట్లున్నారు.

ఈ పని రోజూవుండేదేం కాదుగా! ఈరోజు పనిమనిషి రాలేదు. అంతే. పెద్ద కొండలు పిండిచేయడం లేదుగా!" అంటూ బకెట్ తీస్కొని లోపలకెళ్లింది.

"అసలు భారతదేశంలో ఎంతమంది ఆడవారిలా వంటపనికీ, ఇంటి పనికీ అంకితమై తమలోని సృజనాత్మకతను, భావుకతను, భాగ్యరేఖను కోల్పోతున్నారో నీకు తెలుసా!

అంటూ తనూ ఆమెను అనుసరించాడు.

"మధ్యలో భాగ్యరేఖేమిటి?" చేతులు కడుక్కొంటూ అడిగింది.

"ఏదో వచ్చింది. వాడేశాను- అడ్డురాకు. ఇలా పురుషాహంకార దర్పానికి ఊడిగం చేస్తూ. ఉస్సూరుమంటున్న ఆడవారు ఉన్మత్తులై, తిరగబడకముందే వారిలో ఉత్సాహోన్ని

ఉత్తేజాన్ని నింపి---" ఆయాసంతో ఆగడంతో కాఫీగ్లాసందిచ్చింది రాధ.

"అసలు సంగతేమిటి? క్రిందటి నెలలోలా ఏదన్నా టోపీ వేయించుకొచ్చి, దాన్ని కప్పిపుచ్చేందుకు ఈ ఉపన్యాసమా!"

క్రిందటినెల ఎక్కువ వడ్డీ వస్తుందని ఓ చిట్ ఫండ్ కంపెనీలో వెయ్యి రూపాయలు డిపాజిట్ చేసాడు. అదికాస్తా పదిహేను రోజుల్లో బిచాణా ఎత్తేసింది.

"ఛ...ఛ.. కాదు రాధా! ఈరోజు ఆఫీస్‌లో లంచవర్లో దుర్భాక వెంకట నరసింహాచారి అనే సినీ రైటర్ వచ్చాడు. ఆయన వ్రాసిన "స్త్రీలు-సమస్యలు" నవలను మా స్టాఫంతా కొంటుంటే నేనూ కొన్నాను. అందులో మన భారత స్త్రీలు పడే సమస్యలన్నీ సవివరంగా వ్రాసాడు"చెప్పాడు.

"ఆ నవలతోపాటూ ఓ తలనొప్పి మాత్ర ఫ్రీగా ఇచ్చుండాలే!"

"కాదు. వాత్సాయన సూత్రాలు బోనస్ బుక్" అనేసి నాలుక్కర్చుకున్నాడు.

"ముగ్గురు పిల్లల తండ్రయ్యుండీ అలాంటి పుస్తకాలు కొనేందుకు మీకేం పాడుబుద్ధండీ!" చిరుకోపంగా అంది.

"అదేం కొనలేదు. నేను డబ్బులిచ్చింది "స్త్రీలు-సమస్యలు" అనే నవలకు- అది ఫ్రీ గిఫ్ట్" సర్ది చెప్పాడు.

"సర్లెండి. సినీ రైటరా! ఏ సినిమాకు కథ రాసాడేమిటి?" అడిగింది.

"గొబ్బెమ్మదే విజయం" అనే సినిమాకు ఆయన రైటర్ కమ్ ప్రొడ్యూసర్"

"గొబ్బెమ్మలదే విజయం అనే సినిమా-నా! నేనెప్పుడూ వినలేదే? ఎప్పుడొచ్చిందట" నవ్వుతూ అడిగింది.

" నేను డిగ్రీ చదివేటప్పుడు వచ్చింది. అందులో 'కన్నెదాన్ని తొంగుంటా! రారా బంగరు సామీ!' అనే హిట్ సాంగ్ కూడా వుంది" రాధ ప్రశ్నకు ఉత్సాహంగా జవాబిచ్చాడు.


"రామరామా! బూతుపాటలు పాడి- కూడా వివరించాలా! నాకు బోలెడు పనుంది కానీ మీరు వెళ్ళి టి.వి. కట్టేయండి. ఆ కార్యక్రమం పూర్తిగా చూస్తే సాహితికి పిచ్చెక్కుతుంది."

"మరేం ఫర్లేదు. అది నా కూతురు."

"స్త్రీలు-సమస్యలు"లో రచయిత ఏం చెపుతాడంటే ప్రతి స్త్రీకి ఓ లక్ష్యం, గమ్యం, ఓ ఆశయం వుండా......" చెప్తున్న ఆనంద్ వీపుకు బలంగా క్రికెట్ బంతి వచ్చి తగలడంతో 'అమ్మా!' అంటూ ఆగి వీపు తడుముకొన్నాడు.

బంతి ఎక్కడినుండొచ్చిందా అని వెనకకు తిరిగిచూస్తే డ్రాయింగ్ రూంలో క్రికెట్ ప్రాక్టీస్ చేస్తూ కనబడ్డారు పుత్రరత్నాలిద్దరూ

"వెధవల్లారా! కలర్ టీ.వి. వుండక్క-



స్త్రీలు-సమస్యలు

డ. బైటకు పదండి" అన్న ఆనంద్ అరుపుకు భయపడి బైటకు పరుగుదీశారిద్దరూ.

"చూశారా వీళ్ళ ప్రతాపం. వీళ్ళను కనిపెట్టుకొని వుండేసరికే నాకు టైం సరిపోతుంది. ఇంక లక్ష్యాలేమిటి?"

"ఆ నిరాశా వాదమే వుండకూడదంటారు దుర్భాక సంకట విరహాచారి. ప్రతి ఒక్క భారత నారికీ మొదట ఆర్థిక బలం, పుష్టి-తుష్టి (ఇది ఆనంద్ ప్రయోగం) వుండాలంటే....."

"నెర్విమాల్ట్ తాగాలా!" మధ్యలో అంది రాధ.

"జోకులెయ్యకు. వుండాలంటే వుద్యోగం చేసి మగాడికి దీటుగా నిలబడాలి" అని పూర్తి చేసాడు.

"నాకు మీ అమ్మగారు చెప్పిన విషయం గుర్తొస్తోంది" చెప్పింది.

"ఏమిటి? ప్రతిస్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం వుండాలని చెప్పిందా" ఆసక్తిగా అడిగాడు.

"కాదు. మనం క్రొత్తగా పెళ్ళై, ఈ వూరికొస్తున్నప్పుడు అంధరిముందూ "మావాడుట్టి పనికిమాలిన వెధవమ్మా! బ్యాంకుద్యోగం చేస్తున్నాడన్నమాటేగాని కొంచెం కూడా ప్రపంచజ్ఞానం లేదు" అని చెప్పిన విషయం తాపీగా చెప్పింది.

" ఆ విషయం ఇప్పుడెందుకు గుర్తొచ్చింది."

"అదొక్కటేనా! లేక నేను ట్రాఫిక్ ఎస్.ఐ.తో మొట్టికాయలు తినడం, అది చూసి మీ ఫ్రెండ్ వచ్చి నీకు చెప్పడం- ఇది కూడా గుర్తొచ్చిందా!" ఉక్రోషంగా అడిగాడు.

" ఆ విషయం రాలేదులెండి. అయినా సందర్భం వచ్చింది కాబట్టి అడుగుతున్నాను. అసలా ఎస్.ఐ. మీకెందుకు మొట్టికాయలేసాడు?"

"వాడో క్రాక్. హెల్మెట్ లేకుండా వెళ్తుంటే ఫైన్ వేయకుండా మొట్టికాయలేసాడు. ఆరోజు నాకే కాదు. హెల్మెట్ లేకుండా వున్నవాళ్ళందరికీ వేసాడు" అని చెప్పి మళ్ళీ 'స్త్రీలు- సమస్యలు' గుర్తొచ్చి విషయం మొదలుపెట్టబోయి "అయినా అపుడెపుడో మా అమ్మ అన్న మాటలు ఇపుడెందుకు గుర్తొచ్చాయి" అడిగాడు.

"లేకపోతే ఏంటండీ! వాడేదో పనికిమాలిన నవలను మీకు తగలగడితే ఇరవయ్యో, ముప్ఫయ్యో వదిలించుకున్నది చాలక, అది చదివి వచ్చి నాకు లెక్చర్..... ఇక నాకు అత్తగారన్నమాటలు ఎందుకు గుర్తుకురావు?" ఉడికిస్తూ అంది రాధ.

రాధ ప్లాన్ ఏమంటే ఆనంద్‌కు కొద్దిగా కోపం తెప్పిస్తే వెళ్ళి డ్రాయింగ్ రూంలో కూర్చుంటాడని. తను పని త్వరగా ముగించొచ్చని.

కానీ ఆనంద్ "స్త్రీలు-సమస్యలు" నవల ప్రభావంతో ప్రతి స్త్రీకి ఆర్థిక స్వాతంత్ర్యం వుండాలంటాడు రచయిత. అందుకు వుద్యోగం చేయాలి స్త్రీలంతా!"

"అయితే ఇదంతా నాతో తిరిగి వుద్యోగం చేయించేందుకు ప్లాన్ అన్నమాట. అయినా మన సాహితి పుట్టేంతవరకూ నేనూ జాబ్ చేసాగా!

అపుడేమో నా కూతురికి ఏమన్నాతక్కువైతే నేనూర్కోను అని నేను రిజైన్ చేసేంతవరకూ నాప్రాణం తీసేరు. ఇపుడేమో తిరిగి వుద్యోగం అంటున్నారు" గ్యాస్‌స్టవ్‌మీద వుడుకుతున్న అన్నం కలుపుతూ అంది రాధ.

"ప్రభుత్వం చేస్తున్న ప్రతి మంచి పనినీ ప్రతిపక్షం విమర్శిస్తున్నట్లు నేను చెప్పిన ప్రతి విషయానికీ ఓ విమర్శ ఎందుకోయ్?" కోపంగా అన్నాడు.

"నేనేమీ విమర్శించడంలేదు. తెలుగు నవలలు చదివి మీ అభిప్రాయాలెలా మారిపోతున్నాయో చెప్పానంతే.

సరే. ఇపుడు నేనేం చేయాలో క్లుప్తంగా చెప్పేయండి. అవతల నాకు బోలెడు పనుంది. రేపుకూడా పనిమనిషి రాదట."అంది రాధ.

"ముందు ఇలా నాకు చాలా పనుంది. బట్టలుతుక్కోవాలనో - వడియాలు పెట్టుకోవాలనో అనటం మానేయాలి. ఆ తర్వాత ఇలా మాసిపోయిన చీరతో, తలసిపోయి వుండకూడదు."

"మరి ఇంటి పనెవరు చేస్తారు? నేను నీట్‌గా తయారై అలంకరించుకొని కూర్చుంటాను. వంటెవరు చేస్తారు? మీరు చేస్తారా!" మధ్యలో అడిగింది.

"ఓ! వైనాట్?"అంటూ ఆవేశంలో చూసుకోక వేడెక్కివున్న అన్నం గిన్నెను ముట్టుకొని 'కెవ్వు'మన్నాడు.

"ఇలానేనా!" నవ్వాపుకొంటూ అడిగింది.

తాత్కాలికంగా"స్త్రీలు-సమస్యలు" పుస్తకాన్ని మర్చిపోయి "నేనిలా చేయికాలి ఛస్తుంటే నువ్విలా నవ్వుతూ వుందు. బర్నాల్ ఎక్కడ?" గట్టిగా అరిచాడు.

"ఆ అలమరలో వుంది"

విసురుగా అలమర దగ్గరకెళ్ళి బర్నాల్ ట్యూబ్‌వత్తి, చేతి వ్రేళ్ళకు వ్రాసుకున్నాడు. ఆ తర్వాత పైకప్పెగిరిపోయేలా పెడబొబ్బ పెట్టేడు.

"ఏమైందండీ!" అంటూ పరుగున వచ్చింది రాధ.

ఆనంద్ పట్టుకొన్న ట్యూబ్‌ను పరీక్షగా చూసి 'బర్నాల్ రాసుకోమంటే షేవింగ్ క్రీమ్

రాస్తే మంటెక్కదూ!" అని బర్నాల్ వెతికి రాసింది.

బర్నాల్ స్థానంలో షేవింగ్ క్రీం ఎవరు పెట్టారోనని తేల్చేందుకు బైటికెళ్ళాడు ఆనంద్ చేయికి గాలి వూదుకుంటూ.

తాత్కాలికంగా "స్త్రీలు-సమస్యలు"నుమర్చిపోయినా రాత్రి పడుకోబోయేముందు తిరిగి ఆ ప్రసక్తి తెచ్చాడు.

"రాధా!"

"ఆ..!" ఆవులిస్తూ అంది.

"చూడు. ఇలా ఆవులింతకు కారణం ఈ పనే. ఈ సమస్యకు పేరు -పేరు' అంటూ తడుముకొని 'అనామిక సమస్య' అంటారు 'స్త్రీలు- సమస్యలు' రచయిత. దిప్రాబ్లమ్ హాస్ నో నేమ్-" వివరించాడు.

"అయితే ఏమిటట?"

"మరేం లేదు. రేపట్నుండి నువ్వు-కూడా ఏదన్నా క్రియేటివ్ వర్క్ చేయాలి వుద్యోగమన్నా చేయి లేదా సోషల్ వర్క్ చేసే మహిళా సమాజంలోనన్నా చేరు. అంతేకానీ నీలోని సామర్ధ్యం, పనితనమంతా ఇలా పక్కలేస్తూ వేస్ట్ చేయకూడదు. ఆఖరుకు తెలుగు పత్రికలకు సీరియల్ అన్నా వ్రాయి" అన్నాడు.

"మీ జీతమెంత?" సీరియస్‌గా అడిగింది.

"ఆఫీసరయ్యాను కాబట్టి మూడువేలు" అన్నాడు.

"మీరు మూడువేలు సంపాదిస్తూ, మన కుటుంబం హాయిగా వున్నపుడు నేనుద్యోగం చేయడమెందుకు?"

"ఏదో హాబీగా!" నసిగాడు.

"ఇలా హాబీగా వుద్యోగాలు చేసే ఆడవారుకూడా నిరుద్యోగం పెరగడానికి ఓ కారణం. కుటుంబం ఖర్చులు ఎక్కువై వుద్యోగం తప్పనిసరైనపుడు వుద్యోగం చేయాలే కానీ, తోచకనో, హాబీగా అనో వుద్యోగం చేయడం, ఆ వుద్యోగం నిజంగా అవసరమైన ఓ నిరుద్యోగికి అన్యాయం చెయ్యడమనే నా ఉద్దేశ్యం.

మీరనుకొన్నట్లుగా ఇంటిపని, వంటపనితో నేనేం అలసిపోవడంలేదు ఇది ప్రతి గృహిణీ చేసే పనే ఈ పని చేయడంలో నాకు ఆనందం వుంది.

అసలు మీకు తెలుసా! తను ప్రేమించే వ్యక్తీ, తనను ప్రేమించే వ్యక్తీ అయిన భర్తకు చిన్న చిన్న పనులు చెయ్యడంలో ఎంతో ఆనందకరమైన భావన వుంటుంది అలా ఆనందకరమైన భావన లేకుండా గొణుక్కుంటూ భర్త చేతికి కాఫీ అందిస్తే, వారిద్దరి కాపురంలో ఏదో లోపం వుందనే నా వుద్దేశ్యం.

ప్రేమ ఫలాలైన పిల్లల ఆలనా పాలనా చూసుకోవడంలో కూడా అంతే ఆనందం వుంది.

వీటన్నింటిని వదిలేసి ఉదయాన్నే ఇంత టిఫిన్ తిని, ఉరుకులు, పరుగులతో లంచ్ సర్దుకొని బస్సుల్లో వేళ్లాడుతూ ఆఫీసులకెళ్ళి, సాయంత్రం చీకటి పడ్డాక ఇంటికొచ్చే ఆడవారి ముఖాలు మాత్రం అందంగా వుంటాయా! వారు మాత్రం అలసిపోవడంలేదూ! అసలు ఉద్యోగాలు చేసే ఆడవాళ్ళలో "డబ్బులొస్తాయనే" భర్తపోరు భరించలేక ఉద్యోగాలు చేసేవారే కానీ, స్వతస్సిద్ధంగా చేసేవారు చాలా తక్కువ.

ఇక మీరన్నట్లుగా ఆర్థిక స్వాతంత్ర్యం. వుద్యోగాలు చేసే ఆడవారు మాకు ఆర్థిక స్వాతంత్ర్యం వుంది. మా జీతాలను ఒకటో తారీఖు సాయంత్రమే మా భర్తలు లాక్కోవడం లేదు అని గుండెలమీద చెయ్యేసుకొని చెప్పమనండి చూద్దాం.

వుద్యోగం చేస్తూ కూడ, తన పుట్టింటి వారికి కష్టాల్లో కనీసం అప్పుగా తన జీతం ఇవ్వలేని మా ఫ్రెండ్ నీరజ మీకూ తెలుసు. అయితే అందరు భర్తలూ అలానే వుంటారని చెప్పలేం.

అఫ్‌కోర్స్. భార్య, భర్తలిద్దరి సంపాదనా వారి కుటుంబానికే కదా! అని మీరనొచ్చు.

ఆ విషయం వదిలేస్తే మధ్యలో సఫర్ అయ్యేది పిల్లలు. మన పిల్లలు ఎంత అల్లరిచేసినా స్కూల్లో ఎప్పుడూ ఫస్ట్‌మార్క్ వారిదే. నేనుద్యోగానికి బయల్దేరితే వారితో హోం వర్క్ చేయించేవారెవరు? అర్థంకాని పాఠాలు చెప్పేవారెవరు?

అందుకని వుద్యోగం సంగతి మర్చిపోండి"అంటూ పూర్తిచేసింది

నిశ్శబ్దంగా అంతా విన్నాడు ఆనంద్.

"అయితే స్త్రీలు వుద్యోగం చెయ్యడం నిరుద్యోగం పెరగడానికి, అనేక సమస్యలకు దారితీస్తుందంటావ్. పోనీ ఏదన్నా క్రియేటివ్ సోషల్‌వర్క్" అన్నాడు.

"కేవలం స్త్రీలు వుద్యోగం చెయ్యడమే నిరుద్యోగం పెరుగుతుందని నేను చెప్పడంలేదు. తోచక, హాబీగా వుద్యోగాలు చేసేవారు అని అన్నాను. ఇద్దరూ కష్టపడితేకానీ నడవని కుటుంబాల్లో భార్య కూడా వుద్యోగం చెయ్యడం సమర్థనీయమే లేదా పిల్లల భవిష్యత్తు కోసం, ఇంట్లో ఏ అత్తగారో పిల్లల సంరక్షణ చేస్తున్నప్పుడు ఇద్దరూ ఉద్యోగం చేయడం కూడా మంచిదే. ఇద్దరూ పిల్లలను గాలికి వదిలేసి, హాబీగా భార్య వుద్యోగం చేయడం మాత్రమే మంచిదికాదు అంటున్నాను.

అయినా ఇది కేవలం నా వ్యక్తిగత ఉద్దేశ్యం" మంత్రముగ్ధుడైనట్లు వింటున్నాడు ఆనంద్.


"నీలో అద్భుతమైన తెలివుందోయ్. నీలాంటి తెలివైన భార్య దొరకడం నా అదృష్టం." అని"పోనీ ఆ రచయితగారి రెండో సూచన ప్రకారం సంఘ సేవ చేయొచ్చుకదా!" అన్నాడు తన పట్టు వదలకుండా

"ఈరోజు మన పని మనిషి రాలేదని చెప్పాకదా! దాని అయిదేళ్ళ కొడుకు ఆడుకొంటూ ఆటోక్రింద పడ్డాడు. ఆస్పత్రికి తీస్కెళుతూ, యాభైరూపాయల అప్పుకోసం తను పని చేస్తున్న మహిళామండలి సెక్రటరీ ఇంటికి వెళితే, యాభైరూపాయలటుంచి పనిలోకి రాకుండా వుండేందుకు మీకు మంచి సాకులే దొరుకుతాయి అని తిట్టి పంపిందట

అది "పిలగాడికి రక్తం కారిపోతాంది మీరూ నాతోపాటు ఆస్పిటల్‌కు రండమ్మా!

అని ఏడుస్తూ నా దగ్గరకొచ్చింది

నేనుకూడా హాస్పిటల్‌కు వెళ్ళి వాడికి కుట్లు వేయించి తీస్కొచ్చాను.



వంద సంవత్సరాల చరిత్రకు సాక్షి కరవది దేవాలయం

కరవది పరిచయం ఈ సువిశాలమైన ఆంధ్రరాష్ట్రంలో ఓ మూలకు విసిరేసినట్లు కన్పించే కుగ్రామం - కరవది ప్రస్తుతం ఇది ప్రకాశంజిల్లాలోని మండలాలలో ఒకటి జిల్లా కేంద్రమైన ఒంగోలునుంచి సుమారు ఇరవై కిలోమీటర్ల దూరంలో ఉంది

దేవాలయం ప్రాముఖ్యత ఈ గ్రామంలోని దేవాలయం ఈ సంవత్సరంతో వంద సంవత్సరాలు పూర్తిచేసుకోబోతోంది ఆలయ గోపురం పై బొమ్మలరూపంలో దేవతలు కొలువుతీరిన తీరు కన్నుల విందు గా ఉంటుంది అది సంప్రదాయసిద్ధమైన గోపురనిర్మాణం ఈ దేవాలయంలో సీతా సమేత రాములవారు, ఆంజనేయస్వామి, వేణుగోపాలస్వామి మందిరాలున్నాయి అప్పట్లో కరవది గ్రామానికి చెందిన జమీందారు కీ శే శ్రీ వాకా హనుమారెడ్డిగారు 1890 లో ఈ దేవాలయం శంఖుస్థాపన చేయించారు వారి అండదండలతోనే ఈ దేవాలయ నిర్మాణం పూర్తయింది అయిదువందల గజాల ఆవరణలో విస్తరించిన ఈ దేవాలయం మనశ్శాంతి కరువైనవారికి ఓ శరణాలయం దేవాలయ ప్రాంగణంలోని ప్రశాంతత లక్కడి పవిత్రతకు తార్కాణం

శ్రీ షేక్ చినమౌలాసాహెబ్, కుమారి కాంచన వంటి ప్రఖ్యాత కళాకారులు ఈ ఊరిలో పుట్టిపెరిగినవారే ఎయిర్‌హోస్టెస్‌గా వుద్యోగపర్వంలోకి అడుగుపెట్టిన కుమారి కాంచన మంచి విద్యావంతురాలు సినిమారంగంలో చేరిన అచిరకాలంలోనే ఆమె ఉన్నత శిఖరాలను అందుకున్నారు

శ్రీ ఫొటోలు, రచన గిరిజా నారాయణ్

స్త్రీలు-సమస్యలు

నేను చాలా గొప్ప పని చేసానని నన్ను నేను పొగడుకోవడంలేదు ఈమాత్రం మానవ సేవ నా చేతనైనంత చేస్తాను

కాబట్టి మీ ఫ్రెండు రచయితని మర్చిపోయి పడుకోండి నాకీ జీవితమే బాగుంది మీరు నన్నో కూపస్థమండూకమన్నా సరే ఈ ఆనంద సామ్రాజ్యానికి మీరు రాజు నేను రాణి సరేనా! " చెప్పడం ముగించింది రాధ

"అయినా నేనన్న మాట ఏదిమాత్రం సరేనన్నావ్ గనుక నా భార్య ఇంటిపనితోనే సతమతమవ కూడదు అనుకొన్నాను నువ్వేమో-- " ఏదో చెప్పబోతూ కాలిన చేయి మంచం కోడుకు తగలడంతో "అమ్మా!" అన్నాడు బాధగా

చప్పున లేచొచ్చి అతని చేయిని వళ్ళో వుంచుకొని నెమ్మదిగా రాస్తూ "బాధగా వుందా" అంది

"లేదులే! నువ్వు పడుకో! గిన్నె బాగా వేడెక్కినట్లుంది ఆవేశంగా మాట్లాడుతూ చూసుకోలేదు" అన్నాడు

" మీరన్నట్లుగా నేను బైట వుద్యోగం, సంఘ సేవ గాడిదగుడ్డు అని తిరుగుతూ వుంటే మీరిలాగే చేతులూ, కాళ్ళూ కాల్చుకొంటుంటారు స్వామీ"

కాబట్టి నా ప్రియమైన శ్రీవారూ, ఆ "స్త్రీలు-సమస్యలు" నవలను మర్చిపోయి హాయిగా నిద్రపొండి గుడ్‌నైట్ సున్నితంగా ఆనంద్ చేయిని ముద్దు పెట్టుకుంటూ చెప్పింది


"నవలంటే జ్ఞాపకం వచ్చింది నువ్వు కనీసం తెలుగు పత్రికలకు నవలలన్నా వ్రాయి డియర్. అదైతే ఇంట్లో కూర్చుని చేసేదేగా! పెద్దగా కష్టపడక్కర్లేదు కూడా!" ఉత్సాహంగా చెప్పాడు

"అంటే తెలుగు సాహిత్యం మీకంత చీప్‌గా కనబడుతోందా! ఏ పనికీ పనికిరాని వాడిని రాజకీయాల్లో చేరిపొమ్మన్నట్లుగా పెద్దగా కష్టపడక్కర్లేదు నవలలు వ్రాయమంటారా!

ఈ మాట ఏ రచయితో, రచయిత్రో విన్నారంటే కలం వదిలేసి, కత్తి పట్టుకొని మీమీద యుద్ధానికి వస్తారు" అని లైట్ ఆఫ్ చేసింది

ఆనంద్ మాత్రం "స్త్రీలు- సమస్యలు" నవలని మర్చిపోయి రాధచేత "నవలలు వ్రాయించటమెలా?" అని ఆలోచిస్తూ పడుకొన్నాడు

సినీ సినీ
-పి.వి.జి.



కృష్ణ, దుర్గా నాగేశ్వరరావుల "ప్రతాపరుద్రుడు"

"జూలై 1-20, ఆగస్ట్ 1-15, సెప్టెంబర్ 1-10 షెడ్యూల్స్‌తో షూటింగ్ పూర్తవుతుంది" అన్నారు దుర్గా నాగేశ్వరరావు. ఈయన దర్శకత్వంలో ప్రముఖ పారిశ్రామికవేత్త ఆర్. వెంకటేశ్వరరెడ్డి నిర్మించే మురళీ ప్రొడక్షన్స్ "ప్రతాపరుద్రుడు" చిత్రంలో కృష్ణ, రాధ, ప్రభాకరరెడ్డి, కోట శ్రీనివాసరావు, గిరిబాబు, అల్లు రామలింగయ్య, సాక్షి రంగారావు, త్యాగరాజు, సాగరిక, లక్ష్మీప్రియతోపాటు మరో యువజంట ఉంటారు. పి. చంద్రశేఖరరెడ్డి కథ, సత్యానంద్ మాటలు, చక్రవర్తి సంగీతం, పుష్పాల గోపీకృష్ణ ఛాయ, భాస్కరరాజు శిల్పం, టి. మాధవరెడ్డి సహకార దర్శకత్వంతో కె. ధ్రువకుమార్ ఎగ్జిక్యూటివ్.

రావు గోపాలరావు సమర్పించే చిత్రాలు

జయా ప్రొడక్షన్స్ "లారీడ్రైవర్" చిత్రం షూటింగ్ సెప్టెంబర్ 11న మొదలై, నాలుగు షెడ్యూల్స్‌లో డిసెంబర్‌లో పూర్తవుతుంది. బాలకృష్ణ, విజయశాంతి, రావుగోపాలరావు ఆదిగాగలవారు పాల్గొంటారు. పి. వాసు కథ, పరుచూరి సోదరుల సంభాషణలు, ఇళయరాజా సంగీతం, ఎస్. గోపాలరెడ్డి ఛాయ, రాజు శిల్పం, విజయన్ సాహసాలు, గోగినేని నరసింహారావు సంయుక్తదర్శకత్వం, సత్యం ప్రొడక్షన్, శివసుబ్రహ్మణ్యం నృత్యాలు, కోటగిరి వెంకటేశ్వరరావు కూర్పుతో బి. గోపాల్ స్క్రీన్‌ప్లే-దర్శకత్వ బాధ్యతలు వహించే ఈ చిత్రానికి ఎస్. జయరామారావు నిర్మాత. ఈయన నిర్మాణసారధ్యంలో 'స్టేషన్ మాస్టర్', 'వింతదొంగలు' అనంతరం ఆర్. జె. ఆర్. ప్రొడక్షన్స్ నిర్మించే చిత్రంలో రాజశేఖర్, రావుగోపాలరావు ప్రభృత నటవర్గం. తనికెళ్ళ భరణి మాటలు, చక్రవర్తి సంగీతం, విజయ్ ఛాయ, సురేష్ తాతా కూర్పుతో కోడి రామకృష్ణ దర్శకుడు.

రాజేంద్రప్రసాద్‌తో ఉషాకిరణ్ మూవీస్ కొత్తచిత్రం

"కాలేజీలో పాఠాలు చెప్పినతర్వాత పరీక్షలు పెడతారు. కాని కాలేజీలో నుంచి బయటపడి జీవితంలో అడుగుపెడితే ముందు పరీక్షలు ఎదురవుతాయి, తర్వాతే పాఠాలు నేర్పుతాయి. కాలేజీ జీవితంలో బాధ్యతలేకుండా ప్రవర్తించే యువతను దృష్టిలో పెట్టుకుని, సీరియస్‌గా కాకుండా సరదాగా సాగిపోయే చిత్రం" అన్నారు మౌళి. ఈయన కథ-స్క్రీన్ ప్లే-దర్శకత్వంలో రామోజీరావు నిర్మించే ఉషాకిరణ్ మూవీస్ 24వ చిత్రంలో రాజేంద్రప్రసాద్, గిరిబాబు, సుధాకర్, బ్రహ్మానందం, రావి కొండలరావు, ఆనందబాబు, పొట్టి ప్రసాద్, చిడతల అప్పారావు, భాస్కర్, మాస్టర్ చక్రవర్తి, రమ్యకృష్ణ, రాజ్యలక్ష్మి, కుయిలీ, వై. విజయ, ప్రమీల, డబ్బింగ్ జానకి, జయశీల, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ అట్లూరి రామారావు నటిస్తున్నారు. ఆకెళ్ళ మాటలు, వేటూరి పాటలు, డి. ప్రసాద్‌బాబు ఛాయ, భాస్కరరాజు శిల్పం, రఘురామ్ నృత్యాలు, గౌతంరాజు కూర్పు నిర్వహిస్తున్నారు. "నరేంద్రనాథ్ అనే సంగీత దర్శకుడ్ని పరిచయం చేస్తున్నాం. మౌళి డ్రామా ఆర్టిస్ట్‌గా ఒక విచిత్రమైనపాత్ర ధరిస్తున్నారు. కాలేజ్ లెక్చరర్, నలుగురు స్టూడెంట్స్‌మధ్య ప్రధానంగా కథ నడుస్తుంది. ప్రతి సన్నివేశం నవ్వించేదిగా ఉండాలన్న ఉద్దేశ్యంతో కథను రూపొందించడం జరిగింది. తిరుపతిలో మొదటి షెడ్యూల్ మే 27 నుంచి 31 వరకు జరిగింది. జూలై 1-18, జూలై 27 నుంచి ఆగస్ట్ 5 వరకు జరిగే తదుపరి షెడ్యూల్స్‌తో షూటింగ్ పూర్తవుతుంది" అన్నారు అట్లూరి రామారావు.

టి. కృష్ణ మెమోరియల్ పిక్చర్స్ "నవయుగం"

సామాజిక స్పృహతో ఆదర్శవంతమైన చిత్రాలు రూపొందించిన దర్శకుడు స్వర్గీయ టి. కృష్ణ సంస్మరణార్థం విశిష్టమైన అభ్యుదయ భావాలకు కట్టుబడిన ఆయన మిత్రులు, సహచరులు నెలకొల్పిన టి. కృష్ణ మెమోరియల్ పిక్చర్స్ "సగటుమనిషి" పునర్నిర్మించ బడిన ఇతర భాషల్లోకూడా ప్రశంసలు పొందింది. ఈ సంస్థ ద్వితీయ చిత్రం "నవయుగం"కు నిర్మాత ఎం. నాగేశ్వరరావు సన్నాహాలు చేస్తున్నారు. "నాటి హరిశ్చంద్రుడు నుంచి నేటి నవయుగ నాయకులు సత్యంకోసం పోరాడి, అలసిపోయి తీసుకున్న నిర్ణయమే ప్రధాన ఇతివృత్తం" అని రచయిత ఎం. వి. ఎస్. హరినాథరావు తెలియజేశారు.



"ప్రేమఘర్షణ"లో శరత్, నవీన

జూలై చివరన "నేటి స్వతంత్రం"

"ధనవంతుల, రాజకీయనాయకుల, భూస్వాముల, పోలీసువారి దౌర్జన్యాలకు అట్టడుగువర్గంవారు అన్యాయంగా బలిఅయిపోతున్నారు. అలా నిర్దాక్షిణ్యంగా బలియైపోతున్న ఒక కుటుంబం నుంచి ఒక యువతి, ఇద్దరు యువకులు నడిబజారులో అందరి సమక్షంలో గొడ్డలితో దుష్టత్రయాన్ని అంతమొందించి, అందుకు కారణాలేమిటో ప్రజలకు సహేతుకంగా వివరిస్తారు. చివరికి వీరిని న్యాయస్థానం ఏం చేసిందన్నది సస్పెన్స్. మన పంచాయతీశాఖామాత్యులు పి. చంద్రశేఖర్ ఒక కీలకమైన పాత్రను నిర్వహించారు" అన్నారు టి గోపాలకృష్ణ ఈయన దర్శకత్వంలో శాలివాహన ఫిలిమ్స్ అధినేత కె సూర్యనారాయణ నిర్మించే "నేటి స్వతంత్రం" చిత్రంలో దగ్గుపాటి రాజా, 'స్వప్న' రాజా, షావుకారు జానకి, వై విజయ, డిస్కో-శాంతి, కోట శంకరరావు, పొట్టి ప్రసాద్, థమ్, మాడా నటించారు కాశర్ల మాటలు, బి శంకర్ సంగీతం, ఎస్. హరనాథ్ భాయి, తిరువీధి వాసుబాబు సహకార దర్శకత్వం నిర్వహించారు.

విజయశాంతి 100వ చిత్రం "భారతనారి"

"సీత సహనం, సావిత్రి లౌక్యం, ఝాన్సీ లక్ష్మీబాయి ధైర్యం, ఇందిరాగాంధి సామాజిక చైతన్యం- 'భారతనారి'లోని ప్రధానాంశాలు. జూలై 20 నుంచి ఏకబిగిన ఒంగోలులో షూటింగ్ ముగిస్తాం" అన్నారు ముత్యాల సుబ్బయ్య. ఈయన స్క్రీన్‌ప్లే-దర్శకత్వంలో పోకూరి వెంకటేశ్వరరావు నిర్మించే ఈతరం ఫిలింస్ "భారతనారి" చిత్రంలో విజయశాంతి, కల్పన, వినోద్-కుమార్, దేవరాజ్, రాళ్ళపల్లి, వేలు, నర్రా, పి. ఎల్. నారాయణ, సంజీవి, ఏచూరి, తాతినేని రాజేశ్వరి, ఫణి, ప్రమీలారాణి ముఖ్య తారాగణం.





సీరియల్

ద్రౌపది

ప్రయాగ రామకృష్ణ

(గతసంచిక తరువాయి)

వేణుగానం ఇంద్రప్రస్థ మంతటా విహరిస్తోంది.

రాజసూయ యాగం చూచేందుకు వస్తున్న రాజులనూ, అంతఃపురాంగనులనూ, కన్నె పిల్లలనూ, కలలు కనే కళ్లనూ, అతని పాట పలకరిస్తోంది.

ఒక అమ్మాయి అటుగా వచ్చింది.

ఆయాసంతో గుండెలు ఎగసి పడుతున్నాయి.

ఆనందామృత వర్షిణిలో తడిసి ముద్దయింది.

ఇంతవరకూ సాగిన కథ:-10 పాంచాలరాజు ద్రుపదుడి వల్ల అవమానం పాలైన ద్రోణుడు అర్జునుడి ద్వారా తన ప్రతీకారం తీర్చుకుంటాడు. అర్జునుడు స్వయంవరంలో కృష్ణను చేపడతాడు. వ్యాస మహర్షి ఆదేశం మేరకు పాండవులయిదుగురికీ ద్రౌపదినిచ్చి ద్రుపదుడు పెళ్లిచేస్తాడు. ధర్మరాజు పట్టాభిషేకానంతరం పాండవులు ద్రౌపదిని తీసుకొని ఖాండవప్రస్థం చేరతారు. కృష్ణార్జునులు ఖాండవదహనానికి పూనుకుంటారు. నారదుడి సలహాపై ధర్మరాజు రాజసూయ యాగానికి సిద్ధమవుతాడు. యాగానికి కావలసిన ధనరాసులను జయించితెచ్చి అన్నకు సమర్పిస్తారు తమ్ములు.

అంతలో నారదుడు వచ్చాడు.

వ్యత్యస్త పాదారవిందుడై వున్న కృష్ణుడులోంచి మరో మూర్తి కదిలి ఆ పిల్ల వెంట వెళ్లి పోయింది.

మహర్షి నవ్వాడు.

'ఎక్కడున్నా అల్లరే' అన్నాడు.

కృష్ణుడు మందహాసం చేశాడు.

* * * *

రాజసూయ యాగం మొదలైంది.

బంగారమూ, వెండీ, రత్నాలూ బ్రాహ్మణులకు దక్షిణగా ఇవ్వడానికీ, దానంచెయ్యడానికీ కృపాచార్యుణ్ణి నియోగించారు. యాగానికి కావల్సిన వస్తువులు, సంబారాలను సక్రమంగా ఖర్చు చెయ్యమని విదురుణ్ణి ప్రార్థించారు. సామంతరాజులు ఇచ్చిన కానుకలు పుచ్చుకోమని దుర్యోధనుణ్ణి కోరారు. కోశాగారాన్ని కూడా తాత్కాలికంగా అతనికే అప్పగించారు. భోజన ఏర్పాట్లను దుశ్శాసనుణ్ణి చూడమన్నారు.

ఇలా అన్ని పనులు అందరికీ అప్పగించారు.

రాజసూయానికి రాని రాజుల్లేరు.

ఇంద్రప్రస్థమంతా· భూపతులతోనూ, వారి పరివారాలతోనూ నిండిపోయింది. వాళ్లు తెచ్చిన కానుకలు అన్నీ ఇన్నీ కాదు- ఏనుగులు, గుఱ్ఱాలు, రథాలు, వెండీ, బంగారు ఆభరణాలు, విలువైన ఆయుధాలు, మంచి ముత్యాలు, ఛేలిమి రత్నాలు, వజ్ర వైఢూర్యాలు, కనకపు సింహాసనాలతో పాండవుల రాజ్యం సువర్ణ రీవితో వుంది.

రాజాభరణాలతో అలంకరించిన పధ్నాలుగువేల గుఱ్ఱాలను కృష్ణుడు ధర్మరాజుకు ప్రేమ పూర్వకంగా ఇచ్చాడు.

బ్రహ్మతేజమూ, రాజతేజమూ, రత్నాభరణ రాజతేజమూ, ముప్పేటలా పెనవేసుకొని ప్రకాశిస్తున్న ధర్మరాజుని చూడగానే దుర్యోధనుడి మనస్సులో ముళ్లకంపలు మొలిచాయి.

అసూయతో రగిలిపోయాడు.

ఈర్ష్యతో ఘనీభవించాడు.

కాని కడుపులోని మంటా, బాధా, ఏడుపూ ఏవీ కనబడనీయకుండా తనేసర్వ భూవలయ భద్రాధిపతి అన్నట్టు వ్యవహరించాడు.

నిజానికి గుండె నెత్తురోడుతూనే వుంది.

ధర్మరాజు యజ్ఞశాల ప్రవేశించగానే వేద నినాదాలూ, ఆశీర్వాదాలూ, మంగళవాయిద్యాలూ, చెలరేగాయి. వేదమూర్తులైన పైలుడూ, ధౌమ్యుడూ హోతలయ్యారు. యాజ్ఞవల్క్యుడు యాగానికి అధ్వర్యం వహించాడు. ద్వైపాయనుడు బ్రహ్మ అయ్యాడు. నారదాది బ్రహ్మర్షులుసదస్యులయ్యారు. నల్లనివాడు, పద్మనయనమ్ములవాడు, కృపారసమ్ము పై జల్లెడివాడు యాగ సంరక్షకుడయ్యాడు. రాజసూయయాగం సంపూర్ణ దక్షిణలతో చక్కగా సాగింది.

అక్కడికి వచ్చిన వాళ్లందరూ యుధిష్ఠిరుడ్ని ధర్మమూర్తి అన్నారు.

ఆ మాట అనోటా అనోటా పడి పృధివి అంతా తరంగితమయింది.

ధర్మరాజు నిజంగా ధర్మరాజే అనుకుని, అతని దానగుణాన్ని పొగిడి, ఆయన పేరుకూ, ఔదార్యానికీ ముడిపెట్టుకొని, బాహుబలంవల్ల భరతుడూ, తపస్సువల్ల కార్త వీర్యుడూ, బుద్ధివైభవంవల్ల మరుతుడూ మహాసామ్రాజ్యానికి సార్వభౌములైనట్టు శౌర్యవంతులైన తమ్ముల పరాక్రమంవల్ల లోకంలో వుండే రాజులందరూ ధర్మరాజుకు సామంతులయ్యారని ప్రజలు చెప్పుకున్నారు.

యాగం పూర్తయింది.

నారదుడు కన్నులరమోడ్చి పైకి చూశాడు.

'నారాయణ నారాయణ' అన్నాడు.

యాగం పూర్తి కావడంతోనే జరగబోయే భారత యుద్ధం నారదుడి కళ్లముందు కదిలింది.

ఎంత బీభత్సం! ఎంత భయానకం! ఎంత దారుణం! ఏమి ఆ యుద్ధం! ఒక్కసారిగా చుట్టూ గాలినిండా కందిరీగలు

ముసిరినట్టనిపించింది. గబ గబ కృష్ణుడు దగ్గరకు వెళ్లాడు.

ఆయనహాయిగా నవ్వుతున్నాడు.

రాజుల్లో అధర్మం అసత్యం, స్త్రీలోలత చెలరేగి అరాజకత్వానికి వాళ్లే కారకులైతే ముందు ముందు వాళ్ల కథ ఎలా వుంటుందో చూడండన్నట్టు నల్లనివాడు తెల్లని నవ్వులు నవ్వుతున్నాడు.

మహర్షి యాజ్ఞసేని వైపు చూశాడు.

సౌందర్య గర్వంతో ప్రపంచంలోని మనుషులందర్నీ శాసిస్తున్నట్టుంది ద్రౌపది. అహంకారం ఆమె వంటిని అంటిపెట్టుకున్నట్టుంది.

కురుకుల రాజసౌధం కూలిపోతుంటే అంతవరకూ దువ్వని జుట్టును భుజాలమీదగా ముందకు వేసుకొని ముడి పెట్టుకుంటున్న పాంచాల రాజపుత్రి ఆయన కళ్లకు కట్టింది.

రాధేయుడు, భగదత్తుడు, విందాను విందులు..ఒక్కొక్కరే కత్తుల వానలో నేల కొరుగుతున్నారు. వీర మూర్తులూ, శౌర్య సంపన్నులు సుక్షత్రియులూ అయిన రాజులందరూ నెత్తురు చారల మరకలతో దసరా వేషాలు వేసే పులి మనుషుల్లా గెంతుతున్నారు.

నారదుడు భయంతో కళ్లుతెరిచి చూశాడు.

అందరూ నవ్వుతూ, తుళ్లుతూ వున్నారు.

మంత్రాహుతులతో, దేవతలూ, దక్షిణాలతో భూదేవతలూ సముచిత సత్కారాలతో రాజన్యులూ, అభిమతాన్నదానాలతో సమస్త ప్రజలూ సంతృప్తులై ధర్మరాజుని ఆశీర్వదిస్తున్నారు.

అది చూసి మహర్షికి ఆనందమైంది.

'యాగానికి వచ్చిన సదస్యులలో స్నాతకుడూఋత్విజుడూసద్గుణవంతుడూ, భూమిసుడూ, సంయముడూ అయిన మహాత్ముణ్ణి ఏరుకుని అర్ఘ్యమిచ్చి పూజిస్తే ఈ క్రతువు పూర్తయినట్టే' అన్నాడు భీష్ముడు.



మహాభారతం తెలుసుకోండి!

ద్రౌపది శీలవతి

ద్రౌపది

'అయితేమాకు ఇష్టుడు కృష్ణుడే' అన్నారు పాండవులు ఆ మాటకు శిశుపాలుడు మండిపడ్డాడు

'ఈగొల్లడికి అర్ఘ్యమిచ్చి ఇంతమంది రాజుల్ని అవమానపరుస్తారా? పోనీ-తెలిసో తెలియకో మీరు ఇస్తానంటే మాత్రం, అతను తగుదునమ్మా అని సిగ్గులేకుండా సిద్దపడటమేమిటి? పేడికి పెళ్లి చేయడంవల్లా, చెవిటికి శంఖధ్వని వినిపించడంవల్లా, గుడ్డివాడికి సౌందర్యవతిని చూపించడంవల్లా ఎంత ప్రయోజనమో ఈ కృష్ణుణ్ణి పూజించడంవల్ల కూడా అంతే ప్రయోజనం' అన్నాడు

భీష్ముడు, ధర్మరాజూ సర్ది చెప్పారు. అయినా శిశుపాలుడు వినలేదు

కృష్ణుణ్ణి తీవ్రంగా అక్షేపించాడు

'ఆడది అయిన పూతనను చంపడం, ఎద్దుల్నివధించటం, చైతన్యంలేని బండిని తన్నడం, చెట్లను కూల్చడం, వల్మీకంవంటి పర్వతాన్నిఎత్తడం, ఇవేనా ఈ కృష్ణుడుచేసిన ఘనకార్యాలు! జరాసంధుణ్ణి ఎదిరించి నిలవలేక కాలికొద్దీ పరిగెత్తిన పిరికిపంద! బ్రాహ్మణ వేషం వేసుకుని, భీమార్జునులను తోడు చేసుకుని మోసం చేసి చివరికెలాగో జరాసంధుణ్ణి చంపాడు ఆ చంపినవాడు కూడా భీముడుకాని కృష్ణుడు కాదు. ఇప్పుడుచెప్పండి- అర్ఘ్యానికి కృష్ణుడు ఎలా అర్హుడో!' అన్నాడు.

ఆమాటలు భీముడు సహించలేకపోయాడు

కోపంతో అతని కళ్లు ఎర్రబడ్డాయి కనుబొమలు ముడి పడ్డాయి

పళ్లు పటపట కొరుకుతూ గద భుజాన వేసుకుని శిశుపాలుడి వైపు నడిచాడు

పాపం, శిశుపాలుడు! భీముడి అడుగుల చప్పుడుకే నిలువెల్లా వణికిపోయాడు క్షణంక్రితం వరకూ కృష్ణుణ్ణి తూలనాడి, చులకనచేసి, అధిక్షేపించి ధర్మరాజునీ, అతని తమ్ములనీ నిందించి భీష్ముణ్ణి అక్షేపించి ఆత్మస్తుతి అన్యనిందా చేసిన శిశుపాలుడికి ఏం చెయ్యాలో తెలీక శూన్యమూర్తిగా నిలబడిపోయాడు

శిశుపాలుడికి ఆయువు మూడిందనే అందరూ అనుకున్నారు

భీష్ముడు అడ్డుపడకపోతే కథ మరోలా వుండేది కాని భీముడు వెనక్కి తగ్గంగానే శిశుపాలుడు కృష్ణుడివైపు తిరిగి మళ్లీ గర్వం ప్రదర్శించాడు

నూరు అపరాధాలూ నిండేవరకూ కృష్ణుడేం మాట్లాడలేదు మాట ఒకటవ తప్పు పూర్తి కాకుండానే కృష్ణుడి చేతి చక్రం మెరుగులు చిమ్ముతూ వెళ్లి శిశుపాలుడి శిరస్సును ఖండించింది

నేలంతా రక్తంతో తడిసిపోయింది

శిశుపాలుడి ప్రాణాలెగిరిపోయి నారాయణుడిలో లీనమయ్యాయి

కృష్ణుడికి సంతోషమేసింది

సనక సనందాది మునుల ఆగ్రహానికిగురై హిరణ్యాక్ష, హిరణ్యకశిపులుగా, రావణ కుంభకర్ణులుగా, శిశుపాల దంతవక్త్రులుగా పుట్టిన జయ విజయుల్లో ఒకరికి తను ఇన్నాళ్లకి ముక్తి విచ్చాడు తనలో ఐక్యం చేసుకున్నాడు


ఇక మిగిలిందల్లా దంతవక్త్రుడు!

రాక్షసులుగా పుట్టాల్సొస్తుందని జయ విజయులు ఆక్రోశిస్తుంటే 'మీరెటూ తప్పు చేయకా మానరు, మీరు కోరిన అదృష్టం మిమ్మల్ని పట్టకా మానదు చివరికి మీరు నన్నే చేరుకుంటారు' అన్నాడు శ్రీమహావిష్ణువు నవ్వుతూ

జయ విజయుల కళ్లు కృతజ్ఞతతో తడిశాయి

కృష్ణుడికి ఇప్పుడదంతాగుర్తుకొచ్చింది - జయ విజయుల కథసుఖాంత మవుతు-

ఇటీవల హైదరాబాద్‌లో జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డు) హైదరాబాద్‌వారి రిక్రియేషన్ క్లబ్ వార్షికోత్సవ సందర్భంగా రవీంద్రభారతిలో బాలలు "శ్రీకృష్ణలీలలు" ప్రదర్శన ఇచ్చినప్పటి దృశ్యం కుమారి సుంకి జాగృతి (యశోద) మాస్టర్ సుంకి క్రాంతికుమార్ (కృష్ణుడు), గోపికలుగా (ఎడమ నుంచి) శిరీష, రవి, రిశికేశ్‌లను ఈ చిత్రంలో చూడవచ్చు.



న్నందుకు తృప్తిగా నవ్వుకున్నాడు.

శిశుపాలుడిమరణంతో లోకమంతటా దుశ్శకునాలుకనిపించాయి. నిర్మలంగా వున్న ఆకాశం ఉరములూ, మెరుపులూ లేకుండనే వర్షించింది. భూమి కంపించింది. సముద్రాలు ఘోషిస్తూ పరవళ్లు తొక్కాయి. వరదలు ముంచుకొచ్చాయి.

శిశుపాలుడిమృతితో వాటిల్లిన ఈ ప్రకృతిబీభత్సం రేపటి మహా సంగ్రామాన్ని మారణహోమాన్నీ సూచిస్తోందని ఋషులకు తెలుసు.

పాండవులు తదితర రాజసమూహం ఈ ప్రకృతి వైపరీత్యాలను చూసి గగ్గోలెత్తిపోయారు. యుధిష్ఠిరుడిమనసు అల్లకల్లోలమైంది.

కృష్ణుడికి చేతులెత్తి దణ్ణం పెట్టి, గొంతుకెలాగో పెగుల్చుకుని 'బావా! ఈ మహోన్మాదాన్ని ఇంక ఆపుచేయి' అని వేడుకున్నాడు.

కృష్ణుడు ధర్మరాజుని చూసి జాలిపడ్డాడు. దయ నిండిన కళ్లతో చూశాడు. అంతే- శివమెత్తిన ప్రకృతి క్షణంలో శాంతించింది.

ఇంద్రప్రస్థం ఊపిరి పీల్చుకుంది.

కృష్ణుడు కాంచన రథమెక్కి ద్వారకకు ప్రయాణమయ్యాడు. రాజసూయ మహోత్సవానికి వచ్చిన రాజులందర్నీ పాండవులు యధోచితంగా సాగనంపారు. దుర్యోధనుడు, దుశ్శాసనుడు, కర్ణుడు, శకునిమాత్రం మరో రెండురోజులు ఇంద్రప్రస్థంలోనే వుండి మయసభ ను తనివితీరా చూసి వెళ్లాలనుకున్నారు. అది దేనికి దారితీస్తుందో తెలియని పాండవులు 'మీరెవరు? మే మెవరు? మనమంతా ఒకటి కాదా? కొన్నాళ్లపాటు మీరిక్కడే వుండండి. మేమిపుడే హస్తినాపురానికి కబురు చేస్తాము' అన్నారు.

దుర్యోధనుడు తల పంకించాడు.

ద్రౌపది నవ్విన వేళ

'దుర్యోధనా! మయసభ చూస్తానన్నావుగా! మరి పద' భీముడు దుర్యోధన్ణి ఆహ్వానించాడు.

దుర్యోధనుడు తమ మామ శకునితో సహా ఆ విచిత్ర సభా భవనాన్ని చూచేందుకు బయలుదేరాడు.

సభా ద్వారంలో నకులసహదేవులూ, సహస్ర విలాసినీ పరివృతయైన పాంచాల రాజకుమారీ వాళ్లకు స్వాగతం చెప్పారు.

నిర్మల స్ఫటిక శిలా నిర్మితమై, వివిధ రత్న ప్రభలతో వెలిగిపోతున్న ఆ సభలోకి దుర్యోధనుడూ, శకునీ అడుగుపెట్టారు.

ఎదురుగా చెంగలువ కాలువ కనిపించింది.

కొలనులో నీరు మిలమిల మెరుస్తోంది

పీతాంబరం పైకి పట్టుకుని ఇద్దరూ అడుగు ముందుకు వేశారు.

కాని అక్కడ నీళ్లుంటేగా!

అడుగు నేల మీదే పడింది.

వాళ్ల ముఖాలు చూసి నకులుడు పకపక నవ్వాడు.

దుర్యోధనుడు చిన్నబుచ్చుకున్నాడు. తల వంచుకొని నడుస్తున్నాడు.

నడుస్తూనడుస్తూ నేల అనే ఉద్దేశంతో నీళ్లలో అడుగు వేసి ఇద్దరూ జారి చతికిల బడ్డారు. బట్టలన్నీ తడిసిపోయాయి.

అది చూసి భీముడు ఫక్కున నవ్వాడు.

అప్పుడే అటుగా వచ్చిన ధర్మరాజు దుర్యోధనుణ్ణీ, శకునినీ లేవదీసి, సేవకులను పంపించి కొత్త బట్టలు తెప్పించి యిచ్చాడు.

దుర్యోధనుడు సిగ్గుతోచితికిపోయాడు. అక్కడనుంచి త్వరగా వెళ్లిపోవాలనే ఉద్దేశంతో ఎదురుగావున్న ద్వారంలోకి వెళ్లబోయాడు.

అది ద్వారమైతేగా!

గోడ తలకు కొట్టుకుంది.

అది చూసి ద్రౌపది కలకల నవ్వింది.

'అన్నయ్యా! ఇదిగో ద్వారం ఇక్కడుంది. ఇలా రా!' అంటూ నకులుడు దుర్యోధనుణ్ణీ,

'మామా! వాకిలి ఇది, ఇటు రా' అని సహదేవుడు శకుని మామనూ చేతులు పట్టుకుని తీసుకువెళ్లారు.

దుర్యోధనుడూ, శకుని కొంచెం ముందుకు వెళ్లారు.

ఎదుట వున్న ప్రదేశం చాలా ఎత్తుగా కనిపించేసరికి దుర్యోధనుడు ఎక్కబోయాడు.

అదిఎత్తు ప్రదేశమైతేగా!

భూభాగమే అతనికి అలా కనిపించింది.

ఎత్తయిన చోటనుకుని ఎక్కడానికి వెయ్యబోయిన అడుగు సమ ప్రదేశంలో పడేసరికి దుర్యోధనుడు తూలిపడ్డాడు. మడతపడిన కాలు సవరించుకుంటూ మెల్లగా లేవబోయి మళ్లీ పడ్డాడు.

'మరిదీ! మార్గంసరిగా కనిపించడంలేదేమో! మా చెల్లెల్ని పిలవమంటావా?' అంది ద్రౌపది నవ్వుతూ.

శకునీ, భీముడూ చెరొక చెయ్యీ పట్టుకుని దుర్యోధనుణ్ణి లేవదీసారు. అతని మనస్సులో ద్రౌపది పరిహాసం ముల్లులా గుచ్చుకుంది. అవమానంతో గుండె దహించుకుపోయింది. మయసభ చూడడం చాలించి హస్తినాపురానికి బయలు దేరాడు.

ధర్మరాజు ఆజ్ఞ ప్రకారం భీముడు దుర్యోధనుడికి దివ్యాభరణాలూ, వస్త్రాలూ కానుకగా ఇచ్చాడు. భీముడుచేతుల్లోంచి అవి అందుకుంటుంటే దుర్యోధనుడి మనస్సు ఈర్ష్యతో కందిపోయింది. ముఖం వివర్ణమయింది.

రాని నవ్వు పులుముకుని పాండవులను వీడ్కొని హస్తినాపురానికి చేరుకున్నాడు.

మనిషిలోని మృగం మేలుకొంది.

* * * *

'లక్క ఇంట్లో కాలి బూడిద అయ్యారుకదా! పీడ వదిలిందనుకుంటే పాండవులెంతవాళ్లయ్యారు? రాజసూయం చేయడమంటే మాటలా? అసలు వాళ్లే అసాధ్యులనుకుంటే వాళ్లకు ఆ దొంగదేవుడు కృష్ణుడు తోడు. పైగాఅర్జునుడికి దివ్యరథం, గాండీవం, అక్షయ తూణీరాలూ.....'

తన ఎదురుగుండానే పాండవులప్రతిష్ఠ అలా పెరుగుతూ వుంటే మనస్సు మరిగిపోతోంది.

ఎవరినోట విన్నా పాండవుల పొగడ్తలే!


అబ్బ! ద్రౌపది ఎంత అందంగా వుంది.

ఆమె అందమంతా ఆమె చూపులోనే వుంది. పొడుగాటి కురుల్లో వుంది. అలవిమాలిన ఆడతనంతో సమ్మోహన పరుస్తోంది.

అసలంత చక్కనివాళ్లు ముల్లోకాలూ వెతికి చూసినా వుంటారా? ఆ సుందరాంగిని పెళ్లాడిన దగ్గర నుంచే పాండవులకు గర్వం ఎక్కువైంది. ఆ సభ! ఏం సభ! అద్భుతమైన సభ! ఎక్కడా కనీవినీ ఎరుగని సభ.

ఆ సభలో ఉన్నవి లేనట్టూ, లేనివి ఉన్నట్టూ కనిపిస్తాయి. ఆ మయసభలో తనకెంత అవమానం జరిగింది! ఎన్నిసార్లు తడబడ్డాడు! ఎన్నిసార్లు పడ్డాడు! తనను చూసి వాళ్లందరూ నవ్వుతుంటే తను సిగ్గుతో చచ్చిపోయాడు. అందరి కంటే మించి ఆ ద్రౌపది.... సహస్ర విలాసినులతో సహా నవ్వుతూ హేళన చేసింది. అది తను భరించలేకుండా వున్నాడు. ఎలాగైనా ఈ అవమానానికి ప్రతీకారం చేసితీరాలి. ఈ ద్రౌపది అంతు కనుక్కోవాలి..' అని దుర్యోధనుడు మీసాలు దువ్వుతుంటే శకుని మెల్లగా దగ్గరకు చేరాడు

(ఇంకా వుంది)



బొమ్మల కథల పోటీ

రు. 3250/- వరకు

బహుమతులు!

తెలుగు పత్రికా ప్రపంచంలో
బొమ్మల కథలకు ఆదరణ లేదు
– అది నిన్నటి మాట

ఆంధ్రపత్రిక ప్రచురణ
నవ చిత్ర కథ

ఆదరించడమే కాదు
పోటీలు పెట్టి ప్రోత్సహిస్తుంది కూడా
– ఇది ఇప్పటి ఆంధ్రపత్రిక బాట

అందిస్తున్న అపూర్వ అవకాశం!

తెలుగు కామిక్స్ రంగుల మాసపత్రిక నవ చిత్ర కథ బొమ్మల కథల పోటీని నిర్వహిస్తోంది ఈ పోటీలో బొమ్మల కథలు వేసేవారు ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని ఆశిస్తున్నాము ఈ పోటీలో పాల్గొనేవారు కింది నియమ నిబంధనలను తప్పక పాటించాలి

★ బొమ్మల కథలకు ఇతి వృత్తాలుగా– ఇతిహాసాలు, పురాణాలు, చరిత్ర, విజ్ఞాన శాస్త్రాలు, మహనీయుల జీవిత గాథలు– ఇలాంటి అంశాలను ఎన్నుకోవచ్చు సాహసంతో కూడుకున్న పరిశోధనల కథలు, మంత్ర తంత్రాలతో నిండుకున్న జానపద కథలు, నీతిని బోధించే కథలు, విజ్ఞానాన్ని అందించే కథలు– వంటివి కూడా పంపవచ్చు సైంటిఫిక్ ఫిక్షన్, క్రైమ్ స్టోరీలు సరేసరి ఇకపోతే విక్రమార్క బేతాళ కథలు, కాశీ మజిలీ కథలు వంటివి కూడా పోటీకి పంపవచ్చు మరి హాస్య కథలకు కూడా తగిన ప్రాధాన్యం ఉంటుంది

★ పోటీకి పంపే బొమ్మల కథల నిడివి ఆంధ్రపత్రిక వారపత్రిక సైజులో 6–8 పేజీలు ఉండాలి రాత కాని, బొమ్మలు కాని స్పష్టంగా ఉండాలి రంగుల బొమ్మలైనా వేయవచ్చు లేదా రంగులను ఆయిల్ పేపర్ మీద సూచించి అయినా పంపవచ్చు

★ ఈ బొమ్మల కథల పోటీలో ఉత్తమంగా ఎన్నికైన వాటికి కింది బహుమతులు లభిస్తాయి

మొదటి బహుమతి రు. 1500/-

రెండవ బహుమతి రు. 1000/- మూడవ బహుమతి రు. 750/-

పోటీలో నెగ్గిన కథలు పోగా మరికొన్ని కథలు సాధారణ ప్రచురణకు ఎన్నుకోబడతాయి ప్రచురించబడ్డ ప్రతి రచనకూ పారితోషికం యథావిధిగా ఉంటుంది

★ పోటీలో నెగ్గిన వారు తమ వివరాలను తెలుపటానికి ఇష్టపడి ఉండాలి పోటీ ఫలితాలతో పాటు విజేతల పరిచయం కూడా జరుగుతుంది తమ వివరాలు, పాస్‌పోర్ట్ సైజ్ బ్లాక్ అండ్ వైట్ ఫొటో గ్రాఫ్‌లూ– పంపి విజేతలు ఇందుకు సహకరించాలి పోగా సాధారణ ప్రచురణకు ఎన్నికైన కథల గురించి ఆయా రచయితలకు వ్యక్తిగతంగా తెలుపడం జరుగుతుంది

★ ఇకపోతే సాధారణ ప్రచురణకు స్వీకరించ బడని బొమ్మల కథలు తిప్పి పంపబడాలంటే తగిన తిరుగు టపా జత చేయబడిన కవరును కూడా పంపాలి పోస్ట్‌లో పోతే మా బాధ్యత లేదు

★ ఆంధ్రపత్రిక సంస్థలో పని చేస్తున్నవారు, వారి బంధువులు ఈ పోటీలో పాల్గొనరాదు

★ పోటీకి పంపే బొమ్మల కథలను కింది చిరునామాకు పంపాలి

సంపాదకుడు
నవ చిత్ర కథ
ఆంధ్రపత్రిక కార్యాలయం
గాంధీనగర్, విజయవాడ – 520003

ఈ బొమ్మల కథల పోటీకి
చివరి తేది
31-7-89

కాగా కవరుపై "బొమ్మల కథల పోటీకి అని స్పష్టంగా రాయాలి

★ ఈ పోటీకి సంబంధించి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావు లేదు అన్ని విషయాలలోనూ సంపాదకునిదే తుది నిర్ణయమని మనవి

గడువు తరువాత వచ్చిన రచనలు పోటీకి స్వీకరించ బడవు

అసంప్రేక్ష్యకారిత్వము... పంచతంత్రము ...ఆరుదవ భాగము

(గత సంచిక తరువాయి)



...గేయరచన...
నండూరి రామమోహనరావు   బొమ్మలు.. బాపు



(ఇంకావుంది)



వెలుగుదారి

పోతుకూచి సాంబశివరావు

అది పాపాగ్ని నది. దాదాపు రెండు ఫర్లాంగుల వెడల్పుతో మధ్యలో ఇసుకతిన్నెలు, నీటిపాయులు కనిపిస్తున్నాయి. ఇరువైపుల ఎత్తైన కొండలు ఎర్రగా ఛేదింపబడ్డ రాతిరూపాలు, ఎదురెదురుగా స్వాగతం చెప్తున్నట్లు కనిపిస్తున్నాయి. పక్కనే ఆంజనేయస్వామి దేవాలయం కనిపిస్తుంది. అది ఊరు గుడి. ప్రాంతం కడప జిల్లా.

నారాయణ ఆ ప్రాంతం సందర్శించడం మొదటిసారి. ఒక స్వామి యజ్ఞం చేయడం అతను చూసాడు. శిరోముండనం, కాషాయవస్త్రాలు చేతిలో కర్ర గుండ్రని చామనచాయ వర్ణం, ఆ స్వామికి ఒక ఆకారం స్ఫురింపచేస్తాయి. నారాయణ యజ్ఞం సమీపానికి వెళ్లాడు. దారిలో బెంగుళూరువెళుతూ గుడిచూడాలని ఆగాడు. స్వామి దర్శనం చేసుకుని ఆంజనేయుని గుడిలో కొబ్బరికాయకొట్టి ప్రసాదం తీసుకుని బైటికొచ్చాడు. ఒక విదేశీ వనిత కనిపించింది గుడిమెట్లదగ్గర. మోకాలుదాకా ఎర్రగౌను, వేళ్లాడుతున్న శిరోజాలు, బూడిదరంగు వర్ణంలో కోలముఖం, చేతిలో హేండ్ బాగ్, ఒక ఆవారాలా కనిపించిందామె. మెట్లుదిగి ఒస్తూంటే ఆమె పలకరించింది ఆంగ్లంలో. ఇది ఆంజనేయస్వామి దేవాలయమా? అని అడిగింది. ఔనన్నాడు నారాయణ. తన పేరు జోన్స్ అని చెప్పింది. అమెరికానుంచి ఒచ్చానని, భారతీయ సంస్కృతి తనకు చాలా ఇష్టమని హిందూ దేవుళ్లంటే తనకెంతో నమ్మకమూ సంతోషమూ అని ఆమె విచిత్రంగా చెప్పకోసాగింది. గుడిచూస్తారా అన్నాడు నారాయణ. ఔనందామె. ఆమెను గుడిలోకి తీసుకెళ్లి ఆంజనేయస్వామి దర్శనం చేయించాడు. రావణ సంహారం తర్వాత రాములవారు పుష్పకవిమానం ఎక్కి తిరిగివస్తూ ఈ కొండమీద విడిది చేసారని ఆ సమయంలో విరామంగా అల ఓకగా తన బాణంతో ఆంజనేయస్వరూపం చిత్రించారని, ఆ స్వరూపం తర్వాత ఒక శిల్పి మలిచాడని ఆ దేవునికి ఎడమచేతి చిటికినవేలు లేదని అక్కడ చరిత్ర చెబుతోంది. ఆ చరిత్ర విన్న జోన్స్ చాలా ఆనందించింది. ఇటువంటి పౌరాణిక కథలు మాదేశంలో లేవు అని జోన్సనాలిక చప్పరించింది.

దైవదర్శనమయ్యాక ఇద్దరూ పాపాగ్ని నదివైపు నడిచారు. ఇద్దరూ బెంగుళూరి వెళ్లిపోవాలని ఒకరొకరు మాటల్లో అనుకున్నారు. బెంగుళూరు బస్సులు ప్రొద్దుటూరు ప్రాంతంనుంచి సాయంత్రం 6 గంటలకు రావచ్చని అక్కడి బస్టాండులో విషయం తెలిసింది. అందువల్ల చల్లగాలి పీల్చుకుందామని పాపాగ్ని నదిలోని ఇసుకతిన్నెలవైపు ఇద్దరూ నడిచారు. తిన్నగా ఇద్దరూ వెళ్లి నదీపాయవున్న ఇసుకతిన్నెదగ్గర కూర్చున్నారు. జోన్స్ తన సంచిలోంచి ఒక పొడుగుపాటి టవల్ తీసి ఇసుకతిన్నెపైన పరిచింది. ఇద్దరూ కూర్చున్నారు. ఇసుకతిన్నెపై జోన్స్ కాళ్లు చాపింది. ఆ కాళ్లకు నదీప్రవాహం కెరటాలు తగుల్తూ ముందుకు సాగిపోతున్నాయి. ఆ కెరటాలను ఆమె అల్లకల్లోలంచేస్తూ జోన్స్ కాసేపు ఆడుకుంది.


నారాయణ ఆమెనడిగాడు.... బెంగుళూరులో ఎన్నాళ్లనుంచి వుంటున్నారు? ఏం చేస్తున్నారు? అని. రెండేళ్లక్రితం తాను బెంగుళూరు ఒచ్చానని భరతనాట్యం నేర్చుకుంటున్నానని ఆమె చెప్పింది. నృత్యం అంటే తనకెంతో ప్రీతి అని ఖాళీవున్న సమయాల్లో నృత్యం చేసుకోవడం ఆమెకి అలవాటని చెప్పింది. ఆ మాట రాగానే హఠాత్తుగా లేచి నిలబడి జోన్స్ తాను నేర్చుకున్న భరతనాట్య భంగిమలు ఒక్కొక్కటీ నారాయణకి చెప్పింది. నారాయణ చాలా సంతోషించాడు. తనకు సంగీతం వచ్చునని నారాయణ చెప్పగానే జోన్స్ అతన్ని ఒక పాటపాడమని పట్టుపట్టింది. నారాయణ ఒక జానపదం పాడాడు. అతను మధురంగా పాడుతున్నంతసేపు జోన్స్ నాట్యంచేస్తున్నట్లు అనేక హావభంగిమల్లో తేలిపోయింది. మధ్యలో ఇద్దరి చూపులూ రోడ్డుమీదికి ప్రసరిస్తున్నాయి. బెంగుళూరు బస్సు వచ్చిందేమోనని అది కనిపించకపోవడంవల్ల ఇద్దరూ ఏవో మాట్లాడుకుంటూ తమ దేశాల విశేషాలు చెప్పకుంటూ ఒకర్నొకరు ఆత్మీయంగా కబుర్లు చెప్పకుంటున్నారు. చీకటి పడింది. ఇంకా బస్సు రాలేదు. ఇద్దరూ కలిసి రోడ్డువైపు నడిచారు. మధ్యలో ఇద్దరూ ఇసుకతిన్నెల్లో నడుస్తూంటే జోన్స్ కాలు ఇసుకలో కూరుకుపోవడం నారాయణ ఆమె చెయ్యిబిగపట్టి పైకి లాగడం జరిగింది. ఆ వూపులో నారాయణ కాలు పట్టుతప్పి కిందపడడం జోన్స్‌కూడా అతని మీదపడడం జరిగింది. ఎక్కడో ఆకాశంలో నీలిమబ్బు, చల్లగాలి, తర్వాత వెలుగు మెరుపు కనిపించాయి. ఇద్దరూ లేచి ఒకరిపై ఒకరు ఏ వ్యాఖ్యానం చేసుకోకుండా నవ్వుకుంటూ లేచి నిలబడ్డారు. అట్లాగే ఇద్దరూ చేతులు పట్టుకుంటూ రోడ్డుమీదికి ఒచ్చారు. అక్కడ బస్సుకంట్రోలర్‌ని బెంగుళూరు బస్సు ఎప్పుడొస్తుంది అని అడిగితే ఏమో చెప్పలేం అన్నాడు. ఈపాటికి రావల్సిందే అన్నాడు. చీకటి పడడంవల్ల నదీతీరంపైన అక్కడక్కడా లైట్లు వెలుగుతున్నాయి. చీకటి దట్టంగా అల్లుకుంటోంది. నదీతీరం అవతలి కొండ చీకట్లో ఏదో బూచిలా కనిపిస్తోంది.

ఇద్దరికీ ఆకలేసింది. నారాయణ తన సంచిలోంచి కొబ్బరి ప్రసాదం తీసి ఇది మీరు తింటారా అన్నాడు. ఈలోగా ఎక్కడ్నించి ఒచ్చిందో ఓ పెద్దకోతి ఆ కొబ్బరిచెక్క అతని చేతుల్లోంచి హఠాత్తుగా లాక్కుపోయింది. ఆ దృశ్యంచూసి జోన్స్‌పకపక విరగబడి నవ్వింది. ఏం ఫర్వాలేదు. నాదగ్గరున్న కొబ్బరిచెక్క మీరు తినండి అనిజోన్స్ అటూఇటూ కోతులురాకుండా చూసి నారాయణకు అందించింది. ఇద్దరం తిందాం అన్నాడు నారా-

యణ. పక్కనేవున్న ఓ చిన్న రాతిగట్టుమీద ఇద్దరూ కూర్చున్నారు. రామాయణం, ఆంజనేయునిస్వామి భక్తి గురించి కథలు కథలుగా నారాయణ జోన్స్‌కు చెప్పాడు. రాత్రి 8 గంటలౌతోంది. మళ్లీ బస్ కంట్రోలర్‌ని బెంగుళూరు బస్సుగురించి అడిగితే బస్సు దారిలో చెడిపోయిందని ఈ రోజుకురాదని మెల్లగా వార్తందించాడు. నారాయణకూ జోన్స్‌కూ ఏం చేయాలో తోచలేదు. గుడిపక్కనే స్వామివారి యజ్ఞం అగ్నిమంటలు భగభగ మండుతున్నాయి. దేవాలయం ట్రస్ట్ ఆఫీసు మూసివేసివుంది. పక్కనే వున్న ధర్మసత్రాల్లో గదులేమైనా ఖాళీగా ఉన్నయాని ఇద్దరూ అడగడానికి వెళ్లారు. మొదట ఖాళీలేదన్నారు. చివరికి ఒకేగది ఖాళీ ఉందన్నారు.

నవ్వుతూ మీరాగదిలో ఉండండి అందామె. మరి మీరెక్కడుంటారు? అన్నాడు నారాయణ. గుడిమెట్లమీద కాలక్షేపం చేస్తానంది, జోన్స్.

నేను మగాడ్ని నేను వీధుల్లో పడుకున్నా ఫరావలేదు. మీరే ఈ గది తీస్కోండి అన్నాడు నారాయణ. జోన్స్ పకపక నవ్వుతూ ఈ గొడవంతా ఎందుకూ మనిద్దరం తీసుకుందాం లెండి అంది. గదిలోపల లైటులేదు. ధర్మసత్రం చౌకీదారు చిన్న హరికెన్‌లాంతర్ తెచ్చిపెట్టాడు. పడుకోవడానికి మంచాల్లేవు ఓ పత్రంజి తెచ్చివేసాడు. దానిమీద ఇద్దరూ నిలువుగా పడుకోవడం కష్టం అందువల్ల కాళ్లు కిందపడేలా ఇద్దరూ అడ్డంగా పడుకోవాలని చేతిలోవున్న బేగులు తలకింద పెట్టుకోవాలని నిర్ణయం చేసుకున్నారు. మరి రాత్రి భోజనం ఏం చేయాలో తోచక వాళ్లాసంచీలు గదిలో పడేసుకుని తాళంవేసుకుని బస్టాండ్‌దగ్గరకు వచ్చారు. అక్కడ చిన్న కిళ్లీషాపు ఒక టీ హోటల్ కొబ్బరికాయల దుకాణంతప్ప మరేంలేదు. నారాయణ ఓ డజను అరటిపళ్ళు రెండు కొబ్బరికాయలు కొన్నాడు. ఇద్దరూ టీ సేవించారు. నదీతీరం రాతిగట్టుమీద కూర్చుని అరటిపళ్లూ కొబ్బరిచెక్కలూ ఆరగించారు. రాత్రి పదైంది. ఇద్దరూ గదికిపోదామని లేవబోయారు. బస్టాండులో సర్దుమణిగింది. నదీతీరమంతా చీకటిగా ఉంది ఏదో పెద్ద శబ్దం, వెలుగు దూరంనుంచి వినిపించి కనిపించింది. ఇద్దరూ ఆశ్చర్యపోయారు ఆకాశంలో విష్ణుచక్రం తిరిగినట్లు ఆ వెలుగు గిరగిర తిరిగి కొండవెనకవైపు వెళ్ళిపోయింది నారాయణ పెద్ద పట్టించుకోలేదు. కాని జోన్స్‌కు అది చాలా ఆశ్చర్యమనిపించింది ఆ కొండల్లో గాలుల రాపిడివల్ల అటువంటి వెలుగుపుట్టే అవకాశముందని లేదా కొండల్లో ఎండుచెట్లు ఏవైనా అంటుకుని



మంటల వెలుగులు పైకి ఎగిసి ఉండొచ్చని నారాయణ వివరించి చెప్పాడు. కాని జోన్స్ అలా జరగడం చూడడం మొదటిసారి కనక ఆమె ఆశ్చర్యానికి నారాయణ వివరణ సరైన సమాధానం ఇవ్వలేకపోయింది. విశ్రాంతి తీసుకుందామని, ఇద్దరూ గదివైపు వెళ్లారు. గది అరుగుమీద కుండలో ఉన్న నీళ్లతో ముఖం కడుక్కున్నారు. మంచినీళ్లు తాగారు. గదిలో పడుకున్నారు. నారాయణ ఏదో కూనిరాగం తీస్తున్నాడు. దడదడ అలికిడైంది. ఒక ఎలక నారాయణమీద ఎగిరి జోన్స్ ఒళ్లో దూకి పారిపోయింది. జోన్స్ గబుక్కున లేచికూర్చుని కంగారు పడింది. తెల్లారేప్పటికి ఈ ఎలకలు మన్ని కొరికేస్తాయి అంది జోన్స్ పకపక నవ్వుతూ. మరేంచేద్దాం అన్నాడు నారాయణ. నువ్వు పాడు నేనాడతా . అంది. హరికెన్ లాంతర్ లైట్లో జోన్స్ పసిమి బంగారం మేలిమిముద్దలా వెలిగిపోతోంది. నారాయణ కళ్లల్లో వెలుగు ఆవరిస్తోంది. అతనొక పాటపాడితేఆ పాటకు అతివేగంగా పదాల నర్తనను చూపించి జోన్స్ అలిసిపోయి కిందకి ఒరిగిపోయింది. నారాయణ ఆమెను పట్టుకున్నాడు.చేతులు వక్షస్థలాన్ని అనుకోకుండా మెత్తగా తాకాయి. జోన్స్ ఒక నిమిషం కళ్ళుమూసుకుని అతని బాహువుల్లో ఇమిడిపోయింది. ఆ మౌనం ఆ అంగీకారం ఆ చీకటిగది ఆ గుడ్డి వెలుతురు వారిద్దరి సాంగత్యం బైట చలిగాలి వానతుంపర ఏదోవిధమైన విచిత్రమైన అనురాగ వాతావరణం ఏర్పడింది. జోన్స్ తమకం ఆపుకోలేక నారాయణ్ను విదేశీ పద్ధతిలో గట్టిగా చుంబించింది. నారాయణకు ఉద్రేకం ఆగలేదు. చుట్టూ ఎలకలు పరిగెడుతున్నా వాటిమీద భయంలేక జోన్స్ నారాయణ పాముల్లా మెలికలు వేసుకుని గాఢానురాగ బంధాల ఆనందంలో మునిగితేలిపోయారు.

ఇద్దరూ తేరుకునేప్పటికి రాత్రి రెండు దాటింది. జోన్స్ లేచి నిలబడి నేను నిన్ను ప్రేమిస్తున్నాను నారాయణా అంది. అదేమాట నారాయణ ప్రతిస్పందనగా అనలేకపోయాడు. ఐతే ఆమెను హత్తుకుని ముద్దుపెట్టుకున్నాడు. అందులోనే ప్రతిస్పందన భావం ఉందని జోన్స్ అనుకుంది. ఆ రెండుగంటల సమయంలో గదిలో ఉక్కవల్ల ఇద్దరూ బైటికొచ్చారు. రెండు గజాలదూరంలో ఉన్న బస్టాండుదగ్గరకి, నదీతీరం దగ్గరకి మళ్లీ ఒచ్చారు. ఒణికించే చలిగాలి జోరుగా వీస్తోంది. నారాయణా జోన్స్ ఒకర్నొకరు చాలా దగ్గరగా హత్తుకుని నదీతీరంవైపు నడిచారు. దూరాన కొండల్లో గుడ్డివెలుతురొకటి కనిపించింది. అది బహుశ ఎదురుకొండలోని గుడిలో దీపమై వుంటుంది. అనుకున్నారు. ఆ వెలుతురు క్రమక్రమంగా గాలిలో పయనిస్తూ వారిద్దరివైపూ ఒస్తోంది. జోన్స్ భయపడింది. నారాయణ తదేకంగా చూస్తున్నాడు. మరుక్షణంలో వెలుతురు మాయమైంది. తమ వెనక ముసలి అవ్వ ఒకతె కనిపించింది. భోజనం పెడతాను ఒస్తారా అంది. నారాయణ అడిగాడు ఎవరు నువ్వు? ఈ పక్కనే గుడిసెల్లోఉంటాను అందామె. నారాయణకు అనుమానం ఒచ్చినా ఆమెవెంట నడిచాడు. నాలుగడుగులు ముందుకు వేసినాక ఆమె ముసలిరూపం మాయమైంది. ఒక అందమైన యువతిలా వెనక్కి కొంటెచూపులు చూస్తూ నడిచింది. నారాయణకి భయంవెయ్యలేదు. కాని జోన్స్ భయపడింది. ఐనా ధైర్యంచేసి వాళ్లు ముందుకడుగువేసి ఆమె వెంటపడిచారు. మరో రెప్పపాటులో ఓ చిన్న బాలిక ముందు నడుస్తోంది. ఆ అందమైన యువతి కనిపించలేదు. ఆ పిల్ల వెనక్కి తిరిగి వాళ్ళని ఆహ్వానించింది. గుట్టదాటి గుడివైపు నడుస్తున్నపుడు మళ్లీ మొదటి ముసలి అవ్వ ఆకారం కనిపించింది. నారాయణకి ఆశ్చర్యంవేసింది. జోన్స్ అడిగింది ఇది దయ్యమా, దేవతా అని. ఏదైనా కావచ్చు. ఐనా ఆంజనేయస్వామి గుడిపరిసరాల్లో దయ్యాలుండే అవకాశంలేదు అన్నాడు నారాయణ. ఆ ధైర్యంతో ఇద్దరూ ముసలవ్వని వెంబడీ వెళ్లారు.

ఎదురుగా గుడిసెలోకి ఆమె ఆహ్వానించింది. గుడిసె పరిశుభ్రంగా ఉంది. ఒకచో-

ఆయుర్వేద వైద్యసలహాలు

జి. మురళి, చిత్తూరు

ప్రశ్న:- దగ్గు, కఫము, పిల్లికూతలు ఆయాసం నివారణ?

జవాబు:- చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ చింతలూరు వారి మహాలక్ష్మీ విలాసరసం చ్యవనప్రాశ్యా కార్షియంతో వాడవలయును.

చిర్రా ఉప్పలయ్య, వరంగల్లు

ప్రశ్న:- గజ్జి, దురదలు నివారణ?

జవాబు:- చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ చింతలూరు వారి రసోత్తమాది లేపం పైకి రాయవలయును. శారిబాద్యాసవం ఉదయం రెండు చెంచాలు, సాయంకాలం రెండు చెంచాలు మంచినీటితో కలిపి సేవించవలయును. సుగంధాది లేహ్యం ఉదయం 10 గ్రా. సాయంకాలం 10 గ్రా. తినవలయును.

ఎస్. శ్యామసుందర్, తిరుపతి

ప్రశ్న:-తల త్రిప్పుట, గ్యాస్ట్రిక్ ట్రబుల్, మలబద్ధకం నివారణ?

జవాబు:- చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ చింతలూరు వారి చంద్రావర్తి రసం త్రిఫల చూర్ణం కలిపి ఉదయం, సాయంకాలం వాడవలయును. స్వర్ణక్రవ్యాద రసం+ వైశ్వాంతక రసం + కాసీస సిందూరం కలిపి మాత్రలు చేసి ఉదయం- సాయంకాలం వాడవలయును. రాత్రి పరుండబోవునప్పుడు త్రివృత్ లేహ్యం 10 గ్రా. తిని వేడినీరు త్రాగవలయును.

ఎం. అప్పారావు, పాలకొండ

ప్రశ్న:-మూలవ్యాధి, రక్తంపడుట నివారణ?

జవాబు:- చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ చింతలూరు వారి అర్శోహర చంద్ర ప్రభాదివటి ఉదయం 1మా- సాయంకాలం 1 మా వాడవలయును. చంద్రకళారసం రక్తం పడునప్పుడు మాత్రమే వాడవలయును.

కె. వి. యస్. రావు, కర్నూలు

ప్రశ్న:-బొల్లి మచ్చలు నివారణ?

జవాబు:- చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ చింతలూరు వారి శ్విత్రహరలేపం మచ్చలపై రాయవలయును. ఖదిరారిష్టం ఉదయం రెండు మూతల అరకు సాయంకాలం రెండు మూతల అరకు మంచినీటితో కలిపి సేవించవలయును. సుగంధాది లేహ్యం ఉదయం 10 గ్రా సాయంకాలం 10 గ్రా తినవలయును.

ఎస్. వి. జోగేశ్వరరావు, మద్రాసు-42

ప్రశ్న:- నోటిలో పుండ్లు నివారణ?

జవాబు:- చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ చింతలూరు వారి హేమసుందర రసం + మహాపైత్యాంతక రసం మాదీఫల రసాయనంతో వాడవలయును.

రాజువీరు

ప్రశ్న:- అతిమూత్రము, నరముల బలహీనత నివారణ?

జవాబు:- చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ చింతలూరు వారి తారకేశ్వర రసం ఉదయం- సాయంకాలం, వసంతకుసుమాకరం వెం 4 మాత్రలు ఉదయం ఒక మాత్ర, సిద్ధమకరధ్వజ మాత్రలు సాయంకాలం 1 మాత్ర వాడవలయును.

పేరులేదు

ప్రశ్న:- అజీర్ణం, డొక్కలో నొప్పి నివారణ?

జవాబు:- చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ చింతలూరు వారి స్వర్ణక్రవ్యాది రసం + పైత్యాంతక రసం + శూలకుఠారా కలిపి మాత్రలు చేసి ఉదయం- సాయంకాలం వాడవలయును. రాత్రి పరుండబోవునప్పుడు త్రివృత్ లేహ్యం 10 గ్రా. నమిలి మ్రింగి వేడినీరు సేవించవలయును.

బి. విశ్వనాథరావు, హైదరాబాదు

ప్రశ్న:- మెడనొప్పి, కాలినొప్పి నివారణ?

జవాబు:- చింతలూరు ఆయుర్వేద ఫార్మశీ చింతలూరు వారి మహాయోగ రాజగుగ్గులు ఉదయం- సాయంకాలం వాడవలయును వాతారి తైలంను పైకి మర్దనా చేయవలయును ●

ట పార్వతీదేవి ఫొటో పక్కన దీపం అగర ఒత్తులూ వెలుగుతున్నాయి. ఆ పక్కనే పళ్లెంలో జాంపళ్లు, అరటిపళ్లూ కనిపించాయి. ఆ పళ్లున్న ప్లేటు ఆ అవ్వ వారిద్దరికీ అందించింది. నారాయణ తినాలాలేదా అని ఆలోచించాడు. తిందామంది జోన్స్. అప్పటికి దూరాన తొలికోడి కూత వినిపించింది. ఇద్దరూ చెరో అరటిపండూ తిన్నారు. అవ్వ పక్కకు వెళ్లి మళ్లీ కనిపించలేదు. అవ్వకోసం పిలిచాడు నారాయణ. ఆమె లేదు. దూరాన గ్రామస్థులు తమ పశువుల మందను తోలుకువెళుతున్నారు. తూర్పు దిక్కున కొద్దిగా వెలుగు రేఖలు కనిపించాయి. నారాయణ ఆశ్చర్యంతో జోన్స్‌ను తీసుకుని బైటికొచ్చేసాడు. వెనుతిరిగి ఆకాశం వైపు చూసాడు. అది పాపాఘ్ని నది. ఇసుక తిన్నె. వెనక వాళ్లు చూసిన గుడిసె కూడా లేదు. చేతిలో పళ్లెం, పళ్లూ అలాగే వున్నాయి. అది మిథ్యకాలేదు. జరిగిన సంఘటనకు ఆశ్చర్యపోతూ ఇద్దరూ తమ ధర్మసత్రం గుడివైపు నడిచారు. చౌకీదారు బైట కాపలా కాస్తున్నాడు. చౌకీదార్ను పిలిచి నారాయణ అడిగాడు ఈ చుట్టుపక్కల దయ్యాలున్నాయాని. ఇక్కడ దయ్యాలేటి బాబూ ఆంజనేయ స్వామి గుడిదగ్గర దయ్యాలుండవన్నాడు. రాత్రి జరిగిన సంఘటన నారాయణ చౌకీదారుకు చెప్పాడు. మీరెంత అదృష్టవంతులండీ. పాపాఘ్ని నది అవతల శివాలయంలోని పార్వతీ అమ్మవారు రాత్రిళ్లు నదీ ప్రాంతంలో పచార్లు చేస్తుందని వింటున్నాం.. ఆమె ఎవరికో పుణ్యాత్ములకు కాని కనిపించదు. అని చౌకీదారు అన్నాడు. నారాయణ ఆ మాటలు భారతీయుడిగా నమ్మగలిగినా జోన్స్ నమ్మలేదు. ఆమె తప్పకుండా ఏదో కొరివిదయ్యమే అంది జోన్స్. కాని ఇంటిక్కూడా తెచ్చుకున్న పళ్లెం పండ్లు మిధ్య కాకుండా జోన్స్‌ను ఆశ్చర్యచకితురాల్ని చేసింది. అయినా మాదేశాల్లో ఇటువంటి సంఘటనలు కొత్తకాదు. దయ్యాలు అనేక తినుబండారాలు కూడా ఇస్తాయి. అంది జోన్స్.

ఇద్దరూ స్నానం చేసుకొని బెంగుళూరు బస్సుకోసం బస్టాండుకు వచ్చారు. ఆంజనేయ గుడి మెట్లమీద కూర్చుని బస్సుకోసం ఇద్దరూ నిరీక్షిస్తున్నారు. ఇంతలో జోన్స్ పెద్ద వాంతి చేసుకుంది. ఆ వాంతిలో రక్తపు ముద్దలు కూడా కళక్కున బైటికి వచ్చాయి. నారాయణ ఆశ్చర్యపోయి పక్క హోటల్ నుంచి నీరుతెచ్చి ఇచ్చాడు. ఆమె మొహం కడుక్కుని నీళ్లు తాగింది. ఏమైంది? అన్నాడు నారాయణ. ఏమీలేదు అందిజోన్స్. ఒంట్లో బాగాలేదా అని పట్టిపట్టిఅడిగాడు నారాయణ. అవును నాకు క్షయరోగం వుంది. అంది జోన్స్. అప్పుడే పూజారి గుడిమెట్లెక్కుతూ చేతిలో ఆంజనేయస్వామి ఆరాధన పళ్లెంపెట్టుకుని ఎదురుగుండా రక్తపు మరకలు చూసి ఆగిపోయాడు. పూజారి వాళ్లను ప్రశ్నించాడు. సంగతి వివరించాడు నారాయణ. పూజారి పళ్లెంలో వున్న విభూది, కుంకుమజోన్స్ ముఖంపై తిలకంగా దిద్దారు. జోన్స్ ఇష్టంలేకపోయినా నవ్వి ఊరుకుంది. పూజారన్నాడు నారాయణ రాత్రి విషయాలు చెప్పిన తర్వాత "అమ్మవార్ని కించపరచకూడదు అందుకే మీరు రక్తం కక్కుకున్నారు" అన్నాడు పూజారి. పూజారి తనదార్ని వెళ్లిపోయాడు. జోన్స్ తన ఆలోచనలో పడింది.


ఇంతలో బెంగుళూరు బస్సు వచ్చింది. నారాయణ, జోన్స్ బస్సునెక్కారు. జోన్స్ అనాలోచితంగా అమ్మవారికి దణ్ణంపెట్టుకుని లెంపలు వేసుకుంది. అది చూచాయిగా గమించినా నారాయణ ఆమె చేతులు పట్టుకుని, హత్తుకుని జోన్స్ నేను నిన్ను ప్రేమిస్తున్నాను అన్నాడు ఇద్దరిముఖాల్లో ఆనందం మెరుగులు వెల్లివిరిశాయి. ఇది అమ్మవారి ఆశీర్వచనం అనుకున్నారు జోన్స్ నారాయణ. బస్సు రోడ్డుమీద సూర్యునివెలుగులో దూసుకుపోతూంది. అద్దాల్లోంచి ఆ రోడ్డంతా వెలుగుదారిలా కనిపించింది జోన్స్‌కు, నారాయణకు ●

మంత్రులకి ప్రమోషన్లు!

ఎన్నికలు సందుమొగాన తొంగిచూస్తున్న సమయంలో – రాజకీయ సంచలనం సహజమే – అందులో భాగంగానే కేంద్రంలో అత్యవసరంగా అయిదుగురు డిప్యూటీమంత్రులకి మిగిలిన కాస్త కాలానికిగాను సహాయమంత్రులుగా ప్రమోషన్ లభించింది ఇందులో రాజీవ్‌గాంధీ దగ్గర్నుంచి కమ్యూనికేషన్స్ శాఖను అందుకున్న గిరిధర్ గోమాంగో తప్ప తతమ్మా నలుగురు హిందీ ప్రాంతీయులే! వీరంతా రేపు తమతమ రాష్ట్రాలకు ఎన్నికల ప్రచారానికి వోట్ల బేరానికి వెళ్ళినప్పుడు వందిమాగధ దళం మరింత ఎక్కువగా చేరడానికే యీ మార్పులు దోహదిస్తాయని పొలిటికల్ పండిట్స్ అంటారు మధ్యప్రదేశ్‌కు కేంద్రమంత్రివర్గంలో ప్రధానమంత్రి అన్నమాట ప్రకారం యీసారి మధ్యప్రదేశ్ ఆసామీకి చోటు యివ్వలేదు కనుక – మరోసారి రాష్ట్రపతి మంత్రివర్గ విస్తరణ కార్యక్రమానికి హాజరై ప్రమాణ స్వీకారంమహోత్సవాలను నిర్వహించవలసివస్తుంది – శ్రీ రాజీవ్‌గాంధీ ఎన్నికలకి అన్నివిధాలా సిద్ధమైపోతున్నారు తమిళనాడు ముఖ్యమంత్రి కరుణానిధి మాత్రం శ్రీలంక ప్రేమదాసతో చర్చలు జరపమని రాజీవ్‌గాంధీ మీద చాలెంజ్ బాణాలు విసురుతున్నారు ఈ తరుణంలో శ్రీలంక మళ్ళీ దేశీయంగా అల్లకల్లోల స్థితిలోకి వెళ్ళిపోయింది! ఇవతల నుంచి శాంతిసేన తూఫాన్ అవతల్నించి పెరమూనా వారి దహనకాండలు – యమర్జన్సీ చాటున ప్రేమదాస దాక్కోలేక తల్లడిల్లిపోతున్న దశలో అక్కడ ప్రెస్ సెన్సార్‌షిప్ కూడా పెట్టవలసి వచ్చింది ముసలాయన మాజీ అధ్యక్షుడు జయవర్ధనే కన్నా తాను నాలుగాకులు ఎక్కువ చదువుకున్నా ననుకొన్న ప్రేమదాస యిప్పుడు మళ్ళీ దాసోహం స్థితికి రాక తప్పదేమో ననిపిస్తోంది – ఢిల్లీలో లంక విదేశాంగమంత్రి విజయరత్నే వచ్చి వెళ్ళాక కాని శ్రీలంక భారత్‌ల మైత్రికి కీళ్ళు వొదులయికోవాలా? వద్దా! అన్న విషయం తేలదు ప్రేమదాస మళ్ళీ మడతపేచీ పెడుతున్నారు విజయరత్నని పంపించరట రాజీవ్‌గాంధీ దూత తమ వద్దకే రావాలిట ఇది చిలికి చిలికి గాలివాన (శాంతిసేన తుఫాన్) అయినట్లే! కనుక దీన్ని యిక్కడే వదిలేసి – స్కూళ్ళూ కాలేజీలు తెరిచే వేళ ఆంధ్రప్రదేశ్ వాతావరణం లోకి ప్రవేశించుదాం

ఇది మరో రకం దోపిడీ!

ఎల్ కె జీ నుంచి కాలేజీల దాకా అడ్మిషన్ల సందడి మంచి పాకానపడ్డది ప్రీమియమ్‌లు డొనేషన్‌లు మామూళ్ళు చందాలు వగైరాలతో విద్యాసంస్థలు నిత్యకళ్యాణం పచ్చతోరణంగా వున్నాయి ఇది ప్రయివేటు రంగం స్థితి – ఈ కాలేజీల సంగతి ప్రక్కనబెట్టండి యూనివర్సిటీ కాలేజీలకి పోస్టుగ్రాడ్యుయేషన్ సెంటర్‌లకి యిప్పుడు బోణీ బేరం ప్రారంభమైంది! ఎమ్‌సెట్ పరీక్షలు పుట్టుకతో నే ఒకపెద్ద వ్యాపారానికి నాంది పల్కింది ఎమ్‌సెట్ లే వద్దు అన్న కాకిగోల కాకిగోలగానే మిగిలిపోయింది ఇప్పుడు లాసెట్! ఈసెట్ ఆసెట్ అంటూ రకరకాల ఎంట్రన్సు సెట్‌లు ప్రారంభమైనాయి యూనివర్సిటీలు అంటే అవో



సామ్రాజ్యాలు – వాటికి లభించే గ్రాంటులు ప్రజాధనమే అయినా – యూనివర్సిటీలు చేసే నిర్ణయాల్ని గవర్నమెంట్ ప్రశ్నించకూడదు! ప్రజలు సందేహించరాదు ప్రవేశపరీక్షార్హతల కోసం పత్రికల్లో ప్రకటిస్తారు అది ఏ పత్రికలో యిస్తారో తెలియక మొదట ఒకటి రెండు పేపర్లు కొంటూ వుండాలి లేదా ఎల్లకాయల్ని లైబరీల క్యూలో నిలబెట్టాలి ప్రకటన పడుతుంది ఎంట్రన్స్ ఎజాలిపే తెల్సుకోవాలి – ప్రాస్పెక్టస్ వస్తేగాని అసలు యీ కోర్సుల సంగతి సందర్భం తెలియవు ఆ ప్రాస్పెక్టస్ అప్లికేషన్ కోసం 25

"కేంద్రం" అంటే నేనే"



రూపాయల నుంచి 150 రూపాయల దాకా రుసుములు బ్యాంకుల క్యూల్లో నిలబడి చలాన్ లు సంపాదించి లేదా కొని – డి డి ల ద్వారా కట్టి వాటిని రిజిస్టర్డ్ పోస్టు చెయ్యాలి అక్కణ్ణుంచి పోస్టుమ్యాన్ కోసం కాపలా కాయాలి

ఎంట్రన్సులు ఎమ్ ఎస్ సి కి ఎం సి ఎ కి ఎం బి ఎ కి యిలా ఎమ్ (మాస్టర్) అన్నమాట వున్న ప్రతీ అడ్డమైన కోర్సుకి యీ ఎంట్రన్స్ రాయాలి – అదీ ఒక విశ్వవిద్యాలయానికి మరో యూనివర్సిటీకి పొంతనవుండదు వైజాగ్ హైదరాబాద్ వరంగల్ మద్రాసు యిలా వేర్వేరు ప్రాంతాలకి వెళ్ళి యీ పరీక్షలు రాయాలి తీరా రాశాక ఒక్కో ఫాకల్టీకి గ్రూపుకి వున్న సీట్లు ఎన్ని అని తెల్సుకుంటే – తల్లిదండ్రుల గుండె గుబేలుమంటుంది ఒక్కో ఏడాది ఒక్కో కోర్సుమీద మోజు పెరుగుతుంది – మధ్య తరగతి సోకాల్డ్ బ్రిలియంట్ స్టూడెంట్స్‌కి! వాళ్ళల్లో ఎక్కువమంది ఇ ఎ గాళ్ళు – చాలామంది ఓ సి గాళ్ళు – అంటే అర్థం ఎవర్నడిగినా చెబుతాడు ఇ ఎ అంటే ఎకనమికల్లీ బ్యాక్‌వర్డ్ ఓ సి అంటే అదర్ కాస్ట్ లు! కేవలం ఎంట్రన్స్‌లు రాయడానికే – ఒక వస్తుక్లాసు సైన్సు గ్రాడ్యుయేట్‌కి రైలు ఖర్చులు సహా వంచలకి వందలు రూపాయలు ఖర్చు అవుతాయి – ఇక సెట్లా! ఓపెన్‌కోటా అని ఒకటి వుంటుంది అందులో 6 లేక 5 వుంటాయి మిగతావన్నీ దేశం మొత్తంమీద (సమైక్యతకాబోలు) యూనివర్సిటీలకి – అంటూ సగం పోతాయి మిగతా సగం షరా మామూలే! – ఈ అయిదారు సీట్ల కోసం విద్యార్థులు (వీళ్ళంతా గ్రాడ్యుయేట్‌లే) తమ రక్తాన్ని ధారపోయాలి తమతమ తల్లిదండ్రుల జేబులు కత్తిరించాలి – ఎం ఎ ఎ కోర్సుకి యిప్పుడు చాలా మోజు ఏర్పడ్డది పోయినేడాది ఎంట్రన్సికి ఇన్‌స్ట్రుమెంటేషన్ – పైఏడాదికియింకేమిటో! ఉద్యోగం ఆశచూపించి అప్లికేషన్ పారాలకి చేసే దోపిడీకన్నా యీ దోపిడీ ఘోరమైపోయింది యీ ఎంట్రన్సుల దోపిడీని ఏ పేరుపెట్టి ఖండించాలి? ఏ యూనివర్సిటీలో చూసినా ఓపెన్‌కోటా వ్రేళ్ళమీద లెక్కలలో నే వుండటంతో యిదా! అదా! అంటూ విద్యార్థులు అన్ని ఎంట్రన్సులకీ ప్రయత్నాలు చేస్తూవుంటారు – చివరికి మిగిలేది! తిరుపతి యూనివర్సిటీలో యిటీవల ఎం బి ఎ ఎంట్రన్స్‌లలో జరిగిన మోసం ఘోర అవినీతి పత్రికలలో చదివేవుంటారు నాయిగు విశ్వవిద్యాలయ అధ్యాపకులు కూడా యిందులో భాగస్వాములైనారు – ఎంట్రన్స్‌లలో మోసం అన్నమాట తెలిసి కూడా ఎవరూ ఆశ వదులుకోరు కాకపోతే యిటువంటి సంఘటనలవల్ల మరింత మోసం ఖచితమైపోతుంది యువతీ యువకుల లేత మనసుమీద ప్రయివేటు సంస్థలమీదా రెసిడెన్షియల్ కాలేజీలమీద విరుచుకుపడే గవర్నమెంటు పెద్దలు – విశ్వవిద్యాలయాలు

రాజీవ్‌గాంధీ "స్కోరు!"

ప్రధానమంత్రిగారు యింతవరకు చేసిన హాట్‌కీ సపాయీ టైపు మార్పులు యిలా వున్నాయి

* మంత్రివర్గంలో మార్పులు కూర్పుల సంఖ్య (27)
* మంత్రులుగా చేరినవారు మంత్రి పదవులు వూడినవారూ (95)
* గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో తమ మంత్రివర్గ శాఖని ఏ మార్పూ లేకుండా దక్కించుకున్న అదృష్టవంతులు (2)
* శ్రీవారు మార్చిన ముఖ్యమంత్రుల సంఖ్య (19)
* కేంద్ర మంత్రి పదవి వూడగొట్టి ముఖ్యమంత్రుల పదవులలోకి ఆయన పంపించగా పోయినవాళ్ళు (10)
* ముఖ్యమంత్రులుగా వైతొలగి కేంద్రంలో స్థానం పొందిన అదృష్టవంతులు (8)
* పదవీ కాలం కాకుండానే పదవి పోగొట్టుకున్న గవర్నర్‌లు (14)
* ఆయన తొలగించిన కాంగ్రెసు ప్రధాన కార్యదర్శులు (19)

ఈ ఎన్నికలలో గా యీ స్కోరు ఎలామారుతుందో చూద్దాం

ప్రవేశార్హత పరీక్షల ద్వారా వసూలుచేసే మొత్తాలమీద మాట్లాడరెంచేత? ఉన్నత విద్యకి అరు లైనవారి ఎంపిక – స్వతంత్ర్యావతరణ కాలం నుంచి – కేవలం మెరిట్‌మీద గాక – ఒకరికి అట్లూ మరొకరికి ముక్కా అన్న పద్ధతిలోనే సాగుతోంది ఆలిండియా బేసిస్ కోటాలు ప్రతీ యూనివర్సిటీలోను ఎభై శాతం ఎందుకు? అని యివాళ స్థానిక విద్యార్థులు అడుగుతున్నారు

పాఠాలకి కంఠో పాఠాలకి అంకితమై 15 సంవత్సరాల తరువాత రెండక్షరాలు పేరు ప్రశ్నన కగిలించుకున్న యువతరం అమ్మయ్య అనుకొని ఊపిరి యిప్పి యీ వింతలో కొన్ని మాసే సరికి వాళ్ళకి ఎదురవుతున్న అయోమయస్థితికి ఎవరు జవాబు చెపుతారు? కోటాల వాటాల కతీతమైన విద్యారంగం కనీసం డిగ్రీ తరువాత విద్యకైనా వుండొద్దా? – మెరిట్ "ఎలిజిబిలిటీ" కానప్పుడు సైన్సు యింజనీరింగ్, మెడిసిన్, లా లాంటి కోర్సులకోసం డిగ్రీ స్థాయిదాకా ఎందుకు డిస్టింక్షన్‌లు తెచ్చుకొని ఆరోగ్యాన్ని అందాన్ని పోగొట్టుకోడం – పోనీ యీ ఎంట్రెన్స్‌లలో – ఆయా కోర్సులలో వున్న సీట్ల వివరం – కోటాల భాగోతం అయినా పేపర్లో ప్రకటిస్తారా? అదో రహస్యం – ప్రాస్పెక్టస్ – ఏటా మార్చివేసే ప్రాస్పెక్టస్ చూడాలి – రెండుతరాలు"గా చూస్తున్నాం స్వతంత్ర భారత్‌లో యీ "దుస్థితిని" ఇదే దుస్థితిలో నుంచి బయటపడి సంతానాన్ని కని – యిదే దుస్థితిలోకి వారిని పంపిస్తున్న తల్లిదండ్రులు రేపు ఎన్నికలలో క్యూలో నిలబడి వోట్లు వేస్తున్నారు. (ఏం చేయాలో తెలియక) అంతేగాదు వారి సంతానం 18 సం.లు పైబడ్డవారు కూడా వోట్లు వేస్తున్నారు యీసారి! అది ప్రజాస్వామ్య పరిరక్షణ – కాని ఇదే ఏరకం దో ఏడీయా యీ దోపిడీ వెనుకవున్న చాణక్య హస్తం మహా మేధా సంపద ఎవరిదో గ్రహించవలసిన తరుణం ఆసన్నమైంది – ఎంట్రెన్సుల యి వుంచండి కాని వాటిద్వారా దోపిడీ కి స్వస్తి చెప్పండి – భ్రమలు భ్రాంతులు కల్పించకండి అని సదరు పెద్దలందరికి తల్లిదండ్రుల అశ్రుపూరిత విజ్ఞప్తి –

విశ్వామిత్ర సృష్టి!

బ్రహ్మర్షి విశ్వామిత్ర రిలీజ్ అన్ని వచ్చే నెల (ఆగస్టు) 7కి వాయిదాపడ్డాయి మరో వాయిదా కూడా పడవచ్చును ఈలోగా షూటింగ్ అయిపోయి చిత్రం సెన్సారింగ్‌కి వెళ్ళవచ్చును లేదా వెళ్ళకపోవచ్చును గాని తీర్పు ఎన్ టి ఆర్ కి వ్యతిరేకంగా వస్తేనో? అన్న ప్రశ్నకి ఒక కాలేజీ అమ్మాయి సమాధానం



"సృష్టి: సమర్పణ నాదే"

యిలా వుంది · ముఖ్యమంత్రిగానైనా వుంటు లేదా సినిమా తీయ్ అంటారు అంతేగా! ముఖ్యమంత్రిగా రిజైన్ చేస్తాడు తన మాట వినే కీలుబొమ్మని ఆ జాగాలో పెడతాడు" అనక సినిమారంగాన్ని మళ్ళీ పరిశీలించి వచ్చి యీ కీలుబొమ్మని పక్కకి పెట్టి తానే ముఖ్యమంత్రిగా మళ్ళీ రాజ్యం యేలుతాడు అని ఈ అభిమానం అనే పెట్టుబడితో శ్రీ ఎన్ టి ఆర్ రేపు ఎన్నికలకి కూడా తయారవుతున్నారు– సినిమా ద్వారా పార్టీకి పార్టీ ద్వారా ప్రభుత్వానికి– ప్రభుత్వం ద్వారా సినిమాకి సినిమా ద్వారా యిలా సేవ చేసుకుంటూ పోయే సేవా ధర్మాన్నే ముమ్ముందు తరాలవారు ఎన్ టి ఆర్ ఫార్ములా అని పిలుస్తారు అని మరో సైన్స్ స్టూడెంట్ వ్యాఖ్య ఈ యిద్దరి పేర్లు వోటర్ జాబితాలో నమోదు అయినాయో లేదో మరి– మొత్తం మీద ఎన్ టి ఆర్ డబుల్ రోల్ ఒకటి తెరమీద మరొకటి తెర వెనుక దర్శకత్వ కర్తలకు కూడా గొంతులో పచ్చి వెలక్కాయలైనాయి అన్నది మరో యిల్లాలు– పాపం యిప్పుడు త్రిశంకు స్వర్గంలో ఉన్నారు మంత్రులు శ్రీయుతులు సుబ్బయ్య ఎపీరుద్దీన్ ఖాన్‌లు

(8-7-'89)

వారఫలం

21-7-1989 శుక్రవారం మొదలు
27-7-1989 గురువారం వరకు

మేషం :- ధన లోపం లేదు, వృత్తిరీత్యా లోపం రాదు. గురు గ్రహానుకూలత యున్నది. సుఖ శాంతులకు ఆకరమైన వారం. సభారంగాన మేలున్నది. విలువగల వస్తువులు సేకరించుకోగ లుగుతారు. స్త్రీలకు- ధనలోటు, వృత్తిలోటు, ఆరోగ్యలోటు లేని వారం.

వృషభం:- చాలాకాలంగా కనిపించని వారో, దాయాదులో, చిరకాల పరిచితులో యింటికి రానున్నారు. వృత్తియందు వికాసమున్నది. ఉద్యోగరీత్యా పెంపున్నది. ఆదాయమున్నది. కార్యానుకూలతయున్నది. స్త్రీలకు - ఉద్యోగరీత్యా అభివృద్ధి.

మిధునం:- ప్రసిద్ధులతో స్నేహం ఏర్పడుతుంది. అంతమాత్రమే గాక, ఏదో మేలు కూడ చేకూరుట, అవసరాలకు తగిన మాత్రమైనా ద్రవ్యం అందటం, సాహితీ వేత్తలకు మేలు చేకూరటం వారఫల విశేషం. స్త్రీలకు- రచనా వ్యాసంగం ఫలించటం, వృత్తియందు పెంపు కనిపించటం గమనిస్తారు.

కర్కాటకం:- ప్రచారంగాన మీకు ప్రసిద్ధి ఏర్పడనున్నది. వృత్తియందు మార్పు రానున్నది. రాజకీయరంగాన దుముకవలెనను ఆసక్తి కొందరకు ఉండనే ఉన్నది. ఏమైతేనేం? 'నిదానం ప్రధానం' గమనించి మెలగండి. స్త్రీలకు- సుఖశాంతులు, ఆదాయమందు పెంపు చెప్పదగిన అంశం.

సింహం:- దూర ప్రాంతాల నుండి బంధువులో, మిత్రులో యింటికి రాగలరు. రావలసిన డబ్బు చేతికి రాకపోగా, మనం చెల్లించవలసిన దానిపై వత్తిడి. మీరు చేసిన ఒకానొక వ్యవహారం ఆక్షేపజనకం. స్త్రీలకు-ప్రజా రంగాన గుర్తింపు, కళారంగాన ప్రసిద్ధి. ఉద్యోగరీత్యా అనుకూలత చెప్పవచ్చు.

కన్య:- అనవసర వ్యవహారాలు పైన పడతాయి. ఆరోగ్యమందు చెప్పరాని చికాకు పైబడుతుంది. అనుకోనవి రీతి కొందరకు శస్త్ర చికిత్సకు దారి తీయవచ్చు. వ్యాపారరీత్యా అనుకూలమే. బెంగలేదు. స్త్రీలకు- ముఖ్యావసరాలకు సరిపడు ఆదాయానికి ఆక్షేపణ లేదు. అయిన వారి వలన కొంత మేలున్నది.

తుల:- ఎవరేమనుకొన్నా మీ రాజకీయ రంగాన ప్రసిద్ధికే మేలు. ధన లోపం లేదు. వస్తు వాహన సేకరణకు అనుకూలం. సభారంగాన ప్రసిద్ధి. గ్రామాన ప్రసిద్ధి ఏర్పడుట నిశ్చయం. స్త్రీలకు- ఉద్యోగమందు పెంపు కనిపించుట గమనింపదగిన అంశం.

వృశ్చికం:- ఆదాయ విషయంగా గాని, ఆరోగ్య సంబంధంగా గాని ఎలాంటి లోపం లేదని, వారమంతా యిబ్బంది లేదని గ్రహించాలి. కళారంగానుభవం గల వారికి, రచయితలకు ఉద్యోగస్తులకు సర్వానుకూలం. స్త్రీలకు- బంధుమిత్ర సమాగమం. శుభాలోచనలు.

ధనుస్సు:- ధన ధాన్య వసతి, నగలు కొనగలుగుతారు కొందరు. అమూల్య వస్తువులు సేకరించుకొనగలుగుతారు. రాజకీయ రంగాన ప్రసిద్ధి. ఇష్ట బంధు సమాగమం చెప్పదగిన సమయం. స్త్రీలకు- అధిక లాభదాయక సమయం. వ్యాపారం చేస్తారా? మేలే, గ్రహించండి.

మకరం:- దూర ప్రాంతాలకు వెళ్లాలనే మీ యత్నం వాయిదా వేయటం మేలే. శుభ కార్యాలోచనలున్నాయి. ఇష్ట బంధువులు యింటికి రానున్నారు. గమనించాలి ధనలోపం ఏ విధంగా రాదు. స్త్రీలకు- ఆరోగ్యం విషయం తప్ప తక్కిన వ్యవహారమందు ఏ లోపం లేదు.

కుంభం:- 'శని' ఆశీస్సులున్నాయి. వ్యవహారరీత్యా అనుకూలం. అప్రయత్నంగా ధన లాభం. ఏమి జరిగినా, మేలే జరిగినా ఆశ్చర్యంలేదు. సర్వ శుభదాయక వారం. 'ఏడు దినాలు మేలే' అనుటలో ఆశ్చర్యం లేదు. స్త్రీలకు- కళాసాహిత్యరంగానుభవం, రచనా వ్యాసంగాన సత్ఫలితం.

మీనం:- గురు భగవానుని ఆశీసులున్నాయి. వారమంతా శుభదాయకం. శుభకార్యాలోచనలుంటాయి. అధికారమందు -అభివృద్ధి చెప్పదగిన సమయం. విశేష వస్తు సేకరణకు ఆస్కారం. కొందరకు వ్యాపార నిమిత్తం ప్రయాణం చెప్పదగిన వారం. స్త్రీలకు- వారఫలం ఫలదాయకం. ఆదాయ వృద్ధి, గ్రహించాలి.

- విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

సాహితీ పజిల్

గెల్చుకోండి రు.200/-

గళ్ళ నుడి కట్టు – 15

ఆధారాలు

నిలువు

1 ఋషిచే విడువబడిన గంగను ఇలా అన్నారు
2 విష్ణువుబలి దగ్గరకు ఇలా వచ్చారు
3 పూలపైన తుమ్మెద దీనికొరకే వ్రాలుతుంది
4 మీ గడపే ఒక పట్టణం
5 కళాపూర్ణోదయంలో మధురంగా మాట్లాడేది
7 దీనిచేత పీడింపబడని మానవుడు లేడు
9 విద్యకు అరణ్యంలాటి వాడు రాజ్యస్థాపకుడు.
12 స్త్రీకి సమాన మయినమాట
14 ఈ జామున నిద్దురలేస్తే మంచిది
15 దేవతల తల్లి
16 స్త్రీల పాదాలకు లక్క అలంకారం
17 ఓ అఘములో సమూహమున్నది


అడ్డం

1 గబ్బిలాన్ని కావ్యవస్తువును చేసిన కవి
3 పచ్చిక లోఅక్షరంమార్చండి చనువేర్పడుతుంది
5 రవికానిచో ఇతడుగాంచునుగదా
6 ఇతడు బ్రహ్మ,విష్ణు, మహేశ్వరుల రూపము
8 వజ్రాయుధం
10 భామ పితామహుడులో వెదికితే లాక్షణికుడు
11 తోటలో దొరకు కూర
13 వెనుకనుండే గదా జడ కనబడేది
15 అతో కొండను కలిపితే లక్ష్మి అవుతుంది
17 కుండకు ఇది ఏర్పడితే చుక్క నీరుండదు
18 నవతి మారితే ఇల్లు సరిపోతుంది
19 సంక్రాంతి మరునాడు వస్తుంది

ఆదారాలున్నాయి నుడికట్టు గళ్ళు నింపండి! ఈ కూపన్ కత్తిరించి మీ చిరునామా రాసి పంపండి! ఆల్ కరెక్ట్ సొల్యూషన్ పంపినవారికి రు 200/– లు బహుమతి లభిస్తుంది– ఒకరికన్నా ఎక్కువమంది కరెక్టు ఆన్సర్‌లు పంపితే వారికి బహుమతి మొత్తం పంచడం జరుగుతుంది తుది నిర్ణయం సంపాదకునిదే!

– సం

గడువు తేదీ: *26-7-'89*



కూర్పు. పంగలి వి కృష్ణారావు

ఆంధ్రసచిత్రవారపత్రిక

పంపిన వారిపేరు : ....

పూర్తి చిరునామా · ....

....

....పిన్‌కోడ్ . ..

గళ్ళ నుడికట్టు-13

బహుమతులు

■	1 దు	స్స	2 ల	■	3 సా	వి	డు	■
4 అ	■	■	శ	■	త్య	■	■	5 వె
ల	■	■	6 ము	7 వి	కి	■	■	న్న
8 క్ష	స్త్రా	9 రి	■	పి	■	10 మ	రు	డు
■	■	11 క్ర	వ	■	12 నా	డు	■	■
13 త	గు	లు	■	14 ర	■	15 గు	ళ్ళ	16 ము
లు	■	■	17 పి	డ	18 శ	■	■	న్న
గు	■	■	ల్లా	■	డు	■	■	రు
■	19 శ	బ	రి	■	20 పు	క్ష్మి	వి	■


వందలాది మంది పాఠకులు అత్యంత ఉత్సాహంతో ఈ పోటీలో పాల్గొన్నారు. వారందరికీ మా అభినందనలు! సరియైన సమాధానం 37 మంది పంపించారు లాటరీ తీయగా ఈ క్రింది 10 మంది పేర్లు వచ్చాయి. బహుమతి మొత్తం రు. 200/-లను వారు ఒక్కొక్కరు రు 20ల చొప్పున గెల్చుకున్నారు త్వరలో ఈ బహుమతులు నగదు రూపంలో వారికి పంపే ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఒకరు ఎన్ని కూపన్‌లైనా పంపవచ్చు కాని తెల్లకాగితం మీద వ్రాసిన కూపన్‌లు చెల్లవు సరైన సమాధానం వ్రాసిన మిగిలిన 27 మంది పేర్లను కూడా ఈ క్రింద యిస్తున్నాము

రు. 20ల వంతున బహుమతి పొందినవారు

జి. రంగమణి (పేరూరు), వి రాజశేఖర్ (తెనాలి), కె. లక్ష్మీబాయి (ఖమ్మం), ఎ. ఎల్. కె. సరోజ (సింద్రి), ఎం సత్యనారాయణ (విజయవాడ), బి. రామలక్ష్మి (విశాఖపట్టణం), వి. సుబ్రమణ్యం (శ్రీశైలం), ఎం కామేశ్వరి (గుత్తి), జి. పద్మజ (పామూర్), కె. మాధవరెడ్డి (ప్యాపిలి).

సరైన సమాధానాలు వ్రాసిన వారి పేర్లు

కె సత్యవతి (ఖమ్మం), ఎన్ సత్యవాణి (కైకలూరు), వి రంగస్వామి (గుత్తి), బి. పద్మా మోహన్ (గుత్తి ఆర్ ఎస్), పి. ఎస్. ఎల్ పద్మావతి (గుంటూరు), వి. రాజేశ్వరి (గుత్తి), శివభూషణం (కర్నూలు), ఎస్ చంద్రశేఖర శాస్త్రి (నాగాయలంక), అలవర్తి హైమవతి (నందివెలుగు), ఆర్ రవీంద్రనాథశాస్త్రి (కోడూరు), టి. పద్మజ (విజయవాడ), కె లక్ష్మీతులసి (కంచర్లపాలెం), ఎన్ తిప్పయ్య (అమదాల), తెన్నేటి ఇందిర (విజయ-వాడ), కె. శివప్రసాద్ (విజయవాడ), టి ఉమాదేవి (విశాఖపట్టణం), టి ఇందిరా ప్రియదర్శిని (పామూర్), ఆర్ రమేష్‌బాబు (పట్టి చెరుకూరు), ఎ కామేశ్వరరావు (ఖమ్మం), జి వి సుబ్రమణ్యం (విజయవాడ), వి బేబి కృష్ణకుమారి (పట్టిచెరుకూరు) ఎం హెచ్ బాబూరావు (విశాఖపట్టణం), కె. రామచంద్రరావు (విజయవాడ), పి శ్రీదేవి (కడప), పి. ఎస్ కె రవి. (గోవా), ఎ వెంకటేశ్వరరావు (నందివెలుగు), పి. వీరభద్రరావు (రాజవరము)



వీక్లీ పోస్ట్

(4వ పేజీ తరువాయి)

పొయిట్రీ

81వ సంవత్సరపు వార పత్రిక ఎడిటరూ మల్హారరావు హత్యలో మీ వివరణ తీరూ న్యాయపీఠం శీర్షికన ఇస్తున్న తీర్పు కథలు, సీరియల్స్‌ల రూపు ఆకర్షిస్తుందెంతో మమ్మల్ని. అందుకే అనిపిస్తుంది కొనాలని. గళ్ళ నుడికట్టు ఆలోచింపజేస్తూందెంతో. ధర్మపథంలో తెలుస్తుంది నీతెంతో. ఈ పత్రిక ముఖ చిత్రాలు దీనికే హైలైటు. అందుకే చిన్న వాక్యాల పొయిట్రీ!

_ఆర్. రవికుమార్ (ఒంగోలు)

పాఠకుల మాట

పాఠకులంటే మీ దృష్టిలో ఎంతో గొప్ప వారన్న భావన మీలో వుండటం నేను గ్రహించాను. మీ పత్రిక ద్వారా ఒక పాఠకుడిచ్చిన సూచనకు విలువనిచ్చి గళ్ల నుడికట్టు విషయంలో ప్రచురించే జవాబులను రెండుమార్లు ప్రచురించి పేపరు వృధా కానీయక ఒకమారే ప్రచురించారు. సినిమాలకు ప్రేక్షకుల ఆదరణ ఎలా ముఖ్యమో, పత్రికలకు పాఠకుల ఆదరణ కూడా అంతే ముఖ్యము. అందుకే పాఠకులలో నిద్రాణమైయున్న ఆలోచనా శక్తిని మేల్కొలుపుటకై టిట్ ఫర్ టాట్, యువతా-కవితా, ఫోటో వ్యాఖ్య పోటీ, విచిత్ర వ్యాఖ్య పోటీ, గళ్ల నుడికట్టు ఇలాంటివి ప్రవేశ పెట్టినారు. శిలలుగా వున్న పాఠకులను శిల్పాలుగా మార్చుటకై ఉలిలాగా ఉపయోగపడుతున్న మా పత్రిక వారం వారం కుటుంబ సభ్యుల నెంతో ఆనందపరుస్తున్నది. స్త్రీ సౌందర్యానికి మెరుగులు దిద్దునట్లుగా, పత్రిక శోభ పెంచడానికి మరిన్ని కొంగ్రొత్త శీర్షికలను ప్రవేశపెడితే, పత్రిక మరింత రాణిస్తుంది! పాఠకుల మేధస్సుకు పదును వస్తుంది.

పి. శ్రీదేవి (కడప)

వర్క్‌షాప్

క్రొత్తగా ప్రవేశపెట్టిన "వర్క్‌షాప్" శీర్షిక ద్వారా రచనాశక్తిని కలిగించి, క్రొత్త రచయిత(త్రి)లను ప్రోత్సహిస్తున్న సంపాదకులు ఎంతో అభినందనీయులు.

సూపర్‌ఫాస్ట్, క్రైమ్, సస్పెన్సులతో సాగుతున్న సీరియల్స్ విషయంలో ప్రత్యేకంగా చెప్పవలసిన పనిలేదు.

- డి. వి. ఎల్. వరసమాంబ, దుళ్ళ.

సబబు కాదు

30-6-89 సంచికలో శ్రీమతి పోలోజు ధనలక్ష్మిగారు, వెంకట ఆచారిగారు బోడుప్పల్ వ్రాసిన 'అన్నగారి బొమ్మ' అనే లేఖ, ఎస్. రాజేశ్వరరావుగారు విశాఖపట్నం వ్రాసిన లేఖలు చూడండి. వా రెంత 'అన్న'గారి అభిమానులయినా ఇలా పత్రికాముఖంగా అందునా అందరూ చదివే 'వీక్లీ పోస్ట్' ద్వారా వారి అభిమానాన్ని మరీ వర్ణించి వ్రాయడం, అది మీరు ప్రచురించడం ఏమంత సబబుకాదు.

ఈ సంచికలో ప్రచురితమైన నాలుగు ఉత్తరాలలో రెండు ఉత్తరాలు ముఖచిత్రాన్ని పొగుడుతూ వ్రాసినవే.

- నెల్లూరు మనోహరరెడ్డి,
చిల్లకూరు.

శీర్షికలు

పత్రికలో మీరు ప్రచురిస్తున్న శీర్షికలు, కథలు, సీరియల్స్ చాలా బాగుంటున్నాయి కాని మమ్ములను కొన్ని శీర్షికలు మిస్‌కావడం చాలా బాధపెడుతోంది 'వర్క్‌షాప్', 'నవ్వు నాలుగందాల ఆరోగ్యం', 'నవ్వూ నవ్వకపో' మొదలైన శీర్షికలు మూడువారాలనుంచి అసలు వేయడం లేదు సీరియల్స్ చాలా బాగుంటున్నాయి

– డి జ్వాలా నరసింహారావు, నూజివీడు

అమ్మో! సీరియల్స్

వారం వారం నా అభిమాన వారపత్రికను పాఠ అవుతున్నాను అలాగే ఇతర పత్రికలు లైబ్రరీలో చూస్తున్నాను అయితే వాటికీ దీ నక్కకీ-నాగలోకానికి ఉన్నంత తేడా ఉం సీరియల్స్ "అమ్మో!" అనిపించే ఉత్కంఠ ఆహా!అనిపించే ఆశ్చర్యార్థం, అత్యద్భు ఆనందానుభూతి క్షణంక్షణం బ ఊపిరిబిగపట్టే ఉత్కంఠ! అని గొప పత్రికలు పత్రికావనంలో కోకొల్ల కంఠశోష అటువంటి సీరియల్ ఆంధ్రపత్రికలో ఉన్నాయి అం నేటి సమకాలీన పరిస్థితుల్లో పాఠకుగు కోరుకొనే నవరసాలు నిండిన సీరియల్స్ ఆంధ్రపత్రికలో పుష్కలంగా ఉన్నాయనడంలో సందేహంలేదు

– మడగల గోవిందరావు, విజయనగరం

కథలు

30–6–89వ సంచికలో పి శైలజగారి కథ 'తిరిగివచ్చిన వసంతం'లో (50వ పేజీ రెండవ కాలమ్) "ఒక మగవాడు చెడిపోయిన స్త్రీకి చేయూతనిస్తే వారిమధ్య శారీరక సంబంధం ఉండాలా?" అని అడుగుతాడు భాస్కర్ ప్రేమించిన మగవాడు మోసం చేయగా వంచించబడిన అన్నపూర్ణ చెడిపోయినట్లా?' రచయిత్రి పొరపాటున తప్పుడు పదప్రయోగం చేసారేమో!

– ఎల్ శ్రీనివాస్ (భువనేశ్వర్) ●

Editorial Adviser *S RADHAKRISHNA*, Editor *VEERAJI*,
Printed and Published by *S NAGESWARARAO* for Nageswara Rao Estates Ltd ,
at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-520003
Phones Editorial 75667, Business 61247, 61248